Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

గురువారం, ఫిబ్రవరి 27, 2025 | సంపుటి - 20 | సంచిక 149 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.




# వేములవాడలో శివరాత్రి సందడి

## భారీగా తరలివచ్చిన భక్తజనం

## స్వామికి పట్టువస్త్రాలు సమర్పించిన బండి

## రాజన్న సేవలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ :

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించు కుని రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉదయం నుంచే రాజరాజేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. కోడె మొక్కులు సమర్పించు కుని.. రాజన్న దర్శనం చేసుకున్నారు. శివరాత్రి సందర్భంగా రాజన్న ఆలయాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సందర్శించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి దర్శనం చేసుకున్నారు. రాజన్న దర్శనం అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ 'మహా శివరాత్రి సందర్భంగా రాజన్నను దర్శనం చేసుకున్నందుకు ఆనందంగా ఉందన్నారు. దక్షిణ కాశీగా పిలువబడే రాజన్న ఆలయానికి వివిధ రాష్ట్రాలు, దేశాల నుండి కూడా భక్తులు వస్తున్నారు. రాజన్న ఆలయం మోస్ట్ పవర్ ఫుల్. దేశ ప్రధాని వేములవాడ రాజన్నను దర్శనం చేసుకున్నారు. అప్పటి నుండి దేశ వ్యాప్తంగా ఒక చర్చ కొనసాగుతుంది. ప్రధాని దర్శనం నుండి దేశ ప్రజలు కూడా వేములవాడకి వెళ్లానుకుంటు న్నారు. మహాశివరాత్రి ఏర్పాట్లు చాలా బాగున్నాయి. ఈఓ, సిబ్బంది, సేవ సంస్థలను అభినందిస్తున్నాను. మిగతా 2లో

# ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు

## మొత్తం 18,180 మందికి రూ. 6వేల చొప్పున జమ



తెలంగాణలో ఉపాధి కూలీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను విడుదల చేసింది . ఎన్నికల కోడ్ అమల్లో లేని ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నిధులు జమ అయ్యాయి. జనవరి 26న ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన విషయం తెలిసిందే.

హైదరాబాద్ : ప్రతి మండలంలోని ఒక పైలెట్ గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి కూలీల ఖాతాల్లో ప్రభుత్వం నిధులను జమ చేసింది. మొత్తం 18,180 మందికి 6 వేల చొప్పున జమ అయ్యాయి. అయితే ఆ తర్వాత మండలి ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఇంది రమ్మ ఆత్మీయ భరోసా నిలిచిపోయింది. కానీ.. ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. మంత్రి వినతిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఈ క్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఆ రెండు జిల్లాల్లో 66,240 మంది ఉపాధి కూలీ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను చెల్లించింది సర్కార్. 66,640 మంది కూలీల ఖాతాల్లో రూ.39.74 కోట్లు జమ అయ్యాయి. మిగతా 2లో

# కుంభమేళాలో హరమహదేవ్

## భారీగా తరలివచ్చిన భక్తజనం చివరిరోజు..



### శివరాత్రి కావడంతో పుణ్యస్నానాలు

ప్రయాగ్‌రాజ్ : ప్రయాగ్ రాజ్‌లో అత్యంత వైభవంగా మొదలైన మహాకుంభమేళాకు చివరి రోజు కావడంతో లక్షలాదిగా భక్తులు తరలి వస్తున్నారు. మహాశివ రాత్రి కావడంతో భక్తులు పుణ్య స్నానాలకు పోటెత్తారు. పుణ్యతిథి కావడంతో భారీగా భక్తుల తరలివచ్చారు. జనవరి 13న మొదలైన ఈ ఆధ్యాత్మిక వేడుక ఇక ముగియనుంది. ఈక్రమంలో బుధవారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు తరలి వచ్చారు. 'హర హర మహాదేవ్' నామస్మరణలతో త్రివేణీ సంగమం ఘాట్లు మార్మోగాయి. ఇప్పటివరకు 64 కోట్ల మంది భక్తులు

## శైవక్షేత్రాల్లో భక్తుల సందడి

### ప్రధాన ఆలయాలకు పోటెత్తిన జనం

### ప్రత్యేక పూజలు చేసిన కిషన్ రెడ్డి

హైదరాబాద్ : మహా శివరాత్రి సందర్భంగా శైవ క్షేత్రాలు శివనామస్మరణలతో మార్మోగు తున్నాయి. శివుడిని దర్శించుకు నేందుకు తెల్లవారు జాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. హైదరాబాద్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి శివరాత్రి సందర్భంగా పూజలు నిర్వహించారు. 2లో


# రాజ్యసభ బరిలో కేజ్రీవాల్

## పంజాబ్ నుంచి నామినేట్ అయ్యే ఛాన్స్

## జోరుగా మీడియా కథనాలు...కొట్టి పారేసిన ఆప్



న్యూఢిల్లీ : ఢిల్లీలో అధికారం కోల్పోవడంతో ఆప్ అధినేత కేజ్రీవాల్ రాజకీయంగా బలంగా మారేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. అందుకు పార్లమెంట్‌ను వేదిక చేసుకునే అవకాశాలు ఉన్నాయన్న ప్రచారం సాగుతోంది. ఢిల్లీలో ఇప్పటి కిప్పుడు చేసేదేమీ లేదు. పంజాబ్ సిఎం అవుతారంటూ ఇటీవల కొన్ని కథనాలు వచ్చాయి. అయితే అలాంటి సాహసం చేసి పార్టీ పరువును తీసుకునే ప్రయత్నం చేయక పోవచ్చు. మోడీని ఢీకొనాలంటే పార్లమెంటులో ఉండాలన్న 2లో



- ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని మంజూరు చేయండి
- మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్‌కు నిధులు ఇవ్వండి
- రీజినల్ రింగ్ రైల్... డ్రైపోర్ట్‌లు మంజూరు చేయండి
- సెమీ కండక్టర్ మిషన్‌కు అనుమతించండి
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి


# హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు అనుమతి ఇవ్వండి

న్యూఢిల్లీ : హైదరాబాద్ మహా నగరంలో మెట్రో రైలు సౌకర్యం అన్ని ప్రాంతాలకు అందుబాటులోకి ఉద్దేశించిన హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2కు అనుమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం పదేళ్లుగా హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణపై దృష్టి సారించలేదని ప్రధానమంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలో ఫేజ్-2 కింద రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో 76.4 కి.మీ పొడవైన అయిదు కారిడార్లను ప్రతిపాదించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్టుకు వెంటనే అనుమతిం చాలని అభ్యర్థించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ముఖ్యమంత్రి ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంలో ఇప్పటికే 90 శాతం భూ సేకరణ పూర్తయినందున ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని వెంటనే మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. 2లో

## మెట్రో విస్తరణకు కిషన్ రెడ్డి మోకాలడ్డు

- తనకు పేరొస్తుందనే అడ్డుపుల్లలు వేస్తున్నారు
- అనుమతులు తీసుకుని వస్తే గండపెండేరం తొడుగుతా
- కాళేశ్వరంతో లింక్ ఉన్న ముగ్గురు అనుమానాస్పద మృతి
- కెటిఆర్ వీటిపై ఎందుకు స్పందించడం లేదు
- ఎఎల్‌బిసి సొరంగం వద్ద సహాయక చర్యలు ముమ్మరం
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ : హైదరాబాద్ మెట్రో విస్తరణ అంశం కేంద్ర కేబినెట్ ముందుకు రాకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోమారు ఆరో పించారు. బుధవారం దిల్లీలో ఆయన మీడియాతో మాట్లా డుతూ వివిధ అంశాలపై స్పందించారు. 2లో

# వేములవాడలో శివరాత్రి సందడి

ఇదే స్ఫూర్తితో చివరివరకు భక్తులకు సౌకర్యాలు కొనసాగించాలని సూచించారు.వేములవాడ రాజన్న ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. భక్తులు ప్రధాన ఆలయంలో గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తోంది. దాంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అర్ధరాత్రి నుంచే క్యూలో 6 గంటల పాటు వేచి ఉన్నప్పటికీ దర్శనం కాలేదని, ప్రధాన ఆలయంలోకి అనుమతించలేదని కొందరు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజన్న దర్శనం కాకుండానే శిఖర దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. వీఐపీలు, అధికారులు అధిక సంఖ్యలో బంధువులకు నేరుగా దర్శనం చేయిస్తున్నారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారికి దర్శనం కోసం భక్తులు తరలి వచ్చారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామిని దర్శించుకున్నారు. దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనాలను అందించారు. శివరాత్రి మహోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వామి వారి దీవెనతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. శివరాత్రి మహోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఇవో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. స్వామి వారి దీవెనతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

## ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా ఇప్పటివరకు మొత్తం 83,420 మంది ఉపాధి కూలీలకు రూ.50.65 కోట్లను తెలంగాణ ప్రభుత్వం చెల్లించింది. ఎన్నికల కోడ్ ముగియగానే లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను చెల్లించనుంది సర్కార్. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో రెక్కల కష్టాన్ని నమ్ముకున్న ఉపాధి కూలీలకు పెద్దదిక్కుగా తెలంగాణ ప్రభుత్వం నిలుస్తోంది. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ఉపాధి కూలీలకు ఆర్థిక చేయుత కల్పిస్తూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఒక సీజన్‌కు 6000 రూపాయలు చొప్పున కూలీలకు భరోసా కల్పిస్తోంది. డీబీటీ పద్ధతిలో ఉపాధి కూలీల ఖాతాల్లోకి నేరుగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను ప్రభుత్వం జమ చేస్తోంది.

## వర్క్ ఫ్రమ్ హోమ్ చేసే వారి కోసం సర్వే

### ఉపాధి అవకాశాలు పెంచేలా వివరాల సేకరణ

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి అనేక నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోంది. ప్రతి రంగంలోనూ కొత్తఆలోచలనతో ముందుకెళ్తోంది. 'స్వర్ణాంధ్ర విజన్- 2047, బ్రాండ్ ఏపీ' లక్ష్యంగా దూసుకెళ్తోంది. పేద, మధ్య తరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకుని అనేక సంక్షేమ పథకాలు అందిస్తోంది. ప్రతి ఒక్కరికీ ఏదో ఓ మంచి చేయాలని లక్ష్యంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలిసి అడుగులు వేస్తున్నారు. ఎన్నికల హామీ మేరకు అర్హులకు వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశాలు కల్పించేందుకు తాజాగా చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఇంట్లో ఖాళీగా ఉండకుండా మహిళలకు పని కల్పించే లక్ష్యంతో వర్క్ ఫ్రమ్ హోమ్ కల్చర్ మరింత విస్తరించాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు వర్క్ ఫ్రమ్ హోమ్‌కు సంబంధించి తాజాగా సర్వే చేపట్టింది. ప్రతి ఇంట్లో 18 నుంచి 50 ఏళ్ల లోపు ఉన్నవారి వివరాలను గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు సేకరిస్తున్నారు. టెక్నికల్ స్కిల్స్, విద్యార్హతలు సహా ప్రస్తుతం చేస్తున్న పనికి సంబంధించిన వివరాలనూ తెలుసుకుంటున్నారు. అలాగే వారికి వర్క్ ఫ్రమ్ హోమ్ ఉద్యోగాలపై ఆసక్తి ఉందా, లేదా? అనే అంశాలనూ ఆరా తీస్తున్నారు. ఇప్పటికే వివిధ సంస్థల్లో ఉద్యోగాలు చేస్తూ వర్క్ ఫ్రమ్ హోమ్‌లో ఉన్నవారి వివరాలు సైతం సేకరిస్తున్నారు. వారికి ఉన్న ఇబ్బందులు ఏంటి?, వర్క్ ఫ్రమ్ హోమ్‌లో వచ్చే సమస్యలు ఏంటి? అనే అంశాలనూ తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. వారికి మెరుగైన వసతులు కల్పించేందుకు సైతం ఏపీ సర్కార్ సిద్ధం అవుతోంది. ఒకే ప్రాంతంలో వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్న 20 నుంచి 25 మందికి కలిపి సెంటర్లు ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఈ మేరకు ప్రైవేటు భవనాలు అందుబాటులో ఉన్నాయా, లేదా? అనే అంశాన్నీ పరిశీలిస్తోంది. కాగా, మార్చి 10 వరకూ సర్వే చేసి అనంతరం డేటాను ప్రభుత్వానికి పంపనున్నారు ఉద్యోగులు. సర్వే రిపోర్టు వచ్చిన తర్వాత రాష్ట్ర యువతకు మరిన్ని వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశాలు కల్పించేందుకు చంద్రబాబు సర్కార్ కృషి చేయనుంది. సర్వే అనంతరం ప్రముఖ కంపెనీలతో సమావేశమై వర్క్ ఫ్రమ్ హోమ్ ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రణాళికలు రచించనుంది. ఈ మేరకు బ్రాండ్ బ్యాండ్ కనెక్టివిటీ, స్పీడ్ ఇంటర్నెట్, తగిన వసతి కల్పనపైనా దృష్టి సారిస్తోంది. సర్వే తర్వాత వర్క్ ఫ్రమ్ హోమ్‌కు ఎక్కువ మంది ఆసక్తి చూపితే ప్రత్యేక సెంటర్లు ఏర్పాటు దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది.

## నేడు తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలు

### ఏడు ఉమ్మడి జిల్లాల్లో పోలింగ్ ఏర్పాట్లు

హైదరాబాద్ : తెలంగాణలో 27న జరుగనున్న గ్రాడ్యుయేట్, టీచర్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. గురువారం ఈ ఎన్నికలు జరుగతనున్నాయి. 7 ఉమ్మడి జిల్లాల్లో ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది ఎన్నికల సంఘం. ఈ క్రమంలో పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు ఇలా త్రిపాఠి. ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా పాత 3 జిల్లాలు, కొత్తగా ఏర్పడ్డ 12 జిల్లాల అధికారుల కోఆర్డినేషన్ బాగుందని.. ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేస్తామని అన్నారు. సుమారు రెండు వేల మంది సిబ్బందితో ఎన్నికలు నిర్వహణ జరుగుతుందని అన్నారు త్రిపాఠి.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో 25,797 మంది ఓటర్లు ఉండగా.. 200 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ క్యామ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని.. ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తామని అన్నారు. దాదాపు 1100 మందిని ఎన్నికల నిర్వహణ కోసం కేవలం పోలింగ్ కేంద్రాల్లోనే ఏర్పాటు చేశామని అన్నారు.విద్యావంతులైన ఉపాధ్యాయులు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు త్రిపాఠి. ఇలా త్రిపాఠితో పాటు పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడూతూ.. దాదాపు వేయి మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు. డిస్టిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ కేంద్రాలకు బస్సుల్లో వెళ్లేటప్పటి నుంచి తిరిగి రిసెప్షన్ సెంటర్‌కు వచ్చే వరకు పోలీసుల భద్రత ఉంటుందని అన్నారు.వాహనం వెంట సెక్యూరిటీ కూడా నల్లగొండ జిల్లా పోలీసులే ఉంటారని.. బయటి జిల్లాల నుంచి బ్యాలెట్ పేపర్లను తరలించేటప్పుడు జిపిఎస్ సిస్టం పరిశీలిస్తూ సెక్యూరిటీ ద్వారా తీసుకొస్తామని తెలిపారు. పోలింగ్ అనంతరం ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు సంబంధించిన అన్ని బ్యాలెట్ బాక్సులను నల్లగొండలోని రిసెప్షన్ సెంటర్‌కు తీసుకొస్తామని.. ఆ తర్వాత అక్కడే ఏర్పాటు చేసిన స్టాంరగ్ రూమ్‌ల్లో పొలిటికల్ ప్రజాప్రతినిధుల సమక్షంలో భద్రపరుస్తామని అన్నారు.

# మెట్రో విస్తరణకు కిషన్ రెడ్డి మోకాలడ్డు

ప్రధానితో భేటీ సందర్భంగా 5 ప్రధాన అంశాలపై విజ్ఞప్తి చేసినట్టు చెప్పారు. మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్‌రోడ్ కమ్ రైలు ప్రాజెక్టు, డ్రైపోర్టు, రక్షణరంగ ప్రాజెక్టులకు సహకరించాలని కోరినట్టు తెలిపారు.'కాళేశ్వరంపై పిటిషన్ వేసిన రాజలింగమూర్తి హత్యకు గురయ్యారు. కేసు వాదించిన సంజీవరెడ్డి అనుమానాస్పదంగా మృతి చెందారు. కేటీఆర్ వ్యాపార భాగస్వామి కేదార్ దుబాయ్‌లో అనుమానాస్పదంగా చనిపోయారు. ర్యాడిసన్ బ్లూ డ్రగ్స్ కేసులో కేదార్ కీలక నిందితుడు. ఈ అనుమానాస్పద మరణాలపై కేటీఆర్ ఎందుకు స్పందించట్లేదని ప్రశ్నించారు. జ్యుడిషియల్ విచారణ ఎందుకు కోరట్లేదు. కాళేశ్వరం సహా ప్రాజెక్టుల అక్రమాలపై సాంకేతిక నివేదికలు రాకుండా ప్రస్తుతం ఏమీ మాట్లాడను. ఫోన్ ట్యాపింగ్ కేసులో విదేశాల్లో ఉన్న వారిని తీసురావాల్సిన బాధ్యత ఎవరిది? త్వరలో డ్రగ్స్ కేసు విచారణకు రాబోతోంది. రాష్ట్ర విజ్ఞప్తులు ఐదింటికి కేంద్ర కేబినెట్ ఆమోదం అవసరం. కేబినెట్ ఆమోదం తేవాల్సిన బాధ్యత కిషన్‌రెడ్డి, సంజయ్‌లదే. మెట్రో విస్తరణ కేబినెట్ ముందుకు రాకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారు. కేంద్రానికి విజ్ఞప్తి చేసిన ఐదు ప్రాజెక్టులు సాధిస్తే కిషన్‌రెడ్డికి గండపెండేరం తొడుగుతానని అన్నారు. పదేళ్లుగా ఎస్‌ఎల్‌బీసీ పనులు జరగలేదు. కాంగ్రెస్‌కు పేరొస్తుందనే కేసీఆర్ ఎస్‌ఎల్‌బీసీ పనులు చేయలేదు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే పనులు మళ్లీ మొదలయ్యాయి. సొరంగంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు యత్నిస్తున్నాం. ప్రస్తుతం ఎస్-ఎల్‌బీసీ వద్ద 11 సంస్థలు పనిచేస్తున్నాయి. సొరంగం వద్ద జరిగింది ప్రమాదం. కాళేశ్వరంలో జరిగింది డిజైన్, నిర్మాణ లోపంతో జరిగిన దుర్ఘటన. హైదరాబాద్‌కు మెట్రో రావడానికి ప్రధాన కారకుడు జైపాల్‌రెడ్డి. కేసీఆర్ వచ్చాక మెట్రో కోసం చేసిందేమీ లేదు. మెట్రో విస్తరణపై కేసీఆర్ పదేళ్లు తాత్సారం చేశారని మండిపడ్డారు. ప్రతి నెలా ఒకటో తేదీకి రూ.22,500 కోట్లు అవసరం. ప్రస్తుతం ఆదాయం రూ.18,500 కోట్లు మాత్రమే ఉంది. జీతాలకు రూ.6,500 కోట్లు, వడ్డీలకు రూ.6,800 కోట్లు చెల్లిస్తున్నాం. ఆదాయం రూ.22వేల కోట్లకు పెంచేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం వివరించారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాపార భాగస్వామి కేదార్ సెలగంశెట్టి మృతిపై అనుమానాలున్నాయని, దుబాయ్ లో ఉన్న ఆ మాజీ ఎమ్మెల్యే ఎవరో తేలాల్సి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన మృతిపై కేటీఆర్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. కేదార్ మరణంతో లింకు ఉన్న డ్రగ్స్ కేసును బయటికి తీసి విచారణ చేస్తామని సీఎం చెప్పారు. త్వరలోనే కేదార్ మృతదేహం ఇండియాకు రానుందని అన్నారు. రాష్ట్రంలో ఇటీవల మూడు అనుమానస్పద మరణాలు సంభవించాయని చెప్పారు. డ్రగ్స్ కేసుతో సంబంధం ఉన్న కేదార్, కాళేశ్వరం కేసులు వాదిస్తున్న అడ్వొకేట్ సంజీవ రెడ్డి, కేసు వేసిన రాజలింగమూర్తి మృతి చెందారని, వాటిపై కేటీఆర్ న్యాయవిచారణ ఎందుకు కోరడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ బీజేపీ గెలుపుకోసం పనిచేస్తోందని అన్నారు. సిబీఐ కేసులు అడ్డం పెట్టుకొని బీఆరెస్ ను విలీనం చేసుకోవాలని ఆలోచనలో బీజేపీ ఉందని సీఎం చెప్పారు. ఫార్ములా ఈ, గొర్రెల పంపిణీ కేసులో కేసులో ఈడీ ఇన్వాల్వ్ అయిందని, ఎందుకు చర్యలు తీసుకోలేదని సీఎం ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసును హైకోర్టు మానిటరింగ్ చేస్తోందని, విదేశాల్లో ఉన్న వారిని తీసుకు రావాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని సీఎం అన్నారు. కేంద్ర మంత్రులుగా ఉన్న వారు కూడా అవగాహన లేకుండా మాట్లాడితే ఎలా.? అని అన్నారు. కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్ల పై కమిషన్ విచారణ సాగుతోందని చెప్పారు. రాత్రిరాత్రికి తాము ఎవరినీ అరెస్ట్ చేయబోమని, అది తమ విధానం కాదని సీఎం చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్ కమిషన్లు రావనే ఎస్‌ఎల్బీసీ పనులను పక్కన పెట్టారని సీఎం అన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఎస్‌ఎల్బీసీని 100శాతం పూర్తిచేసి తీరుతామని చెప్పారు. పెరిగిన అంచనాలతో కలిపి 5000 కోట్ల లోపే ఎస్‌ఎల్బీసీ పూర్తవుతుందని, దీని ద్వారా మూడున్నర లక్షల ఎకరాలకు నీరందుతుందని చెప్పారు. తాను ప్రధాన మంత్రికి ఐదు విజ్ఞప్తులు చేసి, వినతిపత్రాలు అందించానని, వాటికి నిధులు తీసుకొస్తే బహిరంగ సభ ఏర్పాటు చేసి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి సన్మానం చేస్తానని సీఎం చెప్పారు. ఆ క్రెడిట్ కూడా వాళ్లే తీసుకోవచ్చిన చెప్పారు. తన పాలన అద్భుతంగా ఉందని, ఎవరి ఫోన్లు వారే వింటున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వాళ్లు స్వేచ్ఛగా మాట్లాడుకోగలుగుతున్నారని చెప్పారు. తన కేబినెట్ లో అనుభవజ్ఞులైన మంత్రులు ఉన్నారని, వారి శాఖలను వారే సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. కేంద్రానికి ఎంత మొత్తంలో పన్నులు కడుతున్నామో రాష్ట్రాలకు అంతే వాటా రావాలని అన్నారు. ఉప ఎన్నికలు వస్తాయని కేటీఆర్ చెబుతున్నారని, ఎలా వస్తాయో తనకు అర్థం కావడం లేదని సీఎం అన్నారు. 2014 నుంచి 2014 వరకు( బీఆర్‌ఎస్ ప్రభుత్వం) ఉన్న శాసన వ్యవస్థే ఇప్పుడు కూడా ఉందని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పార్ట్ నర్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ కోసమే కిషన్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. మెట్రో విస్తరణ జరిగితే తనకు పేరొస్తుందని అనుకుంటున్నారని చెప్పారు. అందుకే కేసీఆర్ హయాంలో జరగలేదు కాబట్టి ఇప్పుడు కూడా జరగొద్దని భావిస్తున్నారని అన్నారు. అందుకే కేంద్ర కేబినెట్ లో మెట్రో విస్తరణను అడ్డుకుంటున్నారని చెప్పారు.

# హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు అనుమతి ఇవ్వండి

ఉత్తర భాగంతో పాటే దక్షిణ భాగం పూర్తయితే ఆర్ఆర్ఆర్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకోగలమన్నారు. దక్షిణ భాగం భూ సేకరణకు అయ్యే వ్యయంలో 50 శాతం భరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి ప్రధానమంత్రికి తెలియజేశారు. ఆర్ఆర్ఆర్‌కు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు ప్రతిపాదన ఉందని పీఎం మోదీకి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ రీజినల్ రింగ్ రైలు పూర్తయితే తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోని రైలు మార్గాలతో అనుసంధానత సులభమవుతుందని ప్రధానమంత్రి మోదీకి సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు.. రీజినల్ రింగ్ రైలుకు అనుమతి ఇవ్వాలని పీఎంను సీఎం కోరారు. సముద్ర మార్గం లేని తెలంగాణకు వస్తువుల ఎగుమతులు, దిగుమతులు సులువుగా చేసేందుకు రీజినల్ రింగు రోడ్డు సమీపంలో డ్రైపోర్ట్ అవసరమని, ఆ డ్రైపోర్ట్ నుంచి ఏపీలోని సముద్ర పోర్ట్ లను కలిపేందుకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు తో పాటు రోడ్డును ఆనుకొని రైలు మార్గం మంజూరు చేయాలని ప్రధానమంత్రి మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికత మూసీ నదితో ముడిపడి ఉందని... రాజధాని హైదరాబాద్ నగరం మధ్యగా మూసీ ప్రవహిస్తోందని.. అంత ప్రాధాన్యం ఉన్న మూసీ పునరుజ్జీవనానికి సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈసా, మూసా నదుల సంగమంలో ఉన్న బాపూ ఘాట్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళనకు 27 ఎస్టీపీల నిర్మాణం, మూసీ రిటైనింగ్ వాల్స్, కరకట్టల నిర్మాణం, మూసీ గోదావరి నదుల అనసంధానంతో కలిపి మొత్తంగా ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు ఆర్థిక సహాయం అందజేయాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ కు 222.7 ఎకరాల రక్షణ భూముల బదిలీకి సహకరించాలని పీఎంకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు 61 ఐపీఎస్ కేడర్ పోస్టులు వచ్చాయని, 2015లో రివ్యూ తర్వాత మరో 15 పోస్టులు అదనంగా వచ్చాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ కేసులు పెరగడం, రాష్ట్రంలో పెరిగిన పట్టణాలు, ఇతర అవసరాల దృష్ట్యా తెలంగాణకు అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలని పీఎం మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.సెమీ కండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు అనువైన పరిస్థితులు తెలంగాణలో ఉన్నందున ఇండియా సెమీ కండక్టర్ మిషన్ ప్రాజెక్టును రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు అనమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉన్నారు.

# కుంభమేళాలో హరమరమహదేవ్

వచ్చినట్లు రాష్ట్రప్రభుత్వం పేర్కొంది. ఈ కుంభమేళాలో నేడు చివరి అమృత్ స్నానం కావడంతో భక్తులు పెద్దసంఖ్యలో



హాజరవుతున్నట్లు అధికారులు తెలిపారు.దీంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన ఏర్పాట్లుచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అధికారులు భక్తులకు ప్రత్యేక సూచనలు జారీ చేశారు. భద్రతా నియమాలు పాటించి తమతో సహకరించాలని కోరారు. ఇక, ఈ ఏర్పాట్లను గోరఖ్‌నాథ్ కంట్రోల్ రూమ్ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పర్యవేక్షించారు. ఇదిలాఉండగా.. కొన్నిరోజుల క్రితం మౌని అమావాస్య, వసంత పంచమి వంటి ముఖ్యమైన రోజుల్లో భక్తులు పెద్దఎత్తున పోటెత్తడంతో ప్రయాగ్‌రాజ్ మార్గంలోని జాతీయరహదారిపై సుమారు 350 కి.మీ. పొడవునా వాహనాలు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఈసారి భక్తులు ట్రాఫిక్‌లో చిక్కుకుపోకుండా ఉండేందుకు కుంభమేళా ప్రాంతాన్ని నో వెహికల్ జోన్ గా అధికారులు ప్రకటించారు. మంగళవారం సాయంత్రం 4 గంటల నుంచి దీన్ని అమలుచేశారు. స్థానికుల కోసం నిత్యావసర సరకులు తీసుకొచ్చే వాహనాలను మాత్రమే అనుమతించారు. కుంభమేళా ముగిశాక భక్తులు క్షేమంగా తిరుగు పయనం అయ్యేలా ప్రయాగ్‌రాజ్ నుంచి దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు బుధవారం 350 రైళ్లను రైల్వేశాఖ నడుపుతోంది. జనవరి 13న ప్రారంభమైన ఈ కుంభమేళా దాదాపు 45 రోజులుగా కొనసాగుతోంది. ఇప్పటికే రికార్డ్ స్థాయిలో 63.36 కోట్ల మందికిపైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు యూపీ ప్రభుత్వం ప్రకటించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఉత్సవంగా కుంభమేళా నిలిచింది. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం దగ్గర కోట్లాది మంది భక్తులంతా పుణ్యస్నానాలు ఆచరించారు. ఇదిలా ఉంటే ఈ కుంభమేళాకు యూపీ ప్రభుత్వం ప్రగడ్బందీగా ఏర్పాట్లు చేసింది. తాత్కాలిక గుడారాలు, టాయిలెట్లు ఏర్పాటు చేసింది. అలాగే ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేసింది. ఇక తప్పిపోయిన వారి సమాచారం తెలియజేసేందుకు 24 గంటలు సేవా కేంద్రాలను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా వైద్య సౌకర్యాలు కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఇక ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి ఈ కుంభమేళా జరుగుతుంది. అయితే ఈసారి ఊహించని రీతిలో భక్తులు రావడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. పెట్రోల్, ఆహార కొరత ఏర్పడింది. ఇక జనవరి 26న మౌని అమావాస్య సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 30 మందికి పైగా మరణించగా, 60 మందికి పైగా గాయపడ్డారు. ఇక న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో కూడా మరో 18 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలు అంటూ ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. ఇక ప్రతిపక్షాల విమర్శలను యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తిప్పికొట్టారు.

# శైవక్షేత్రాల్లో భక్తుల సందడి

శ్రీశైలం, శ్రీకాళహస్తి, కాళేశ్వరం, వేములవాడ, కీసర తదితర ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేములవాడ రాజన్న క్షేత్రం భక్తుల శివనామస్మరణతో మార్మోగిపోతోంది. భక్తులు స్వామివారికి కోడె మొక్కులు చెల్లించి.. దర్శనానికి క్యూ లైన్లో బారులు తీరారు. స్వామివారి దర్శనానికి ఆరు గంటల సమయం పడుతోంది. ఆలయ అర్చకులు ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారి అద్దాల మండపంలో అనువంశిక అర్చకులచే మహాలింగార్చన కార్యక్రమం ఉంటుంది. రాత్రి లింగోద్భవ సమయంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం జరగనుంది. కాళేశ్వరం క్షేత్రంలో మహాశివరాత్రి శోభ కనిపిస్తోంది. తెలంగాణతో పాటు పొరుగున ఉన్న మహరాష్ట్ర, చత్తీస్‌గఢ్ రాష్ట్రాలనుండి భక్తులు కాళేశ్వరంకు తరలివస్తున్నారు. త్రివేణి సంగమ గోదావరి నదిలో భక్తుల పుణ్యస్నానాలు ఆచరించి.. గోదావరి మాతకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి మారేడు దళాలు సమర్పించి.. అభిషేకాలు, విశేష పూజలు నిర్వహిస్తున్నారు. సాయంత్రం 4.35కు వైభవంగా శ్రీ శుభానంద ముక్తీశ్వర స్వామి కల్యాణోత్సవం జరగనుంది. రాత్రి 12కు లింగోద్భవ పూజ జరగనుంది. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. మహా శివరాత్రి పర్వదినం కావడంతో శ్రీశైలంకు భారీగా భక్తులు తరలివస్తున్నారు. సాయంకాలం శ్రీస్వామి అమ్మవార్లకు నంది వాహనసేవ, ఆలయ ఉత్సవం ఉంటుంది. రాత్రి 10 గంటలకు లింగోద్భవకాల మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీస్వామివారికి పాగలంకరణ.. రాత్రి 12 గంటలకు పార్వతి పరమేశ్వరుల మహాశివరాత్రి బ్రహ్మోత్సవ కళ్యాణం జరగనుంది. మహానంది క్షేత్రంలో నేడు రాత్రి 10 గంటలకు లింగోద్భవ సమయంలో మహా రుద్రాభిషేకం, స్వామివారి కళ్యాణోత్సవం జరగనుంది.

# రాజ్యసభ బరిలో కేజ్రీవాల్

యోచనలో ఉండివుండవచ్చు. ఈ క్రమంలో ఆమ్‌ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్ ఇక పార్లమెంట్‌లో అడుగుపెట్టనున్నారన్న ప్రచారం ఒకటి చక్కర్లుకొడుతోంది. పార్టీలో తాజా పరిణామాలతో ఈ ప్రచారం జోరందుకుంది. ఆయనను త్వరలోనే రాజ్యసభకు పంపించేందుకు ఆప్ ముమ్మర సన్నాహాలు చేస్తున్నట్లు కథనాలు వెలువడు తున్నాయి. అయితే, వీటిని పార్టీ తోసిపుచ్చింది.ప్రస్తుతం రాజ్యసభలో ఉన్న ఆప్ ఎంపీ సంజీవ్ అరోధాను పార్టీ పంజాబ్ ఉప ఎన్నికల బరిలో నిలబెట్టింది. త్వరలో జరగబోయే లూథియానా వెస్ట్ అసెంబ్లీ ఉప ఎన్నికకు అభ్యర్థిగా సంజీవ్ పేరును ఖరారు చేస్తూ బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. దీంతో కేజీవ్రాల్ పార్లమెంట్ ప్రవేశంపై వార్తలు గుప్పుమన్నాయి. సంజీవ్ అరోధా 2022లో పంజాబ్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆయన పదవీకాలం 2028లో ముగియనుంది. కాగా.. లూథియానా వెస్ట్ నుంచి ఎన్నికైన ఆప్ ఎమ్మెల్యే గుర్‌ప్రీత్ గోగి గత నెల మరణించడంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో పార్టీ సంజీవ్‌ను బరిలోకి దించింది. ఉప ఎన్నికల్లో ఆయన గెలుపొందే అవకాశాలు ఎక్కువే ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఆయన ఎమ్మెల్యేగా గెలిచి, ఆ పదవిలో కొనసాగాలనుకుంటే.. రాజ్యసభ సభ్యత్వాన్ని ఖాళీ చేయాల్సి ఉంటుంది. అప్పుడు పెద్దల సభలో ఖాళీ అయ్యే ఆ స్థానానికి కేజీవ్రాల్‌ను పంపించాలని ఆప్ భావిస్తున్నట్లు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి.అయితే, ఈ ప్రచారాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ ఖండించింది. అవన్నీ వదంతులేనని ఆప్ పంజాబ్ విభాగ అధికార ప్రతినిధి జగ్తర్ సింగ్ వెల్లడించారు. కేజీవ్రాల్‌ను రాజ్యసభకు పంపించే అంశంపై ఎలాంటి చర్చ జరగలేదని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా ఈ ప్రచారం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ఇక, ఇటీవల జరిగిన దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్‌ఆద్మీ పార్టీ ఓటమిపాలైన సంగతి తెలిసిందే. మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన పార్టీ అధినేత కేజీవ్రాల్ కూడా ఓడిపోయారు. ఆయన పోటీ చేసిన న్యూదిల్లీ శాసనసభ నియోజకవర్గం నుంచి భాజపా నేత పర్వేశ్‌వర్మ విజయం సాధించారు. ప్రస్తుతం దిల్లీ అసెంబ్లీలో మాజీ సీఎం ఆతిశీ ప్రతిపక్ష నేతగా ఉన్నారు. ఈక్రమంలో పార్లమెంటులో ఉండడమే శ్రేయస్కరమని కేజ్రీవాల్ భావిస్తున్నారు. లేకుంటే పార్టీని కాపాడుకోవడం కష్టం కావచ్చు.

## గరళకంఠుడి కృప అందరిపై ఉండాలి

### రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్

హైదరాబాద్ : రాష్ట్ర ప్రజలకు బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజలకు గరళకంఠుని దీవెనలు ఉండాలని ప్రార్థించారు. పవిత్ర శివరాత్రి సందర్భంగా శివ భక్తులు ఉపవాస దీక్షను అత్యంత భక్తి శ్రద్ధలతో ఆచరించడం హిందూ సంప్రదాయంలో ప్రత్యేకతను సంతరించుకుందని కేసీఆర్ అన్నారు. దేశ వ్యాప్తంగా శివాలయాలు, భక్తుల శివనామస్మరణతో మారుమోగుతాయని అన్నారు. గరళాన్ని తన కంఠంలో దాసుకుని ముల్లోకాలను కాపాడుతున్న ఆ ఉమా శంకరుని కరుణాకటాక్షాలు తెలంగాణ ప్రజలకుండాలని ఆకాంక్షించారు. సుఖ శాంతులతో జీవించేలా ప్రజలందరినీ దీవించాలని కేసీఆర్ ఆ మహాశివున్ని ప్రార్థించారు.

## పొట్లపల్లి శివాలయంలో మంత్రి పొన్నం పూజలు

సిద్దిపేట : మహాశివరాత్రి సందర్భంగా జిల్లా హుస్నాబాద్ మండలం పొట్లపల్లిలో మంత్రి పొన్నం ప్రభాకర్ శ్రీ స్వయంభూ రాజేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించి.. ప్రత్యేక పూజలు చేశారు. తెలుగు ప్రజలు అందరూ క్షేమంగా ఉండాలని శివపార్వతులను కోరుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరత్వరగా క్యూ లైన్‌లలో దర్శనానికి పంపించాలని అధికారులకు సూచించారు. మంత్రి పొన్నం ఆలయంలోని భక్తులతో ముచ్చటించి.. అక్కడే ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్‌లో హెల్త్ చెకప్ చెపించుకున్నారు.దర్శనం అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 'పొట్లపల్లి స్వయం భూ రాజరాజేశ్వర స్వామి వారిని హుస్నాబాద్ ప్రాంతం వారే కాదు.. ఇతర జిల్లాల వారు కూడా పెద్ద ఎత్తున దర్శించుకుంటారు. మహాశివరాత్రి సందర్భంగా అధికారులు ముందే సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసుకొని అన్ని ఏర్పాట్లు చేశారు. భవిష్యత్తులో దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తాం. 20 సంవత్సరాలుగా పొట్లపల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని ప్రతి శివరాత్రికి దర్శించుకుంటు న్నానని అన్నరు. ఈసారి ఆరెపల్లి నుండి పందిల్ల వరకు వయా పొట్లపల్లి మీదుగా డబుల్ రోడ్డు వేయించాం. భక్తులకు శాశ్వత డ్రింకింగ్ వాటర్ అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేస్తాం.

# శభాష్ పోలీస్.... కొనియాడిన భక్తజనం

**• ఓదెల మల్లన్న ఆలయంలో ఘటన • శివరాత్రి ఉత్సవాల్లో భక్తుడికి గుండెపోటు**

**• ప్రాణాలు నిలిపిన పొత్కపల్లి పోలీసులు • గుండెపోటుకు గురైన వ్యక్తికి సిపిఆర్ చేస్తున్న ఎస్ఐ రమేష్**

**ది క్రైమ్ న్యూస్ ( బ్యూరో ) ఫిబ్రవరి 26:** పోలీసులంటే తప్పు చేసిన వాడిని పండబెట్టి తొక్కడమే కాదు, ఆపదలో ఉన్న వారిని ఆదుకొని ప్రాణాలు నిలపడం కూడా... అని నిరూపించారు పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పొత్కపల్లి పోలీసులు. మండల కేంద్రంలో ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయానికి మామూలు రోజుల్లోనే రద్దీ విపరీతంగా ఉంటుంది. పొరుగున ఉన్న సుమారు నాలుగు రాష్ట్రాల నుండి కూడా భక్తులు అనునిత్యం ఓదెల మల్లన్నను దర్శించుకోవడానికి వస్తుంటారు. అలాంటిదిమహా శివరాత్రి పర్వదినం కావడం... పరమశివునికి అత్యంత ప్రీతికరమైన రోజుగా భక్తులు భావించడంతో ఓదెల మల్లన్నకు భక్తులు సునామీ తరహాలో పోటెత్తారు. భక్తుల తాకిడిని ముందుగానే ఊహించిన పొత్కపల్లి పోలీసులు రద్దీకి తగినట్టుగా ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ డ్యూటీలో నిమగ్నమై ఉన్నారు. ఈ క్రమంలోనే కరీంనగర్ జిల్లా వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన ఒరుసు శ్రీనివాస్ అనే వ్యక్తి స్వామివారిని దర్శించుకుని తిరుగు ప్రయాణం అయ్యే సమయంలో ఒక్కసారిగా గుండెపోటుకు గురై కుప్ప కూలిపోయాడు. హుటాహుటిన స్పందించిన ఎస్సై దీకొండ రమేష్ అక్కడికి చేరుకుని గుండెపోటుకు గురై పడిపోయిన వ్యక్తికి వెంటనే సిపిఆర్ చేసి ప్రాణాలు నిలిపాడు. ఇదంతా గమనించిన అక్కడి జనాలు ఎస్ ఐ గారి మానవతా దృక్పథాన్ని కళ్లారా చూసి వారెవ్వా పోలీస్ అంటూ ప్రశంసలు జల్లు కురిపించారు. గుండెపోటుకు గురైన వ్యక్తి కుటుంబ సభ్యులు ఎస్సై కి ధన్యవాదాలు తెలపడంతో పాటు .. శభాష్ పోలీస్ అంటూ జనం కొనియాడారు.



# అసమర్థ కాంగ్రెస్ పాలనలో కరువుకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది

**• తొలి సిఎం కేసీఆర్ పాలనలో పదేండ్లు పచ్చగా కళకళలాడిన తెలంగాణ**

**• రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్**

**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ ఉద్యమ మహా నాయకులు తోలి సిఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ పదేళ్లు పచ్చగా కళకళలాడిందని, అసమర్థ కాంగ్రెస్ పాలనలో కరువుకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని నాడు గోదావరినది నిండు కుండలగా జల కల సంతరించుకుంటే నేడు కాంగ్రెస్ పాలనలో గోదావరినదిలో నీళ్లు లేక వెలవెలబోతుందని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గోదావరినదిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ఎంతో గోప్పగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి గోదావరినదిని నిండుకుండలాగా మార్చరన్నారు. కేసీఆర్ ప్రభుత్వం హాయంలో తాము ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో గోదావరినదిపై తెప్పాల పోటీలు నిర్వహించామని చెప్పారు. మహాశివరాత్రి పర్వదినం నాడు భక్తులు గోదావరినది స్నానం అచరించడం అనవాయుతిగా వస్తుందని కాని



స్నానాలు చేసేందుకు సరైనా నీరు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారని ఇది కాంగ్రెస్ పార్టీ అసమర్దత పాలనకు నిదర్శనం అన్నారు. అబద్ధాలతో అమలు కాని హామిలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు వెంకన్న, కోడి రామకృష్ణ ఆవునూరి వెంకటేష్ రామరాజు ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎల్ బి నగర్‌లో మరోసారి సిపిఐ జెండా ఎగరేద్దాం

**- ప్రజా ఉద్యమ నాయకుడు మాజీ కౌన్సిలర్ మార్కపురి తిరుపతి ఆశయాలను కొనసాగిద్దాం**



**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రజా ఉద్యమ నాయకుడు మాజీ కౌన్సిలర్ తన ఇంటి పేరుని సిపిఐ గా మార్చుకొని అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిన మార్కపురి తిరుపతి 9వ వర్ధంతి సభ స్థానిక ఎల్ బి నగర్ లోని సీపీఐ జెండా వద్ద శాఖ కార్యదర్శి కామ్రేడ్ మార్కపురి సూర్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోషికమోహన్ సిపిఐ నగర కార్యదర్శి కే కనకరాజ్ లు హాజరై సిపిఐ తిరుపతి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ" ప్రజా ఉద్యమ నాయకుడు నిరంతరం ప్రజా సమస్యల కోసం పోరాడుతూ కమ్యూనిస్టు పార్టీ పక్షాన మొదటిసారి కౌన్సిలర్గా ఎన్నికై ప్రజావాణిని కౌన్సిల్లో విన్నవించిన వ్యక్తి అని అనేక ప్రజా సమస్యలకు పోరాటాల ద్వారా పరిష్కారం చూపిన వ్యక్తి సిపిఐ తిరుపతని కొనియాడారు తన పేరు మార్కపూరి తిరుపతి అయినప్పటికీ తను చేసినటువంటి పోరాటాలతో పార్టీలో పనిచేసిన నిబద్ధతతో సిపిఐ తన ఇంటి పేరుగా మారి సిపిఐ తిరుపతిగా పేరెన్నిక పొంది రామగుండం కార్పొరేషన్ ప్రాంతంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును ప్రజా ఉద్యమాల ద్వారా పొందారని వారన్నారు ఎల్బీనగర్ లో నిర్మించబోయే సిపిఐ తిరుపతి స్మారక భవన్ ఆ ప్రాంతంలో ప్రజలకు అండగా ఉద్యమాలకు నిలయంగా మారాలని వారి ఆకాంక్షించారు ఎల్బీనగర్ లో కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయడానికి ప్రజా ఉద్యమాలకు పరిష్కారం చూపించడానికి సిపిఐ తిరుపతి భవన్ ఒక నిలయంగా మారాలని దానికి పార్టీ కార్యకర్తలతో పాటు శ్రేయోభిలాషులు సానుభూతిపరులు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు". ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి కామ్రేడ్ మార్కపురి సూర్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి తాళ్లపల్లి మల్లయ్య, నాయకులు రేణిగుంట్ల ప్రీతం ,రాణవేణి సుదీర్ కుమార్, ఆసాల నవీన్ ,సాదుల శివ ,తిరుమల ,బూడిది మల్లేష్ ,రొంటాల లింగయ్య ,సదానందం ,శ్రీనివాస్ ,మొండి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత నల్లగోని వీరయ్య గౌడ్‌కు నివాళులు అర్పించిన వొడితల ప్రణవ్



**వీణవంక ఫిబ్రవరి 26 (ది క్రైమ్ న్యూస్):** నిఖార్సైన కాంగ్రెస్ నాయకున్ని కోల్పోవడం భాద కలిగించదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. వీణవంక మండలం ఎల్బాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నల్లగొని వీరయ్య గౌడ్ మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందగా వారి ఇంటికి వెళ్లి పార్థివదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వీరయ్య కాంగ్రెస్ పార్టీకి విశేష సేవలు అందించారనీ,వారి సేవలు మరువలేనివని, భవిష్యత్‌లో పార్టీ తరపున వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎల్బాక గ్రామ శాఖ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

**- ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యం**

**- రామగిరి మండల తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క- కొమురయ్య గౌడ్**



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 26:** ఉమ్మడి మెదక్, నిజామాబాద్,ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి "అల్ఫోర్స్" డా. వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కోసం పట్టభద్రుల ఓటర్లు, టీచర్స్ ఓటర్లు, గ్రాడ్యుయేట్లు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని రామగిరి మండల తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క- కొమురయ్య గౌడ్ కోరారు.రామగిరి మండలంలో ఉన్న గ్రామలలో 1278 పట్టభద్రులు రేపు అనగా తేది 27-02-2025 రోజున జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మీ మొదటి ప్రాధాన్యత ఓటువేసి భారిమెజార్టితో గెలిపించలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని అభ్యర్థించవల్సిందిగా తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క పట్టభద్రుని ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసే విధంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. సంవత్సరం కాలంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువతకు అందించిన ఉద్యోగాలు రానున్న రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలను క్లుప్తంగా వివరించి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.రేపు రానున్న అనగా 27-02-2025 తారీకు జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ మన ప్రియతమ నాయకులు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు బలపరిచిన అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వూట్కూరు సీరియల్ నెంబర్ 2 పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించగలరని తెలిపారు. యువ నాయకులు దుద్దిల్ల శ్రీను బాబు సూచనలతో ముందుకు వెళ్తున్నామని పట్టభద్రులను అందరినీ కలిసి రేపు 27వ తేదిన జరగనున్న పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్లో ప్రతి ఒక్క పట్టభద్రుని మన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించే దిశగా రామగిరి మండలం యువజన కాంగ్రెస్ నాయకులు ముందు ఉండాలని అన్నారు.

## మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పలు శివాలయాలను దర్శించుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరి



**ధర్మపురి, ఫిబ్రవరి 26, (ది క్రైమ్ న్యూస్):** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ధర్మపురి పట్టణ కేంద్రంలో శ్రీ అక్క పెల్లి రాజరాజేశ్వర, రామలింగేశ్వర స్వామి వార్ల దేవాలయాలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా శివరాత్రి సందర్భంగా ధర్మపురి పట్టణ కేంద్రంలోని శ్రీ అక్క పెల్లి రాజరాజేశ్వర, రామలింగేశ్వర స్వామి వారి దేవాలయాలను బుధవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సందర్శించి మహాశివుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను వారికి అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## మోడీ ద్వయం ఏమి చేయబోతున్నది..?

ప్రధాని మోడీ, అమిత్‌షాలు నిశ్శబ్దంగా ఉన్నారంటే ఎవరికో మూడినట్లే. వారు ఏదైనా అలజడి సృష్టించే ముందు ప్రశాంతంగా ఉంటారు. ఎవ్వరికీ అంతుచక్కకుండా ఉంటారు. వారి వ్యూహాలను పసిగట్టడం వారితో ఉన్నా వారికి కూడా తెలియదు. కాంగ్రెస్ ముక్తభారత్ నినాదంతో రాజకీయాలు నెరిపిన మోడీ కొంతవరకు విజయం సాధించారు. గత ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌కు పార్లమెంటులో ప్రతిపక్ష హోదా లేకుండా చేశారు. అయితే ఇదొక్కటే చేయడం వల్ల ప్రజలు హర్షించరు..గుర్తించరని వారు గమనించలేక పోయారు. అందుకే గత ఎన్నికల్లో కాంగ్రెస్ వందసీట్లు గెల్చుకుని ప్రధాన ప్రతిపక్షంగా పార్లమెంటులో అడుగుపెట్టింది. ఆ పార్టీ కూడా వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. వయనాడ్‌తో పాటు రాయబరేలీలో కూడ రాహుల్ గెలిచి, వయనాడ్‌లో చెల్లెలు ప్రియాంకను మెల్లంగా లోక్‌సభ గడప తొక్కేలా చేశారు. అంతకుముందే తల్లి సోనియా రాజ్యసభలో చేరారు. మొత్తంగా కుటుంబం అంతా పార్లమెంటులో ఉన్నారు. ఇక మిగిలింది రాబర్ట్ వాద్రా మాత్రమే. ఆయన కూడా కర్నాటక లేదా తెలంగాన నుంచి రాజ్యసభ మెట్లు తొక్కినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. అయితే ఇదంతా కాంగ్రెస్ వైపు కనిపిస్తున్న కోణం. మోడీ కోణం మరోటిగా ఉంది. కేవలం 240 సీట్లకే పరిమితమైన బిజెపి, మొన్నటి ఎన్నికల్లో పూర్తిస్థాయి మెజార్టీ సాధించలేకపోయింది. ఈ క్రమంలో మళ్లీ కమలం ఆపరేషన్ మొదలవుతుందా అన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. తమ కాంగ్రెస్ ముక్త భారత్ వ్యూహంలో భాగంగా మెల్లగా అడుగులు వేసే సూచనలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ మరో ఐదేళ్ల వరకు అధికారం కోసం వేచిచూడక తప్పదు. ఈలోగా పార్టీలో ఉన్న వృద్ధనేతలకు అంతకాలం వేచిచూసే ఓపిక ఉండదు. రాజకీయాల్లో ఇప్పుడు తమ వయసురీత్యా కూడా రాజకీయాలు నెరపుతున్నారు. తాజాగా శశిథరూర్ మోడీకి దగ్గరవుతున్నారన్న సంకేతాలు...తుఫాన్‌కు ముందు ప్రశాంతత లాంటివనే చెప్పాలి. అయితే తాను పార్టీ వీడడం లేదని శశిథరూర్ స్పష్టం చేసారు. ప్రతి రాజకీయవేత్త పార్టీ మారు క్రమంలో చేసే సాధారణ ప్రకటన ఇది. అయితే ఒక్క శశిథరూర్ కోసం మోడీ ద్వయం ప్రయత్నించదని గుర్తించాలి. ఆయనతోపాటు మరికొందరి కోసం గాలం వేసివుంటారు. కాంగ్రెస్‌ను చీల్చి చెండాడడానికి సమయం కోసం ఎదురు చూస్తున్నారు. రాహుల్ నాయకత్వం పట్ల విశ్వాసం లేని వారు వీరివలలో పడడం ఖాయం. కేరళలో సొంతంగా ప్రజలలోఇమేజ్‌ను ఆసరా చేసుకొని వరుసగా నాలుగుసార్లు లోక్‌సభకు ఎన్నికైన మాజీ కేంద్ర మంత్రి శశిథరూర్ ఇప్పుడు పార్టీలో తిరుగులేని నేతగా వెలుగొందుతున్న రాహుల్ గాంధీపై తిరుగుబాటు ధోరణి ప్రదర్శిస్తున్నారు. వరుసగా హర్యానా,మహారాష్ట్ర, ఢిల్లీలలో ఘోర పరాజయాలు మూటగట్టుకున్న తర్వాత 'ఇండియా' కూటమిలోని భాగస్వామ్య పార్టీలు అన్ని దూరం అవుతున్న సమయంలో శశిథరూర్ వ్యవహరిస్తున్న తీరు ఆ పార్టీ శ్రేణులను కలవరం పరుస్తున్న మాట నిజం. 2019లో పార్టీ పరాజయం తర్వాత, 2020లో ఐదుగురు మాజీ ముఖ్యమంత్రులు, పలువురు ఎంపిలు, మాజీ కేంద్ర మంత్రులతో కలిసి 23 మంది పార్టీ అధినేత్రికి రాసిన లేఖలో సైతం తిరుగుబాటు ధోరణి ప్రదర్శించారు. ఈ క్రమంలో గులాం నబీ ఆజాద్, కపిల్ సిబల్ లాంటి వారు తమదారి తాము చూసుకున్నారు. ఎందుకంటే కాంగ్రెస్ ఇకముందు సంపూర్ణ మెజార్టీతో తిరిగి అధికారంలోకి వస్తుందని నేతలకు నమ్మకం పోయింది. అందుకే శశిథరూర్ తిరుగుబాటును ఆ విధంగా కొట్టిపారివేయ లేము. కాంగ్రెస్ అధ్యక్ష పదవికి అక్టోబర్, 2022లో జరిగిన ఎన్నికల్లో గాంధీ కుటుంబం బలపరిచిన మల్లికార్జున్ ఖర్గేపై పోటీ చేసి మొత్తం 5000 మంది ఓటర్లలో 1500కు పైగా ఓట్లు సంపాదించడం పార్టీలో విస్తృత ప్రతిపాదికలో థరూర్‌కు గల మద్దతును తెలుపుతున్నది. నిజంగా ఆ నాడు థరూర్‌ను పార్టీ అధ్యక్షునిగా ఎన్నుకొని ఉంటే నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ బలమైన ప్రాతిపదికను ఏర్పరచుకొని ఉండేదని పలువురు భావిస్తున్నారు. అమెరికా అధ్యక్షునిగా రెండోసారి ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్ ను కలిసేందుకు ప్రధాని మోడీ ప్రత్యేకంగా అమెరికాకు వెళ్లిన సందర్భంలో రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలు తీవ్రమైన విమర్శలు గుప్పిస్తే, శశిథరూర్ మాత్రం ఫలవంతమైన పర్యటన అని పొగడ్తలతో ముంచెత్తారు. అక్రమ వలసదారులు అమానుష రీతిలో పంపడాన్ని మోడీ ప్రస్తావిస్తే బాగుండెడిది అని చురకలు అంటిస్తూనే టారిఫ్‌ల విషయంలో వెంటనే ట్రంప్ కఠిన నిర్ణయం తీసుకోకుండా చర్చల పేరుతో వాయిదా వేయగలిగారని కొనియాడారు. తమ రాజకీయ ప్రత్యర్థులను థరూర్ పొగడ్తలతో ముంచెత్తడం సహజంగానే కాంగ్రెస్ నేతలకు ఆగ్రహం కలిగించింది. విదేశీ పర్యటనలో ఉన్న థరూర్ తో వెంటనే మాట్లాడాలని స్వయంగా రాహుల్ గాంధీ రంగంలోకి దిగారు. ఫిబ్రవరి 18న రాహుల్‌ను కలిసిన థరూర్ తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో తన పాత్ర ఏమిటో ముందు స్పష్టం చేయమని రాహుల్ గాంధీని నిలదీశారు. పార్లమెంట్ చర్చలలో పార్టీ ప్రతినిధిగా తనకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని, పార్టీలో సైతం తనకు ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదని, ఏ కమిటీలో తనకు అవకాశం ఇవ్వడం లేదని నిలదీశారు. ఈ విషయాలపై ఎటువంటి సమాధానం ఇవ్వలేక రాహుల్ గాంధీ మౌనం వహించినట్లు తెలుస్తున్నది. అంతేకాదు, తాను ఇప్పటికీ పార్టీకి అందుబాటులోనే ఉన్నానని చెబుతూనే తన అవసరం లేదని పార్టీ భావిస్తే తనకూ వేరే మార్గాలు ఉన్నాయని ఆ తర్వాత స్పష్టంగా హెచ్చరించారు. అంటే థరూర్ ధిక్కార ధోరణి మొదలయ్యిందనే చెప్పాలి. ఇక్కడ ఒక్క థరూర్ మాత్రమే మనకు పైకి కనిపిస్తున్నారు. కానీ కాగ్రెస్ పుట్టి ముంచడానికి అనేకులు సిద్దంగా ఉండివుంటారు. కాంగ్రెస్‌కు బీటల వేయడంలో థరూర్ అడుగు వేస్తే మరికొందరు ముందుకు రావచ్చు. మహారాష్ట్ర తరహాలో కాంగ్రెస్ చీలిక అనివార్యం కావచ్చు. మోడీ ద్వయం ప్రశాంతతకు ఇది కారణం కూడా కావచ్చు. రాజకీయాల్లో ఏదైనా జరగవచ్చు. జమిలి ఎన్నికలు, ఉమ్మడి పౌరస్మృతి వంటి సవాళ్లను ఎదుర్కొనే క్రమంలో తమ పీఠాన్ని బలోపేతం చేసుకునే పనిలో మోడీ ద్వయం ఏమైనా చేసే అవకాశం ఉంది.

# కేరళ రాజకీయాలకు చేరువవుతున్న శశిథరూర్



### సొంతంగా ప్రాంతీయ పార్టీ పెట్టే యోచనలో ఎంపి

### తాజా వ్యాఖ్యల వెనక ఇదే పరమార్థం అంటూ ప్రచారం

తిరువనంతపురం : కేరళ రాజకీయాల్లో కీలక భూమిక పోషించేందుకు కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ రాజకీయంగా పావులు కదుపుతున్నారా అన్న చర్చ మొదలయ్యింది. ఇక్కడ సొంతంగా ఇమేజ్ ఉన్న నేతగా శశిథరూర్ ప్రయత్నాలు మొదలు పెట్టారని అనుకుంటున్నారు. అదే నిజమైతే ఓ ప్రాంతీయ పార్టీతో థరూర్ ముందుకు రావచ్చని ప్రచారం సాగుతోంది. ఇందుకు బిజెపి తెరవేనక మంత్రాంగం నడపనుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. వచ్చే ఏడాది కేరళ అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. పార్టీకి సాంప్రదాయకంగా లభించే ఓట్లు మాత్రమే కాకుండా, కాంగ్రెస్ వ్యతిరేక ఓటర్లను సైతం ఆకర్షించగల సత్తా శశిథరూర్‌కు ఉంది. కేరళలో సొంతంగా ఇమేజ్ గల ఏకైక కాంగ్రెస్ నేత ఆయనే అని చెప్పవచ్చు. నాలుగు దశాబ్దాల కేరళ చరిత్రలో తొలిసారి అధికార పార్టీ గెలుపొందిన ఘనతతో పదేళ్ళపాటు ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న సిపిఎం నేత పి విజయన్‌కు వచ్చే ఏడాది ఎన్నికలు ప్రతికూలంగా ఉండే అవకాశం ఉన్నట్లు పలువురు భావిస్తున్నారు. ఇప్పటికే పినరయ్ పట్ల ప్రజలు అసంతృప్తితో ఉన్నారు. అటువంటి సమయంలో శశిథరూర్ పార్టీపై తిరుగుబాటు చేసి, బయటకు వస్తే అధికారంలోకి వస్తామని ఎదురు చూస్తున్న కాంగ్రెస్ నేతృత్వంలోని యుడిఎఫ్‌కు గడ్డు పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉంది. తనకు వేరే ఆప్షన్లు ఉన్నాయని శశిథరూర్ చెప్పడం వెనుక బలమైన కారణాలు ఉన్నాయని చెబుతున్నారు. ఆయనకు ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో, విద్యావంతులలో మంచి ఆదరణ లభించే అవకాశం ఉంది. వామపక్ష కూటమి సైతం ఆయనతో పొత్తుకు సిద్ధం కావచ్చు. ఏదిఏమైనా ఈ విషయంలో శశి థరూర్ ఆలోచనలు, ప్రాధాన్యతలు వెల్లడి కావాల్సి ఉంది. ఆయన తిరుగుబాటు జరిపితే కేరళలో కాంగ్రెస్ కూటమికి కోలుకోలేని దెబ్బతీసే అవకాశం ఉంది. మరో వంక తొలిసారి గత ఏడాది కేరళలో ఒక లోక్‌సభ స్థానం గెల్చుకున్న బిజెపి ప్రజాదరణ గల నాయకుడి కోసం అన్వేషిస్తున్నది. శశిథరూర్ అమెరికా పర్యటనలో ఉన్న సమయంలోనే ప్రధాని మోడీకి సన్నిహితులైన కొందరు కలిసి, ఈ విషయమై చర్చలు జరిపారని తెలుస్తున్నది. మరో వంక హోం మంత్రి అమిత్ షా సైతం ఆయనతో సంప్రదింపులతో ఉన్నట్లు చెబుతున్నారు. అదే సమయంలో శశిథరూర్‌ను ఓ ప్రాంతీయ పార్టీ ఏర్పాటు చేయమని కూడా కొందరు ఒత్తిడి చేస్తున్నారు. ప్రస్తుతం 'ఇండియా' కూటమిలో ఉన్న ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్ ను నెట్టివేసి ప్రయత్నంలో ఉన్నందున ఆయనను కలుపుకొని అవకాశం ఉంది. శశిథరూర్ ప్రభావం కేవలం కేరళకు మాత్రమే పరిమితం కాకపోవచ్చు. మొత్తం రాహుల్ గాంధీ నాయకత్వాన్ని సవాల్ చేసే పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది. ఇకపోతే తాజా రాజకీయ దుమారంలో శశిథరూర్ స్పందించారు. తాజాగా నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ ప్రశంసించడమే కాక.. కేంద్ర మంత్రి పియూష్ గోయెల్‌తో ఆయన సెల్ఫీ దిగి సోషల్‌మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఆయన కాంగ్రెస్ పార్టీని వీడి బిజెపిలో చేరుతారనే వార్తలు వైరల్ అయ్యాయి. ఈ వార్తలపై శశిథరూర్ స్పష్టత ఇచ్చారు. తాను కాంగ్రెస్ పార్టీని వీడే అవకాశం లేదని ఆయన స్పష్టం చేశారు. పార్టీకి తన అవసరం ఉన్నంత వరకూ అందులో కొనసాగుతానని, అవసరం లేని సమయంలో తనకు వేరే ప్రత్యామ్నాయాలు ఉన్నాయి, కానీ, వేరే పార్టీలో చేరే అవకాశం లేదని ఆయన స్పష్టం చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీలో తనను కొంతమంది వ్యతిరేకిస్తున్నారని.. కానీ తనకు దేశం, కేరళ భవిష్యత్తు ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. తాను ఎప్పటికి కాంగ్రెస్‌కు విధేయుడినని అన్నారు. తాను ఐక్యరాజ్యసమితిలో దౌత్యవేత్తగా ఉన్నప్పుడు సోనియా గాంధీ మన్మోహన్ సింగ్ తనను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారనే విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అవసరమైతే కాంగ్రెస్ పార్టీలో పెద్ద పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికుల ఆందోళన

### సాయంత్రం 7 గంటలకు వెళ్లాల్సిన విమానం 10:30 వెళ్లిన వైనం

హైదరాబాద్ : శంషాబాద్ విమానాశ్రయంలో సరైన సమయానికి గమ్యస్థానాలకు చేర్చాల్సిన విమానాలు ఇలా ఆలస్యం అవడం పట్ల ప్యాసింజర్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా.. మరోసారి శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రయాణికులు ఆందోళనకు దిగారు. ప్రయాగ్‌రాజ్ వెళ్ళాల్సిన స్పైస్‌జెట్ విమానం ఆలస్యం అవడమే ఇందుకు కారణం. స్పైస్ జెట్ విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో మూడు గంటలుగా విమానం కోసం ప్రయాణికులు ఎదురుచూపులు చూస్తున్న పరిస్థితి. మూడు గంటలు అవుతున్నప్పటికీ విమానం ఇంకా బయలుదేరకపోవడంపై ఎయిర్‌పోర్టులో ప్రయాణికులు ఆందోళనకు దిగారు. ముఖ్యంగా ప్రయాగ్‌రాజ్ వెళ్లాల్సిన ప్రయాణికులు విమానం ఆలస్యంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. స్పైస్ జెట్‌లో సాంకేతిలోపం తలెత్తిన నేపథ్యంలో ఎయిర్‌పోర్టు సిబ్బంది ఎలాంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంపై ప్రయాగ్రాజ్ వెళ్లే ప్రయాణికులు మండిపడుతున్నారు. కాగా.. ఇదే నెలలోనే ప్రయాగ్‌రాజ్ వెళ్లాల్సిన స్పైస్ జెట్ విమానం ఐదున్నర గంటల పాటు ఆలస్యంగా నడిచిన విషయం తెలిసిందే. ఈనెల 7న హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ప్రయాగ్‌రాజ్ వెళ్లాల్సిన విమానం ఆలస్యం అవడంతో ప్రయాణికులు ఆందోళనకు దిగారు. ఉదయం 10:30 గంటలకు బయలుదేరాల్సిన దాదాపు ఐదున్నర గంటలు ఆలస్యమైంది. ఐదు గంటల పాటు విమానాశ్రయంలో ప్రయాణికులు వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రయాణికుల్లో హీరో విజయదేవరకొండతో పలువరు సీని ప్రముఖులు ఉన్నారు. అలాగే ఇద్దరు ఐఏఎస్‌లు, ఎనిమిది మంది ఐపీఎస్ అధికారులు కూడా ఉన్నారు. అయితే కనీస సమాచారం ఇవ్వకుండా గంటల తరబడి వెయిట్ చేయించడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకు ముందు రోజు కూడా టేకాఫ్ తీసుకునేందుకు రన్‌వే వెళ్లిన విమానం ఇంజిన్ మొరాయించడంతో నిలిచిపోయింది. గుహవాటి వెళ్లాల్సిన ఇండియర్ ఎయిర్‌లైన్స్ విమానం రన్‌వే పైకి వచ్చి టేకాఫ్ అవుతున్న సమయంలో ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. దీన్ని గమనించిన పైలెట్ వెంటనే ఏటీసీ అధికారులు సమాచారం ఇచ్చారు. వెంటనే ఇంజనీరింగ్ నిపుణులు అక్కడకు చేరుకుని దాదాపు గంట పాటు శ్రమించి లోపాన్ని సరిచేశారు. ఆ తరువాత విమానం గుహవాటికి బయలుదేరి వెళ్లింది. అయితే రన్‌వేకు పైకి వెళ్లిన విమానం తిరిగి పార్కింగ్ బే వైపు రావడంతో ప్రయాణికులు ఒకింత ఆందోళనకు గురయ్యారు. అయితే తిరిగి గంటన్నర ఆలస్యంగా విమానం బయలుదేరడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.



# కుంభమేళా నుంచి వస్తుండగా ప్రమాదం

### రాజ్యసభ ఎంపి మహువా మాజీకి గాయాలు


రాంచీ : కుంభమేళా నుంచి తిరిగొస్తుండగా బుధవారం తెల్లవారుజామున ఝార్ఖండ్ రాజ్యసభ ఎంపీ మహువా మాజీ వాహనానికి ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆమెకు తీవ్ర గాయాలవగా రాంచీలోని రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఝార్ఖండ్ ముక్తి మోర్చా కు చెందిన ఎంపీ మహువా తన కుమారుడు, కోడలితో కుంభమేళాకు వెళ్లి బుధవారం తెల్లవారుజామున తిరిగివస్తుండగా.. ఝార్ఖండ్‌లోని లతేహార్ ప్రాంతంలో ఆగి ఉన్న ఓ ట్రక్కును వీరి కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎంపీకి, ఆమె కుటుంబసభ్యులకు గాయాలయ్యాయి. వెంటనే వారిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం రాంచీలోని రిమ్స్‌కు తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఎంపీ చేతికి పలు ఫ్రాక్చర్‌లు అయ్యాయని, ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు.

# స్టాలిన్‌కు కేటీఆర్ మద్దతు

హైదరాబాద్ : నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణ భారతదేశానికి అన్యాయం జరుగుతుందని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమర్థించారు. డీలిమిటేషన్‌పై తమిళ నాడు సీఎం ఎంకే స్టాలిన్ చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమర్థించారు. నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణ భారత దేశానికి అన్యాయం జరుగుతుందన్న వ్యాఖ్యలకు మద్దతిచ్చారు. దేశానికి అత్యవస రమైనప్పుడు కుటుంబ నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలను శిక్షించడం తగదని అన్నారు. దేశాభివృద్ధిలో దక్షిణాది రాష్ట్రాల పాత్రను పరిగణ నలోకి తీసుకోకుండా నియోజకవర్గాల పునర్విభజన చేయడం ప్రజాస్వామ్య, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని కేటీఆర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిజంగానే నియోజకవర్గాల పునర్విభన చేయాలని భావిస్తే.. అది దేశానికి అందించే ఆర్థిక సహకారం వాటా ఆధారంగా ఉండాలని ప్రతిపాది ంచారు. దేశ జనాభాలో తెలంగాణ జనాభా కేవలం 2.8 శాతం మాత్రమే ఉందని.. కానీ దేశ జీడీపీలో మాత్రం 5.2 శాతం కంటే ఎక్కువ వాటా అందిస్తోందని పేర్కొన్నారు.

# ఇంద్రయాగం నందవ్రజం ఆగమాగం

శుక ఉవాచ.. పరీక్షిన్మహారాజా! గోకులంలో నందాది వృద్ధ గోపకులు ఇంద్ర యాగానికి సిద్ధపడటం చూచి సర్వజ్ఞుడైన శౌరి వారిని ఇలా ప్రశ్నించి వారించాడు- 'నాన్నగారూ! మీరీ జన్నాన్ని (యాగాన్ని) పరిపాటిగా- పరం పరగా వస్తున్న ఆచారంగా భావించి చేస్తున్నారా లేక యాగ రహస్యం తెలిసి ఆచరిస్తున్నారా? దీనికి, 'పుత్రకామేష్టి'వలన పుత్రప్రాప్తి వలె దృష్ట- ఐహిక ఫలమా లేక జ్యోతిష్టోమానికి స్వర్గప్రాప్తి వలె అదృష్ట ఆముష్మిక- లోకాంతర ఫలమా? శాస్త్రవిధి విధానం తెలిసి చేస్తేనే కర్మలు ఫలిస్తాయి. తెలియక చేస్తే ఫలించవు కదా! మీ ఉద్దేశం నాకు చెప్పండి'. 'ఇంత చిన్నవాని మాటలు ఎంతలేసి పెద్దవో' అంటూ చెంతనున్న వారంతా ఒకింత వింతగా చూచారు. రాజా! గడుసరి కొడుకు గోవిందునికి తండ్రి నందుడు ముక్తసరిగా ఇలా సమాధాన మిచ్చాడు.. 'కుమారా! ఇది పరంపరగా వస్తున్న ఆచారమే. ఇంద్ర యాగం చేస్తే దేవేంద్రుడు సంతసించి నిరంతర వర్షధారలు కురిపిస్తాడు. అంత పాడిపంటలు మరింతగా పెరుగుతాయి. మన జీవితాలు సుఖవంతాలవుతాయి'. జనకుని పలుకులు విని జనార్దనుడు బాల ముకుందుడు సునాసీరు- ఇంద్రునికి కినుక చాల హెచ్చునట్లు నందునితో ఇలా అన్నాడు.. తండ్రీ! కర్మ చేతనే ప్రాణి వర్గానికి జన్మ, వృద్ధి, క్షయాలు. కర్మలే జీవుల సుఖదుఃఖాలకు కారణం. కర్తకు వాని కర్మలే తగిన ఫలాలను ప్రసాదిస్తూండగా మధ్యలో ఈశ్వరుని- ఇంద్రుని ప్రసక్తి ఎందుకు? ఆ ఈశ్వరుడు కూడా కర్మ చేసిన వానికే ఫలమిస్తాడు కాని, ఏ కర్మా చేయని వానికి ఏమీ ఇవ్వడు కదా! కర్మఫలాలను ఏ ధర్మదేవతా తప్పించలేదుగా! జీవునికి కర్మమే దైవతం. 'తస్మై నమః కర్మణే'- అతడు కర్మనే దైవంగా భావించి సంభావించాలి- ఆరాధించాలి. కర్మల, ఆయా ఫలాల మర్మ- రహస్యమిలా ఉండగా నడుమ బిడౌజుని- అమరేంద్రుని ప్రమేయం ఏముంది? కనుక, అతనికి కినుక పూనవలసిన పని లేనేలేదు.



ఆధ్యాత్మికం

# పోలింగ్ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి

**• ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష**




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష సూచించారు. బుధవారం పెద్దపల్లిం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, పోలింగ్ కేంద్రాల్లో ఉన్న ఓటర్ల సంఖ్య ఆధారంగా అవసరమైన సామాగ్రి సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి అప్పజెప్పాలని, సెక్టార్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి అందజేసే కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగిందని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు జిల్లాలో 36 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 14 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు.జిల్లాలో దాదాపు 31 వేల పట్టభద్ర ఓటర్లు, 1100 ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని అన్నారు. సజావుగా పోలింగ్ జరిగేందుకు సహాయ రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేసామని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన సిబ్బందిని నియమించామని అన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరా, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని అన్నారు. ఎండలు దృష్టిలో ఉంచుకొని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రజలకు అవసరమైన చల్లని నీరు, క్యూలైన్ల వద్ద టెంట్, ఇతర సౌకర్యాలు కల్పించామని అన్నారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు.గ్రాడ్యుయేట్స్, ఉపాధ్యాయ ఓటర్లందరూ తప్పనిసరిగా ఫిబ్రవరి 27న జరిగే పోలింగ్ లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి, వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ డి.వేణు, రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య,సురేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి జిల్లా రవాణా అధికారి రంగారావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి భక్తులపై మంత్రికి చిత్తశుద్ధి లేదు..

**● కావాలనే కాంగ్రెస్సోళ్లు మేడిగడ్డ బరాజ్‌ను నిర్వీర్యం చేసిండ్లు ● మంత్రి ఇలాఖాలో కనీస సౌకర్యాలు కల్పించకపోవడం విడ్డూరమే ● ఇసుక కుంభకోణం కోసమే ప్రాజెక్టులో నీళ్లు ఆపడం లేదు ● భక్తుల మనోభావాలను గౌరవించకపోవడం బాధాకరం ● మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**.రామగిరి, (ది క్రైమ్ న్యూస్) ఫిబ్రవరి 26:** మంథని ప్రాంత ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే మహాశివరాత్రి పండుగ భక్తులపై మంథని ఎమ్మెల్యే, మంత్రికి చిత్తశుద్ధి లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని మంథనిలో నీళ్లు లేని గోదావరనది తీరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి పండుగ రోజున ప్రతి ఒక్కరు గోదావరినదిలో పుణ్యస్నానాలు ఆచరించి శైవక్షేత్రాలను దర్శించుకోవడం సంప్రదాయంగా వస్తోందన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఈనాడు మంథని గోదావరినదిలో చుక్క నీళ్లు లేకుండా చేశారని, కేవలం ఒక్క నీటి పాయ ఉంటే వేల సంఖ్యలో భక్తులు ఇబ్బందుల నడుమ స్నానాలు ఆచరిస్తున్నారని ఆయన వాపోయారు. కాంగ్రెస్ పార్టీ కావాలనే మేడిగడ్డ బరాజ్‌ను నిర్వీర్యం చేసి దానిపై ఎదో లబ్ది పొందాలని దుష్ప్రచారం చేసి 14 నెలలుగా నీళ్లు ఆపడం లేదన్నారు. మేడిగడ్డ బరాజ్‌లోని ఒక్క పిల్లర్ కుంగిపోవచ్చు కానీ పైన ఉన్న అన్నారం, సుందిళ్ల బరాజ్‌లకు ఎలాంటి ఇబ్బందులు లేకున్నా నీళ్లు నిలుపాలనే ఆలోచన చేయలేదన్నారు. మంత్రిగా ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గంలో అన్ని సౌకర్యాలు కల్పించాల్సి ఉండగా ఆ దిశగా ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడం బాధాకరమన్నారు. కనీసం నీళ్లు నిలుపలేదని, సౌకర్యాలు కల్పించలేదన్నారు. ఆనాడు తాను ప్రజాప్రతినిధిగా ఉన్న సమయంలో బరాజ్‌ల నిర్మాణం జరుగలేదని, ఆనాడు గోదావరినదిలో నీళ్లు లేకపోతే గుండారం రిజర్వాయర్ నుంచి నీళ్లు తీసుకువచ్చి నదిలోకి ఎక్కించామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏనాడు ప్రజల శ్రేయస్సు గురించి ఆలోచన చేయలేదని, మంచి చేయాలనే ప్రయత్నాలు చేయలేదన్నారు. నీళ్ల విషయంలో ఇటు వ్యవసాయ దారులను అటుప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. దేవుడిని దర్శించుకునే ముందు పుణ్యస్నానాలు ఆచరించడం సంప్రదాయంగా బావించే ప్రజల మనోభావాలకు కనీసం గౌరవం ఇవ్వడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, మంత్రి కళ్లు తెరిచి రాబోయే పండుగల వరకైనా మంథని గోదావరినదిలోకి నీళ్లు తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.





# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి..

**- కరీంనగర్ జిల్లా ఫిషర్ మెన్ చైర్మన్ బండి మల్లేష్**



**ఇల్లందకుంట ఫిబ్రవరి 26 (ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీజారిటీతో గెలిపించాలని కరీంనగర్ జిల్లా ఫిషర్ మెన్ చైర్మన్ బండి మల్లేష్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఇల్లందకుంటలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులకు ట్యూషన్ చెప్పుకునే స్థాయి నుండి విద్యా వ్యవస్థ స్థాపించి అనేకమంది విద్యార్థులను ప్రయోజకులను చేసి ఉన్నత స్థాయిలో నిలబడటంలో నరేందర్ రెడ్డి కృషి చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఇచ్చిన అనేక హామీలను ఒకటిగా ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే దిశగా అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చిందని రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసి పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ప్రతి పేదవాడికి అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తుందని, గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా ప్రజలను మభ్యపెట్టి 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నారని ఇదేగా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రేషన్ కార్డులను దరఖాస్తులు స్వీకరణ చేస్తుందని త్వరలోనే ప్రతి ఒక్క కుటుంబానికి కొత్త రేషన్ కార్డు మంజూరు చేస్తుందని అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికల వేళలో మాత్రమే తెలంగాణాలో హడావిడి చేస్తుంది తప్ప పేదలకు బిజెపి ప్రభుత్వం చేసింది ఏం లేదని అన్నారు. తెలంగాణలో బిజెపికి ఉనికి ఏమాత్రం లేదని ఎమ్మెల్సీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డిని పట్టభద్రులు మేధావులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బండి మల్లేష్ పట్టభద్రులను కోరారు, రానున్న రోజుల్లో విద్యార్థులు పట్టబద్రులు రైతులు పేర్కొన్న సమస్యలను ప్రజలకు అందుబాటులో ఉండి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సహాయ సహకారాలతో వారి సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు.

# నాగదేవత విగ్రహం వద్ద నాగుపాము

**- పర్వదినాల్లోనే దర్శనం**
**- సాక్షాత్తు పరమశివుడే అంటున్న జనాలు**
**- ఓదెలలో కనువిందు చేసిన నాగుపాము**



**ఓదెల ఫిబ్రవరి 26: (ది క్రైమ్ న్యూస్):** ఓదెల ఫిబ్రవరి 26: మహాశివరాత్రి పర్వదినం రోజున ఓదెల మండల కేంద్రంలో ఉన్న నాగదేవత విగ్రహం వద్దకు నాగుపాము వచ్చి భక్తులకు దర్శనం ఇచ్చింది. ఇంతకుముందు కూడా పండగ రోజుల్లో ఇదే నాగు పాము నాగదేవత విగ్రహం పైకి ఎక్కి చుట్టుకుని పడగవిప్పి భక్తులను కనువిందు చేసింది. మామూలు రోజుల్లో కనిపించకపోవడం, కేవలం పర్వదినాల్లోనే అది కూడా పండగ రోజుల్లోనే నాగుపాము దర్శనం ఇవ్వడాన్ని పలువురు దైవానుగ్రహంగా భావిస్తున్నారు. పరమశివుడిని అత్యంత భక్తిశ్రద్ధలతో కొలిచే మహాశివరాత్రి పండగ రోజున శివుని మెడలోని అలంకారమైన నాగుపాము ఇలా నాగదేవత విగ్రహం వద్ద దర్శనం ఇవ్వడాన్ని భక్తులు ఆనందంగా వీక్షించారు. ఈ అపురూప దృశ్యాన్ని తమ సెల్ ఫోన్లలో భద్రపరచుకున్నారు.

# మంథనిలో శివనామ స్మరణతో మారుమ్రోగిన శైవ క్షేత్రాలు...

**- గోదావరి తీరంలో పుణ్య స్నానాలు...**
**- భక్తులతో కిక్కిరిసిన గోదావరి తీరం...**





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 26:** మంథని నియోజకవర్గ కేంద్రానికి అతీ సమీపంలో గల గోదావరి తీరం శివనామ స్మరణతో కిటకిట లాడింది.మంథని నియోజక వర్గ కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో గల గోదావరి వెళ్ళే రహధారి శివ నామ స్మరణతో మారుమ్రోగింది.మంథని మండలం చుట్టు ప్రక్క గల పలు మండలాల ప్రజలు,భక్తులు బుధవారం ఉదయం నాలుగు గంటల నుండి భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి శైవ క్షేత్రాలైన గోదావరి తీరంలోని గౌతమేశ్వర ఆలయం, హనుమాన్ దేవాలయం, సురాబండేశ్వరాలయం, పట్టణంలోని గణపతి దేవాలయం,బిక్షేశ్వర ఆలయం, ఓంకారేశ్వర ఆలయం, శ్రీ శైలేశ్వర సిద్దేశ్వర ఆలయం, మహాలక్ష్మి ఆలయాలను భక్తులు ధర్శించుకోని దేవుని కృపకు పాత్రులయ్యారు.మంథని గోదావరి తీరం లో పుణ్య స్నానాలు ఆచరించి శైవ క్షేత్రాలను దర్శించుకునే భక్తు లక ఏలాంటి ఆవాంచనియ సంఘటనలు జరగకుండ మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,ఎస్సై రమేష్ తమ పోలీస్ సిబ్బంది తో బందోబస్తు నిర్వహించారు.అలాగే ప్రభుత్వం,ఆలయ కమిటీ ఆ ద్వర్యంలో ఉచ్చిత మెడికల్ క్యాంపు ను గోదావరి తీరం లో భక్తుల కొరకు ఏర్పాటు చేశారు.ఒకవైపు ఆలయ అధికారులు,మరో వైపు మున్సిపల్ సిబ్బంది శివ రాత్రి పర్వదినం కొరకై తగు ఏర్పాట్లు చేశారు.

# ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి..

**- జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకర రమేష్..**



**జమ్మికుంట ఫిబ్రవరి 26 (ది క్రైమ్ న్యూస్):** ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఊట్కూరు నరేందర్ రెడ్డి ( ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి) మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జమ్మికుంట పట్టణ మండల పట్టభద్రులందరికీ నా యొక్క విజ్ఞప్తి మరి నరేందర్ రెడ్డి విద్యార్థులకు ట్యూషన్ చెప్పే స్థాయి నుండి విద్యా వ్యవస్థను స్థాపించే స్థాయికి ఎదిగి అనేకమంది విద్యార్థు లను ప్రయోజకులను చేసి ఉన్నత స్థానంలో నిలబడేందుకు నరేందర్ రెడ్డి ఎంతో కృషి చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఇచ్చిన అనేక హామీలను ఒక్కొక్కటిగా ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే దిశగా అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చిందని రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసి పేదలకు ఇందిరమ్మ ఇల్లు ప్రతి పేదవాడికి అందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందుతుందని గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా ప్రజలను మభ్యపెట్టి పది సంవత్సరాలు అధికారంలో ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రేషన్ కార్డులను దరఖాస్తు స్వీకరణ చేస్తుందని త్వరలోనే ప్రతి ఒక్క కుటుంబానికి కొత్త రేషన్ కార్డు మంజూరు చేస్తుందని తెలియజేస్తూ దేశంలో ఉన్న బిజెపి పార్టీ పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని మీడియాతో అన్నారు.

# హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు అనుమతి ఇవ్వండి

- ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని మంజూరు చేయండి
- మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ కు నిధులు ఇవ్వండి
- రీజినల్ రింగ్ రైల్... డ్రైపోర్ట్‌లు మంజూరు చేయండి
- సెమీ కండక్టర్ మిషన్‌కు అనుమతించండి
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి



**రామగిరి/ హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 26:-** హైదరాబాద్ మహా నగరంలో మెట్రో రైలు సౌకర్యం అన్ని ప్రాంతాలకు అందుబాటులోకి ఉద్దేశించిన హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2 కు అనుమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం పదేళ్లుగా హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణపై దృష్టి సారించలేదని ప్రధానమంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలో ఫేజ్-2 కింద రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో 76.4 కి.మీ పొడవైన అయిదు కారిడార్లను ప్రతిపాదించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్టుకు వెంటనే అనుమతించాలని అభ్యర్థించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ముఖ్యమంత్రి ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంలో ఇప్పటికే 90 శాతం భూ సేకరణ పూర్తయినందున ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని వెంటనే మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఉత్తర భాగంతో పాటే దక్షిణ భాగం పూర్తయితే ఆర్ఆర్ఆర్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకోగలమన్నారు. దక్షిణ భాగం భూ సేకరణకు అయ్యే వ్యయంలో 50 శాతం భరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి ప్రధానమంత్రికి తెలియజేశారు. ఆర్ఆర్ఆర్‌కు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు ప్రతిపాదన ఉందని పీఎం మోదీకి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ రీజినల్ రింగ్ రైలు పూర్తయితే తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోని రైలు మార్గాలతో అనుసంధానత (కనెక్టవిటీ) సులభమవుతుందని ప్రధానమంత్రి మోదీకి సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు.. రీజినల్ రింగ్ రైలుకు అనుమతి ఇవ్వాలని పీఎంను సీఎం కోరారు. సముద్ర మార్గం లేని తెలంగాణకు వస్తువుల ఎగుమతులు, దిగుమతులు సులువుగా చేసేందుకు రీజినల్ రింగు రోడ్డు సమీపంలో డ్రైపోర్ట్ అవసరమని, ఆ డ్రైపోర్ట్ నుంచి ఏపీలోని సముద్ర పోర్ట్ లను కలిపేందుకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు తో పాటు రోడ్డును ఆనుకొని రైలు మార్గం మంజూరు చేయాలని ప్రధానమంత్రి మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికత మూసీ నదితో ముడిపడి ఉందని... రాజధాని హైదరాబాద్ నగరం మధ్యగా మూసీ ప్రవహిస్తోందని.. అంత ప్రాధాన్యం ఉన్న మూసీ పునరుజ్జీవనానికి సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈసా, మూసా నదుల సంగమంలో ఉన్న బాపూ ఘాట్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళనకు 27 ఎస్టీపీల నిర్మాణం, మూసీ రిటైనింగ్ వాల్స్, కరకట్టల నిర్మాణం, మూసీ గోదావరి నదుల అనసంధానంతో కలిపి మొత్తంగా ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు ఆర్థిక సహాయం అందజేయాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ కు 222.7 ఎకరాల రక్షణ భూముల బదిలీకి సహకరించాలని పీఎంకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు 61 ఐపీఎస్ కేడర్ పోస్టులు వచ్చాయని, 2015లో రివ్యూ తర్వాత మరో 15 పోస్టులు అదనంగా వచ్చాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ కేసులు పెరగడం, రాష్ట్రంలో పెరిగిన పట్టణాలు, ఇతర అవసరాల దృష్ట్యా తెలంగాణకు అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలని పీఎం మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. సెమీ కండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు అనువైన పరిస్థితులు తెలంగాణలో ఉన్నందున ఇండియా సెమీ కండక్టర్ మిషన్ ప్రాజెక్టును రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు అనమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉన్నారు.

# స్వామివారి ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలి

## - సింగరేణి జీఎం బి.వెంకటయ్య



**యైటింక్లయిన్ కాలని. (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం రెండవ ఏరియా జనరల్ మేనేజర్ బి. వెంకటయ్య బుధవారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు, కమిటీ సభ్యులు డివిజన్ కార్యాలయంలో జీఎం ను కలిసి కోరగా, అందుకు ఆయన సానుకూలంగా స్పందించి మార్చి 9 నుండి 14 వరకు నిర్వహిస్తున్న స్వామి వారి బ్రహ్మోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు జగన్నాథ ఆచార్యులు మాట్లాడుతూ.. ఈ బ్రహ్మోత్సవాల్లో మొదటి రోజు నుండి అభిషేకంతో బ్రహ్మోత్సవాల ప్రారంభ కార్యక్రమము, ప్రతిరోజూ సహస్ర నామార్చన, సేవా కాలం, ద్వాజారోహణం, శ్రీవెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం, స్థాలీ పాకము, సుధర్శన హెూమము, వసంతోత్సవం, సదస్యం, భేరి పూజా, డోలోత్సవము, గరుడ సేవ, పుత్రకామేష్టి, రథోత్సవం, సహస్ర దీపాలంకరణ, పూర్ణహుతి, పుష్కరిణిలో చక్రస్నానం, అవభృతము మరియు అన్నప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జీఎం వెంకటయ్య మాట్లాడుతూ.. ఈ వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఏరియా ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొంది, సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకతలను సాధించి సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓ టు జీఎం ఎం. రాముడు, డీజీఎం వర్క్ షాప్ ఎర్రన్న, డీజీఎం సివిల్ ధనుంజయ, డిజిఎం (ఐఇ) మురళీకృష్ణ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, జెఇ సివిల్ రాధాకృష్ణ, ఏఐటీయూసీ నాయకులు కె. రాజరత్నం పాల్గొన్నారు.

# స్నానాల లక్ష్మీపురం జాతరలో..

# ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు..

## - బారికేడ్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటులో వైరా 2 ఎస్సై వెంకటేశ్వర్లు..




**.ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** ప్రసిద్ధి దేవాలయం వైరా మండల పరిధిలోని స్నానాల లక్ష్మీపురం శ్రీరామలింగేశ్వర స్వామి పుణ్యక్షేత్రం లో నిర్వహించే జాతరకు తరలివచ్చే భక్తులకు ఇటువంటి అసౌకర్యం కలగకుండా వైరా పోలీస్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవటంపై సర్వత్రా అభినందనలు వెలువెత్తుతున్నాయి.. మంగళవారం వైరా ఎస్సై 2 వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ట్రాఫిక్కు ఎటువంటి అంతరాయం కలగకుండా వీఐపీ, వి వి ఐ పి పార్కింగ్ తోపాటు సాధారణ పార్కింగ్కు సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు.. అంతేకాక వేలాది మంది భక్తులు విచ్చేసే ఈ జాతరలో దొంగతనాలు కూడా జరిగే అవకాశం ఉంటుంది కాబట్టి దొంగలున్నారు జాగ్రత్తని బోర్డులను కూడా ఏర్పాటు చేశారు.. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా వాహన వేగాన్ని నియంత్రించేందుకు బారికేడ్లు కూడా ఏర్పాటు చేశారు. దీంతో దీంతో పెళ్లి రోజు జాతర విజయవంతంగా ముగిసింది.. వైరా పోలీస్ అధికారుల పనితీరుపై భక్తులు హర్షం వ్యక్తం చేశారు.. కానిస్టేబుళ్లు పాషా, రంగారావు నరసింహారావు, హుస్సేన్ లు ఏర్పాట్లలో ప్రత్యేక చొరవ చూపారు ..

# విద్యార్థులు క్రమశిక్షణ శ్రద్ధగా చదివి పరీక్షలు రాయాలి




**ధర్మారం,ఫిబ్రవరి, 26 (ది క్రైమ్ న్యూస్):** ఫోన్ ఒక వ్యసనంగా మారింది అది దూరం పెట్టి విద్యార్థులు శ్రద్ధగా చదవి పరీక్షలు రాయాలి అన్నారు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ధర్మారం మండలంలోని పత్తిపాక జిల్లా పరిషత్ హై స్కూల్ లో చదువుతున్న 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ డాక్టర్ పి కేశవరెడ్డి మెడికల్ ఆఫీసర్ ఎలిగేడు సైకాలజిస్ట్ భూమేష్ మోటివేషన్ స్పీకర్ మరియు చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ లు పాల్గొన్నారు ఈ సందర్భంగా సైకాలజిస్ట్ కేశవ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యంగా ఉండటానికి సరైన హహారం తీసుకొని టైంకు నిద్ర పోయి చదువుపై దృష్టి పెట్టి క్రమశిక్షణతో చదివి ఈ కొద్ది సమయంలో ఇష్టంతో చదివి పరీక్షలు రాస్తే తప్పకుండా అందరు పాసైతారు అని అన్నారు అనంతరం భూమేష్ చైల్డ్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ పరీక్షలు 20 రోజులు ఉన్నందున ఫోన్లతో టైం వేస్ట్ చేయకుండా రోజు పొద్దున లేచి చదివి మరియు రివిజన్ చేసుకుంటూ ఎగ్జామ్ రాయాలన్నారు తల్లిదండ్రులు పిల్లలకు మంచి ఆహారం తో పాటు చదువుకోవటానికి సమయం ఇవ్వాలని సూచనలు చేశారు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ..ఇప్పుడు వేసే మొదటి అడుగు పదవ తరగతి పరీక్షలు పిల్లలు భయపడకుండా ఉన్న కొద్ది సమయంలో శ్రద్ధగా చదవి పరీక్షలు రాయాలి అన్నారు.కరోనా సమయంలో ఆన్లైన్ క్లాస్ తో ఫోన్ పిల్లలకు దగ్గరైంది అవసరం ఉన్నంత వరకే ఫోన్ వాడాలి ఎక్కువ సమయం చదువుపై శ్రద్ధ పెట్టాలని అన్నారు అనంతరం జాగేటి ప్రవీణ్ యాదవ్ ఫౌండేషన్ ద్వారా పరీక్ష ప్యాడ్స్ మరియు పెన్నులు విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో పత్తిపాక హై స్కూల్ హెడ్మాస్టర్ నరేందర్ రావు, ప్రైమర్ స్కూల్ హెడ్మాస్టర్ నూతి మల్లయ్య, కార్యదర్శి కిరణ్, వైస్ ప్రిన్సిపాల్ విటల్, ఉపాధ్యాయులు ప్రేమ్ సాగర్, కృష్ణ మోహన్, రాజమల్లు, శేఖర్, మరియు తల్లిదండ్రులు అసోసియేషన్ స్థాపకుడు మహేష్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాశీ లింగేశ్వర స్వామి ఆలయంలో మాజీ ఎంపీపీ ప్రత్యేక పూజలు



**బెజ్జంకి (ది క్రైమ్ న్యూస్):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం లక్ష్మీపూర్ లోని శ్రీ విశాలాక్షి సమేత కాశీ లింగేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా బుధవారం శివరాత్రి పర్వదినం సందర్భంగా మాజీ ఎంపీపీ లింగాల నిర్మల-లక్ష్మణ్ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ముక్కిస రమేష్ రెడ్డి, సభ్యులు మాజీ ఎంపీపీ దంపతులకు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించి, శాలువతో సన్మానించారు.అనంతరం మాజీ ఎంపీపీ నిర్మల-లక్ష్మణ్ మాట్లాడుతూ.....మండల ప్రజలు ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని ఆ శివుణ్ణి కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ ముక్కిస తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీటీసి ముక్కిస పద్మ రాజిరెడ్డి,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ముక్కిస తిరుపతి రెడ్డి,మాజీ ఏఎంసి డైరెక్టర్ దీటి రాజు,కరివేద దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బగుళ్లకు పోటెత్తిన భక్తజనం





**ముత్తారం.ఫిబ్రవరి.26.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలో బుధవారం మహాశివరాత్రి పర్వదిన వేడకలు ఘనంగా జరిగాయి.మచ్చుపేటలోని బగుళ్ల గుట్టకు ఉదయం నుండే భక్తులు పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించారు.వాగ్దేవి ప్లెక్సీ ప్రింటింగ్ వారి ఆధ్వర్యంలో ముత్తారం ఎస్సై గోపతి నరేష్ చేతుల మీదుగా బగుళ్ల గుట్టకు వచ్చిన భక్తులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హరిపురం మాజీ సర్పంచ్ సంపత్ రావు, మచ్చుపేట మాజీ సర్పంచ్ సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# స్నానాల లక్ష్మీపురం జాతరకు పోటెత్తిన భక్తజనం

**• డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క దంపతుల ప్రత్యేక పూజలు.. • అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఖమ్మం ఎంపీ రఘురామరెడ్డి .. • శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంకు ఎంతో పురాతన పుణ్యక్షేత్రం.. • డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క..**

**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** ఖమ్మం జిల్లా వైరా మండల పరిధిలోని స్నానాల లక్ష్మి పురం గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శివరాత్రి పర్వదినంగా జరిగే జాతరకు ఖమ్మం జిల్లా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తజనం పోటెత్తారు... వైరా ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం నుండి జాతరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులు ద్వారా, అంతేకాక ప్రైవేట్ వాహనాలు ద్వారా భక్తులు పుణ్యక్షేత్రం చేరుకుని పుణ్య స్నానాలు చేసి దైవ దర్శనం చేసుకున్నారు.. వైరా పోలీస్ అధికారులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా బందోబస్తు నిర్వహించి ప్రత్యేక విఐపి వివిఐపి సాధారణ పార్కింగ్ ను వేరువేరుగా ఏర్పాటు చేసి భక్తులకు ఎటువంటి అంతరాయం జరగకుండా చూశారు.. తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నందిని దంపతులు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అర్చకులు వేద పండితులు ఆలయ సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో వారికీ ఘన స్వాగతం పలికారు.. అనంతరం కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ గోత్ర నామమైన దత్తాత్రేయ గోత్రంతో దేవాలయంలో బట్టి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. బట్టి దంపతులను ఆలయ అర్చకులు గ్రామస్తులు ఘనంగా



శాలువాలతో సత్కరించారు. అనంతరం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జాతర ఏర్పాట్లను పరిశీలించారు.. అంతేకాక ఖమ్మం జిల్లా ఎంపీ రఘురామరెడ్డి ఆలయాన్ని దర్శించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.. దైవ దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ దంపతులు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు స్వాగతం పలికారు.. అర్చకులు గ్రామస్తులు పలువురు పెద్దలు ఆ దంపుతులను ఘనంగా సన్మానించారు.. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, బొర్రా రాజశేఖర్ పార్టీ వైరా మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, సూతకాని జైపాల్, దొబ్బల సౌజన్య, దొడ్డ పుల్లయ్య, మచ్చ బుజ్జి, దొడ్డ ఉషారాణి, నూతి సత్యనారాయణ, గంగారావు, మాజీ ఉప సర్పంచ్ మల్లు రామకృష్ణ, పనితి శ్రీనివాసరావు తదితరులు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు....





# అంగరంగ వైభవంగా యేదుగుట్ట మల్లిఖార్జున స్వామి కళ్యాణం

## - స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం గంగిపల్లిలోని శ్రీ యేదుగుట్ట మల్లిఖార్జున స్వామి ఆలయంలో ఈనెల 24వ తేది నుండి నిర్వహిస్తున్న 35వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారి కళ్యాణాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.అనవాయితీ ప్రకారం వదువులది గంగిపల్లిగా వరుడిది సమీప గ్రామమైన వన్నారంగా భావించి యాదవులు నిర్వహించే ఈ కళ్యాణ తంతులో వన్నారం నుండి స్వామివారిని పల్లకిలో మేళతాళాలతో గంగిపల్లికి తీసుకువచ్చి ఇరుగ్రామాల యాదవ కులస్తులు అమ్మవార్లతో స్వామివారి కళ్యాణాన్ని ప్రతీ శివరాత్రి పర్వదినాన ఘనంగా జరిపించడం విశేషం.ఈ కళ్యాణ మహోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని స్వామివారితో పాటు అమ్మవార్లకు పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించి ప్రత్యేక పూజలతో స్వామిని దర్శించుకున్నారు.కళ్యాణానంతరం ఆలయ ఆవరణలో స్వామి కళ్యాణాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులకు అన్నప్రసాదాలను ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డి సంపత్ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్,సాయిరి దేవయ్య, గ్రామంలోని వివిధ పార్టీల నాయకులు తాళ్ళపల్లి సంపత్ గౌడ్,వాల అంజుత్ రావు,రంగు బాస్కరాచారి, రెడ్డి





శ్రీనివాస్ రెడ్డి ,అంబటి తిరుపతి రాజు,చలిగంటి సంపత్ ,ముక్కెర సతీష్,మాషం సాగర్,మాషం రామకృష్ణ,రావుల చిన్న రవి ఇరుగ్రామాల యాదవ సంఘ నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ మండల వ్యాప్తంగా అంగరంగ వైభవంగా శివరాత్రి వేడుకలు





**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సృష్టి స్థితి లయ కారకుడైన పరమేశ్వరునికి ప్రీతికరమైన మహాశివరాత్రి వేడుకలు బుదవారం ఆయా గ్రామాల్లోని ఆలయాల నిర్వాహకులు అంగరంగ వైభవంగా జరిపించారు.ఈ సందర్భంగా మండలంలోని మల్లాపూర్ లో గల ఇందూరు చెరువు కట్ట సమీపంలో ఉన్న అతి పురాతన శివాలయంలో బుదవారం తెల్లవారు జామునుండే ఆలయానికి భక్తులు భారీగా పోటెత్తారు. గ్రామ మాజీ ఉప సర్పంచ్ బుడిగె పర్శరాములు గౌడ్ ఆద్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి శివపార్వతుల కళ్యాణాన్ని జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని శివలింగానికి అభిషేకాలు నిర్వహించి స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. దీంతో ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు గ్రామానికి చెందిన గుడాల మహేష్ అన్నప్రసాదాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గెలుపుకు చేరువలో ట్రస్మా బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి26(ది క్రైమ్ న్యూస్):** పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రచారంలో ముందు ఉంటూ తనకి జరిగిన యాక్సిడెంట్ ని కూడా లెక్కచేయకుండా సమాజ శ్రేయస్సుకై ప్రతి ఒక్కరిని కలుసుకుంటూ సమాజం పట్ల పట్టభద్రుల పట్ల వారి సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తిగా మరియు వారి సమస్యల పై పోరాడే వ్యక్తిగా ఆదరణ పొందుతున్నారు మేజర్ యాక్సిడెంట్ అయిన ఆ దేవుని ఆశీర్వాదం, పట్టభద్రులకు సేవ చేయాలని మంచి ఉద్దేశంతో వీల్ చైర్ లో ఉండి కూడా పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. బిజినెస్ మ్యాన్ కు సర్వీస్ మ్యానుకు జరుగుతున్న ఈ ఎలక్షన్లో విజయం తనదేనని ధీమా వ్యక్తం చేశారు. పట్టబద్రులు తన వెంటే ఉన్నారని అన్నారు తన గెలిచిన తర్వాత వచ్చే 72 నెలల జీతం మొత్తాన్ని పట్టభద్రుల అభివృద్ధికై రిసోర్స్ సెంటర్లు ఏర్పాటు చేసి వాటి ద్వారా పట్టభద్రుల అభివృద్ధికి ఖర్చు చేస్తానని అని ప్రకటించిన ఒకే ఒక వ్యక్తి పట్టబద్రుల స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు..




**ముత్తారం.ఫిబ్రవరి.26.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలో పట్టభద్రులు, ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని ఎంపీడీవో సురేష్ తెలిపారు.బుధవారం ఎంపీడీవో,తహసీల్దార్ తో కలిసి ముత్తారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ సెంటర్ ను ముత్తారం ఎస్సై గోపతి నరేష్ పరిశీలించారు.ముత్తారం మండలంలో ఒక పోలింగ్ సెంటర్ను ఏర్పాటు చేయగా ఇందులో టీచర్ ఎమ్మెల్సీ ఓట్లు 17,పట్టభద్రుల ఓట్లు 754 ఉన్నాయని వారందరూ ఓటు హక్కును ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల లోపు వినియోగించుకోవాలని ఎంపీడీవో సురేష్ తెలిపారు.

# మానకొండూర్ మండల వ్యాప్తంగా ఘనంగా శివరాత్రి వేడుకలు



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలోని చెంజర్ల, ఈదుల గట్టెపల్లి, గంగిపల్లి, కొండపల్కల, లింగాపూర్ లోని అతి పూరాతన శివాలయాలతో పాటు అన్ని గ్రామాల్లోని శివాలయాల్లో బుదవారంశివపార్వతుల కళ్యాణంతో శివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.చెంజర్లలోని రంగనాయకుల గుట్టపై కొలువైన అతి పురాతన శివాలయంలో ఇటీవలే పునః విగ్రహ ప్రతిష్టాపన చేయగా మంగళవారం రాత్రే ఆలయ నిర్వాహకులు ఆలయంతో పాటు గుట్టపైకి వెళ్ళేందుకు విద్యుత్ దీపాలతో అలంకరించి వేడుకలకు ముస్తాబు చేశారు. బుదవారం ఉదయం నుండే ఆలయ దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు గుట్టపైకి చేరుకోవడంతో పెద్దలు, పిల్లలతో సందడి నెలకొనడమే కాక శివ నామస్మరణతో మార్మోగిపోయి భక్తులతో రంగనాయకుల గుట్ట శోభాయమానంగా మారింది.

# నేలపై పడుకుంటే ఇన్ని లాభాలా..? తెలిస్తే బెడ్‌కు గుడ్ బై చెప్పేస్తారు..!

కాలం మారింది.. దాంతో పాటుగానే ప్రజల జీవన విధానాలు మారిపోతున్నాయి. సౌకర్యాల విషయానికి వస్తే చాలా మంది ప్రజలు లగ్జరీ లైఫ్ కోసం పరుగులు పెడుతున్నారు.కానీ నేటికీ నేలపై పడుకునే పాత సంప్రదాయం ఇప్పటికీ సరైనదని మరోసారి నిరూపించబడింది ఈ ఆధునిక యుగంలో అందరూ మంచాలు, సుతిమెత్తటి బెడ్‌లను వాడుతున్నారు. కానీ, అలాంటి మంచాన్ని వదిలి నేలపై పడుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసా..? ఆ లాభాలు తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. నేలపై పడుకోవడం వల్ల కలిగే అసంఖ్యాక ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. నేల మీద పడుకోవడం వల్ల మానసిక ఆరోగ్యం: మనస్తత్వవేత్తలు నేలపై పడుకోవడం వల్ల శరీరం రిలాక్సేషన్, నేలతో అనుబంధం ఏర్పడుతుందని అంటున్నారు. నేలపై పడుకోవడం వల్ల శరీర భంగిమ సరైన రీతిలో ఉంటుంది. అదే బెడ్‌పై పడుకున్నప్పుడు మనం నిద్రించే సమయంలో కుంగి ఉంటాయి. ఇది అసౌకర్యాన్ని కలిగిస్తుంది. నేలపై పడుకోవడం వల్ల వెన్నెముక నిటారుగా ఉంటుంది. మనం నేలపై పడుకున్నప్పుడు మన శరీరం పూర్తిగా రిలాక్స్ అవుతుంది. మనం పూర్తి విశ్రాంతి తీసుకుంటాము. ఇది వెన్నునొప్పిని తగ్గిస్తుంది. వెన్నెముకపై ఒత్తిడి తగ్గించుకునేందుకు పిల్లోను వాడుకోవచ్చు. నడుము భాగంలో పలుచని పిల్లోను పెట్టుకుని నిద్రించాలన్నది వైద్యుల సూచన. నేలపై పడుకోవడం వల్ల కలిగే ఆధ్యాత్మిక ప్రయోజనాలు: నేలపై పడుకోవడం వల్ల మన శరీరానికి కావలసిన సహజమైన విశ్రాంతి లభిస్తుంది. ఇది మన వీపును నిటారుగా ఉంచుతుంది. కండరాలను రిలాక్స్ చేస్తుంది. మీరు ఫ్లాట్ ఫ్లోర్‌లో పడుకున్నప్పుడు, మీ మనస్సులోని ఆందోళనలు కూడా తగ్గుతాయి. నేటి బీజీ లైఫ్ అత్యధిక ఒత్తిడితో కూడిన యుగంలో నేలపై నిద్రపోవడం మనల్ని ప్రకృతికి దగ్గర చేస్తుంది. భూమితో అనుసంధానం చేయడం ద్వారా మనం మరింత సమతుల్యత, ప్రశాంతతను పొందవచ్చు. నేలపై పడుకోవడం వల్ల మంచి నిద్రపడుతుంది. అదే విధంగా నిద్రలో సహజ శరీర కదలిక ఉంటుంది. పరుపులు, దిండ్ల ఒత్తిడి ఉండదు. మంచి రక్త ప్రసరణ ఉంటుంది. వేసవిలో నేలపై పడుకోవడం వల్ల శరీరానికి కాస్త చల్లగా అనిపిస్తుంది. నేల చల్లదనానికి, శరీర ఉష్ణోగ్రత నెమ్మదిగా తగ్గిపోతుంది. దీనివల్ల మరింత గాఢంగా నిద్ర పోవచ్చు. అంతేకాదు, చాలా మంది ఆఫీసు, ఇంటి పనితో అలసిపోతుంటారు. బాడీ పెయిన్స్ తో బాధ పడుతుంటారు. ఆ పెయిన్స్ ఉన్న వారు బెడ్ కి గుడ్ బై చెప్పి నేల మీద పడుకోవడం అలవాటు చేసుకోండి. ఆ హాయిని మీరు ఆస్వాదిస్తారు.

# స్నానాల లక్ష్మీపురం జాతరకు పోటెత్తిన భక్తజనం

- డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క దంపతుల ప్రత్యేక పూజలు.. ● అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఖమ్మం ఎంపీ రఘురామరెడ్డి ..
- శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయం కు ఎంతో పురాతన పుణ్యక్షేత్రం.. ● డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క..

**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** ఖమ్మం జిల్లా వైరా మండల పరిధిలోని స్నానాల లక్ష్మి పురం గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శివరాత్రి పర్వదినంగా జరిగే జాతరకు ఖమ్మం జిల్లా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తజనం పోటెత్తారు... వైరా ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం నుండి జాతరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులు ద్వారా, అంతేకాక ప్రైవేట్ వాహనాలు ద్వారా భక్తులు పుణ్యక్షేత్రం చేరుకుని పుణ్య స్నానాలు చేసి దైవ దర్శనం చేసుకున్నారు.. వైరా పోలీస్ అధికారులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా బందోబస్తు నిర్వహించి ప్రత్యేక విఐపి వివిఐపి సాధారణ పార్కింగ్ ను వేరువేరుగా ఏర్పాటు చేసి భక్తులకు ఎటువంటి అంతరాయం జరగకుండా చూశారు.. తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నందిని దంపతులు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు



అర్చకులు వేద పండితులు ఆలయ సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో వారికీ ఘన స్వాగతం పలికారు.. అనంతరం కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ గోత్ర నామమైన దత్తాత్రేయ గోత్రంతో దేవాలయంలో బట్టి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. బట్టి దంపతులను ఆలయ అర్చకులు గ్రామస్తులు ఘనంగా శాలువాలతో సత్కరించారు. అనంతరం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జాతర ఏర్పాట్లను పరిశీలించారు.. అంతేకాక ఖమ్మం జిల్లా ఎంపీ రఘురామరెడ్డి





# శివ నామస్మరణతో మారుమోగిన ఆలయాలు

## - భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు






**శామీర్ పేట, ఫిబ్రవరి 26 (ది క్రైమ్ న్యూస్):** శివనామస్మరణతో ఆలయాలు మారు మోగాయి. బుధవారం ఉమ్మడి శామీర్ పేట మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. శామీర్ పేట మండలం, తూంకుంట మున్సిపల్, మూడు చింతలపల్లి మండలం లోని శివాలయాలు భక్తులతో రద్దీగా కనిపించాయి. మండల కేంద్రం శామీర్ పేట శ్రీభవాని రామ లింగేశ్వరస్వామి ఆలయంలో ప్రధానర్చకులు గడియారం మురళిధరశర్మ ఆధ్వర్యంలో ఐదుగురు వేదబ్రహ్మణుల మంత్రోచరణల మధ్య స్వామివారికి ఉదయం నుంచి ఏకాదశ రుద్రాభిషేకం చేశారు. అనంతరం స్వామివారి అలంకరణ, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాదం వితరణ చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తుల గోత్రనామాలతో అర్చనలు చేశారు. ఆలయం వద్ద ఉదయం నుంచి రాత్రి వరకు పోలీసు బందోబస్తు చేపట్టారు. సాయంత్రం 4 గంటల నుంచి భక్తులు పెద్ద ఎత్తున స్వామివారి దర్శించుకుని ఉపవాస దీక్షలను విరమించారు. రాత్రి 8 గంటలకు శ్రీభవానిరామలింగేశ్వర స్వామి కళ్యాణం భక్తుల కోలాహాలం మధ్య నిర్వహించారు. రాత్రి జవహర్ నగర్ కు చెందిన సదాచారి భజన బృందం భజనలు చేయగా భక్తులు జాగరణ చేశారు. ఉమ్మడి శామీర్ పేట మండలంలోని తుర్కపల్లి, అలియాబాద్, లాల్ గడి మలక్ పేట, పొన్నాల్, బొమ్మరాశిపేట, తూంకుంట మున్సిపాలిటీలోని దేవరయాంజాల్, తూంకుంటతో పాటు తూంకుంట శ్రీగాయత్రి మహాక్షేత్రంలోని ఉమామహేశ్వర స్వామికి ఆలయ వ్యస్థాపకులు డాక్టర్ ఎస్వీఎల్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో శివరాత్రి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. మూడు చింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్, మూడు చింతలపల్లి, ఉద్దమర్రి, కేశవరం, కొల్తూర్ లతోపాటు ఆయా గ్రామాలలో మహాశివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఉమ్మడి శామీర్ పేట మండలంలోని వివిధ గ్రామాలలో మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఉపవాస దీక్ష చేపట్టి ఉదయం నుంచి ఆలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వెల్లి స్వామివారికి అభిషేకాలు, అర్చనలు చేశారు. సాయంత్రం శివయ్యను దర్శించుకుని ఉపవాస దీక్షను విరమించారు. భక్తులు పెద్ద ఎత్తున ఆయా గ్రామాలలో ఆలయాల వద్ద బారులు తీరి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా జగరణలో భాగంగా భక్తులు భజనలు చేశారు.

# గోదావరిఖనిలో మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

## - ఎన్నో ఏళ్ల కళగా మిగిలిపోతున్న మహిళా పోలీస్ స్టేషన్
## - మహిళా పోలీస్ స్టేషన్ ఖనిలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, డిజిపిలకు లేఖ రాసిన మద్దెల దినేష్

**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** శాంతి భద్రతల పర్యవేక్షణ పెంచడం, నేరాల నియంత్రణ లక్ష్యంగా ఉమ్మడి జిల్లాలో కొత్త ఠాణాలకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని సమాచారం ఉందని కావున ఇప్పటికే కొన్ని కొత్త ఠాణాలు ఏర్పాటవగా, కొత్త పోలీసు స్టేషన్లను ఏర్పాటుకు ఉన్నతాధికారులు సిద్ధం చేస్తున్నారని, కావున ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉన్నపటి నుండి గోదావరిఖనిలో మహిళా పోలీసు స్టేషన్ ఏర్పాటు చేయాలని గోదావరిఖనిలో చాలా కాలంగా మహిళా ఠాణా డిమాండ్ ఉందని కావున ఖనిలో మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. బుధవారం రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి,డిజిపి తో పాటు రామగుండం పోలిస్ కమిషనర్ లకు ట్విట్టర్ ద్వారా లేఖ పంపామని దినేష్ పేర్కొన్నారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతు గత ప్రభుత్వంలో ఒక దశలో జీవో కూడా విడుదల చేసి, ఒక పోలీస్ స్టేషన్ బైట మహిళా పోలీస్ స్టేషన్ అని బోర్డు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, ఏమైందో ఏమో కాని కొన్ని రోజులకు వెంటనే బోర్డు ని తొలగించి రద్దు చేయడం బాధాకరం అన్నారు. అయితే మహిళలు, బాలికలకు భద్రత కల్పించడానికి, వరకట్న మరణం, వరకట్న హింస, (గృహ హింస) వరకట్న రహిత హింస, అత్యాచారం, కిడ్నాప్, అపహరణ, మహిళల గౌరవాన్ని అవమానించడం, ఈవ్-టీజింగ్ వంటి మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులను ప్రత్యేకంగా దర్యాప్తు చేయడానికి కొన్ని ప్రాంతాలలో మహిళా పోలీస్ స్టేషన్లు స్థాపించ బడ్డాయన్నారు. అదనంగా, మహిళలు లేదా మహిళల తరపున వచ్చే అన్ని పిటిషన్లను విచారించడం వారికి తప్పనిసరి, ఫిర్యాదులు అందిన వెంటనే కేసులను నమోదు చేయడానికి బదులుగా, కుటుంబ సంబంధాలను పునరుద్ధరించే లక్ష్యంతో కుటుంబంలో చిన్న చిన్న విభేదాలను పరిష్కరించడానికి చురుకుగా జోక్యం చేసుకునే బాధ్యతలను మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బందికి అప్పజెపితే మహిళలకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం ఉంటుంది అన్నారు. మహిళా పోలీస్ స్టేషన్‌ల ఏర్పాటుకు కారణాలు మహిళలపై జరిగే నేరాలను విచారించడానికి వరకట్న మరణాలు, వరకట్న వేధింపులు, అత్యాచారం, కిడ్నాప్, అపహరణ, మహిళలపై అసభ్యత, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వంటి నేరాలకు సంబంధించిన కేసులను దర్యాప్తు చేయడానికి తెలంగాణలో మహిళల భద్రత కోసం పోలీసులు అనేక రకాలుగా కృషి చేస్తున్నప్పటికి, మహిళా పోలీస్ స్టేషన్ లు అవసరం ఉందన్నారు. పోలీస్లు ఇప్పటికే స్త్రీ సంరక్షణ విభాగం ఏర్పాటు, శి టీమ్స్, భరోసా కేంద్రాలు వంటివి ఏర్పాటు చేశారు, అయినప్పటికీ మహిళలకు సంబందించిన ప్రత్యేక పోలీస్ స్టేషన్ లు ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉన్నప్పుడే ఎప్పుడో గోదావరిఖనికి మంజురు కావాల్సిన మహిళ పోలీస్ స్టేషన్ పాలకుల వైఫల్యాలు, స్థానిక ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంతో మంజూరు కాకుండ, ఇతర ప్రాంతాలకు తరలిపోవడం దూర దృష్టకరం అని, కేవలం గోదావరిఖనిలో మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు కాకుండా ఖనిలో ఈ దఫలోనైనా ఈ ప్రభుత్వంలో మహిళా పోలీస్ స్టేషన్ ఖనిలో మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేసారు. గోదావరిఖనిలో ఎప్పుడు ఎదో ఒక మూలన మహిళల పై ఎదో ఒక రకంగా దాడులు జరుగుతుండడం బాధాకరమని, మహిళ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తే మహిళల పై దాడులు జరిగిన, హింసించిన ధైర్యంగా మహిళలు మహిళ పోలీస్ స్టేషన్ వెళ్లి తమ సమస్యలు ధైర్యంగా చేప్పుకుంటారని, ఫర్యాదు చేసుకుంటారని, కావున కోల్ సిటీని దృష్టిలో పెట్టుకొని క్రైమ్ సిటీగా కాకుండ మహిళ పోలీస్ స్టేషన్ త్వరితగతంగా ఏర్పాటు






చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, రాష్ట్రా డిజిపి, రామగుండం పోలీస్ కమిషనర్ లను ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ద్వారా కోరుతున్నాం అని అన్నారు. అదే విధంగా స్థానిక రామగుండం శాసన సభ్యులు జిల్లా మంత్రి కూడ ఖనిలో మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని దినేష్ వారిని కోరారు.

# ఎమ్మెల్సీ ఎలక్షన్స్‌పై సామాజికవేత్త వెంకట్ ఎఫెక్ట్..!

## - 'గ్రాడ్యుయేట్'లకు 'సబ్బని' ఓటోపదేశం..! - పోలింగ్‌కు గంటల వ్యవధి ముందర పోస్టర్ రిలీజ్! - నిరుద్యోగ సమస్యలపై పోరాడే వారికి మద్దతివ్వాలని పిలుపు!

జమ్మికుంట ఫిబ్రవరి 26 (ది క్రైమ్ న్యూస్): ఉత్తరతెలంగాణ వ్యాప్తంగా బలమైన నెట్‌వర్క్ కలిగి ఉన్న ప్రముఖ సామాజికవేత్త, మల్టీ నేషనల్ కంపెనీ 'జెన్‌ప్యాక్ట్' గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్, సేవావాది సబ్బని వెంకట్ పోలింగ్‌కు గంటల వ్యవధి ముందర ఇచ్చిన సందేశం.. ఎమ్మెల్సీ ఎలక్షన్స్‌పై బలమైన ప్రభావం చూపే అవకాశాలున్నట్టు డిస్కషన్ జరుగుతోంది. యువవాదిగా ఉన్న వెంకట్‌కు ఉన్న అనుచరగణం అంతా కూడా యువకులు అధిక సంఖ్యలో ఉండటంతో.. సరైన సమయంలో వ్యూహం ప్రకారమే వెంకట్ కార్యాచరణ ప్రకటించారనే చర్చ కూడా రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. తన అనుచరగణంలోని పట్టభద్రులతో జూమ్ మీటింగ్‌లోపలు విషయాలపై కూలంకషంగా చర్చించిన సిర్సపల్లి వాసి వెంకట్ సబ్బని.. పలు విషయాలపై దాదాపుగా దిశా నిర్దేశం చేసినట్టు తెలిసింది. అయితే, ఉమ్మడి మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల పరిధిలోని పట్టభద్రుల ఎమ్మెల్సీగా బరిలో నిలిచిన అభ్యర్థులో ఎవరికి మద్దతు ఇవ్వాలనేఅంశంపైన ఇచ్చిన సందేశం.. ఎవరిపైన ఎఫెక్ట్ పడుతుందనే డిస్కషన్ సైతం జరుగుతోంది. నిరుద్యోగ సమస్యలపై పోరాడే సామర్థ్యం ఉన్న వారినే తమ నాయకుడిగా ఎన్నుకోవాలని, కనీసంగాపది మందికి ప్రైవేటు సంస్థల్లోనైనా ఉద్యోగవకాశాలు కల్పించే వారిని





నేతగా ఎన్నుకోవాలన్నారు. నిరుద్యోగుల విషయమై చిత్తశుద్ధితో పోరాడే వారిని, కరోనా కష్టకాలంలో అనాథలైన పిల్లలకు ఉచిత విద్యను అందజేస్తానని చెప్పే వారికి, ఉద్యోగాలు రాక సూసైడ్ చేసుకున్న పిల్లల తల్లిదండ్రులకు పట్టెడన్నెం పెట్టే వారిని, తమ తరఫున శాసనమండలిలో మండల సభ్యుడిగా, 'నాయకుడి'గా ఎన్నుకోవాలని సూచించినట్టు సోషల్ మీడియా వేదికగా 'సబ్బని వెంకట్ అన్న అభిమానులు' పేరిట రిలీజ్ చేసిన పోస్టర్ ద్వారా తెలుస్తోంది. మొత్తంగా పోలింగ్‌కు గంటల వ్యవధి ముందర అభ్యర్థులకు'సబ్బని వెంకట్' పేరు వింటే టెన్షన్ వచ్చేలా చేశారనేచర్చ సైతం రాజకీయ వర్గాల్లో జరుగుతుండడం గమనార్హం. నిరుద్యోగ సమస్యల మీద చిత్తశుద్ధితో పోరాడే వారికి మాత్రమే పట్టభద్రులు, నిరుద్యోగులు మద్దతు తెలపాలనే సందేశం.. గ్రాడ్యుయేట్ల మనోగతమనే అభిప్రాయం సైతం వ్యక్తమవుతోంది. మూస రాజకీయం కాకుండా నిజమైన అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, ఉపాధి వంటి మౌలిక విషయాలపైన దృష్టి సారించాలనే విషయాన్ని సబ్బని వెంకట్ చెప్పకనే చెప్పారని డిస్కషన్ సైతం పొలిటికల్ సర్కిల్స్‌లో జరుగుతోంది. చూడాలి మరి.. ఎమ్మెల్సీ ఎలక్షన్స్‌లో ఏ మేరకు ఆయన మాటల ప్రభావం ఉంటుందో ..వేచి చూద్దాం...

# పెసర పిండితో ఇలా చేస్తే ముఖంపై జిడ్డు, మృతకణాలు మాయం..!

## అదిరి పోయే అందం మీ సొంతం..



మన వంటింట్లో లభించే సహజ సిద్ధమైన పదార్థాలు మన చర్మ సౌందర్యాన్ని పెంచడమే, చర్మం ఎంతో ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. ఇందులో పెసలు మన చర్మ సౌందర్యాన్ని పెంచడంలో చక్కగా పని చేస్తుందని చెబుతున్నారు. చర్మానికి ఇది చేసే మేలు అంతా ఇంతా కాదు. చర్మాన్ని మృదువుగా చేయడంలోనూ, చర్మానికి మెరుపును ఇవ్వడంలోనూ, చక్కటి రంగు తేలేలా చేయడం లోనూ పెసర్లు చక్కగా పని చేస్తాయి. ఇందుకోసం కొద్దిగా పెసరపప్పు తీసుకుని బాగా ఎండబెట్టి పొడిలా చేసుకుని నిలువ చేసుకోవాలి. దీనిని ఫేస్ ప్యాక్ లాగా వేసుకోవాలి అనుకున్నప్పుడల్లా ఆ పెసరపిండిని వినియోగించుకోవచ్చు. రెండు టీ స్పూన్ల పెసరపప్పు పొడిని తీసుకొని అందులో కాస్త పసుపు వేసుకోవాలి. అందులో కావాల్సినంతా మోతాదులో పచ్చిపాలను కలుపుకుంటూ మెత్తటి పేస్ట్ లా తయారు చేసుకోవాలి. ఇపుడు ఆ మిశ్రమాన్ని ఫేస్ ప్యాక్‌లా ముఖానికి అప్లై చేసుకోవాలి. ఆ తర్వాత పదిహేను ఇరవై నిమిషాలకు ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి... ఇలా వారానికి రెండు మూడు సార్లు చేయడం వలన చక్కటి ఫలితాలను పొందగలరు. మూడు టీ స్పూన్ల పెసరపిండి, ఒక టీ స్పూను బియ్యప్పిండి, కొద్దిగా పసుపు వేసి దానికి రోజ్ వాటర్ కలిపి మెత్తని పేస్ట్ లా చేసుకోవాలి. తర్వాత ఆ పేస్ట్ ను ముఖానికి అప్లై చేసుకుంటూ బాగా మసాజ్ చేయాలి. ఇలా చేయడం వలన చర్మ రంధ్రాలోని మురికి, బ్యాక్టీరియా పోయి చర్మం కాంతి వంతంగా కనిపిస్తుంది. చర్మం బరకగా కనిపిస్తుంటే ఇబ్బందిగా ఉంటుంది. అలాంటప్పుడు కప్పు పెసర పిండిలో చెంచా నిమ్మరసం, చెంచా ఆలివ్ నూనె కలిపి ఆ మిశ్రమాన్ని ఒంటికి పట్టించి నలుగులా రుద్దుకోవాలి. ఇలా రోజూ చేస్తుంటే మృతకణాలు తొలగి చర్మం నునుపుగా మారుతుంది.

# టాప్5లోకి దూసుకొచ్చిన విరాట్ కోహ్లీ

## ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ విడుదల



ఐసీసీ తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తిరిగి టాప్-5కి చేరుకున్నాడు. ఒక స్థానం మెరుగుపరుచుకుని ఐదో స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. ఇక బాబర్ అజామ్, శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ, హెన్రిచ్ క్లాసెన్ వరుసగా మొదటి నాలుగు స్థానాల్లో కొనసాగుతున్నారు. యంగ్? క్రికెటర్ శ్రేయస్ అయ్యర్ 9వ ర్యాంకులోనే కొనసాగుతుండగా, కేఎల్ రాహుల్ రెండు స్థానాలు మెరుగై 15వ ర్యాంక్?కు చేరుకున్నారు. మరోవైపు, బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో శ్రీలంక స్టార్? స్పిన్నర్ మహీశ్ తీక్షణ టాప్? పొజిషన్?లో ఉన్నాడు. ఆ తర్వాతి స్థానాల్లో రషీద్ ఖాన్, కుల్‌దీప్ యాదవ్ ఉన్నారు. అయితే గాయం నుంచి కోలుకుని ప్రస్తుత జట్టులో రాణిస్తున్న టీమ్ఇండియా స్టార్ మహ్మద్ సిరాజ్ మాత్రం రెండు స్థానాలకు దిగజారి 12వ ర్యాంకుకు పడిపోగా, షమి ఒక స్థానం మెరుగై 14వ ర్యాంకులో నిలిచాడు.ఇదిలా ఉండగా, ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో టాప్-10లో ఈ సారి ఎటువంటి మార్పులు లేవు. అఫ్గానిస్థాన్ స్టార్ క్రికెటర్? మహ్మద్ నబీ టాప్? పొజిషన్?లో ఉండగా, రవీంద్ర జడేజా 9వ ర్యాంకులో కొనసాగుతున్నారు. న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ మైకేల్ బ్రాస్‌వెల్ ఏకంగా 26 స్థానాలు ఎగబాకి 11వ ర్యాంక్?కు చేరుకున్నాడు. టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సూపర్ సెంచరీతో అదరగొట్టాడు. కొంతకాలంగా తనపై వస్తున్న విమర్శలకు విరాట్ అద్భుత శతకంతో సమాధానమిచ్చాడు. 100 (116 బంతుల్లో) అదరగొట్టాడు. విరాట్?కు వన్డేల్ల ఇది 52వ సెంచరీ కాగా, ఓవరాల్?గా 82వ అంతర్జాతీయ శతకం. ఈ లిస్ట్?లో విరాట్ కంటే ముందు సచిన్ తెందూల్కర్ (100 సెంచరీలు) ఒక్కడే ముందున్నాడు. ఈ మ్యాచ్?లోనే విరాట్ మరో ఘనత సాధించాడు. ఇప్పుడా స్కోరే తన ర్యాంకింగ్స్? మెరుగుపడేందుకు దోహదపడిందని క్రికెట్ విశ్లేషకులు అంటున్నారు.కాగా, ఈ మ్యాచ్?లో టీమ్ఇండియా 6 వికెట్ల తేడాతో నెగ్గింది. ఈ విజయంలో విరాట్ సెంచరీతో కీలక పాత్ర పోషించింది. వన్? డౌన్?లో క్రీజులోకి వచ్చిన విరాట్ మ్యాచ్ పూర్తి చేశాడు. ఈ క్రమంలోనే కెరీర్?లో 52వ సెంచరీ నమోదు చేశాడు. ఓవరాల్?గా విరాట్?కు ఇది 82వ అంతర్జాతీయ శతకం.

## పాకిస్థాన్ జట్టులో కీలక మార్పులు

### ఐదుగురు స్టార్ ఆటగాళ్లను తొలగించే అవకాశం!

ఛాంపియన్స్ ట్రోఫీ ముగిసిన తర్వాత పాకిస్థాన్ జట్టులో కీలక మార్పులు జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. పాకిస్థాన్ జట్టు నుంచి కనీసం ఐదుగురు స్టార్ ఆటగాళ్లను పాక్ క్రికెట్ బోర్డు తొలగించే అవకాశం ఉంది. ఇందులో బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్, నసీమ్ షా వంటి స్టార్ ఆటగాళ్ల పేర్లు కూడా ఉన్నాయని తెలుస్తోంది. 29 ఏళ్ల తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ రూపంలో ఐసీసీ టోర్నమెంట్ ను నిర్వహించే అవకాశం పాకిస్థాన్ కు లభించింది. కానీ ఈ కీలక టోర్నమెంట్ లో ఆతిథ్య పాకిస్థాన్ జట్టే మొదటగా నిష్క్రమించింది. పాకిస్థాన్ న్యూజిలాండ్, భారత్ జట్ల చేతిలో ఘోర పరాజయం పాలైంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ జట్టులోని కొంత మంది ఆటగాళ్లపై ప్రమాద కత్తి వేలాడుతోంది. ఛాంపియన్స్ ట్రోఫీ ముగిసిన తర్వాత ఐదుగురు ఆటగాళ్లను జట్టు నుంచి తొలగించే అవకాశం ఉంది. పాకిస్థాన్ పేలవ ప్రదర్శనకు కెప్టెన్ మహ్మద రిజ్వాన్ బాధ్యత వహించాల్సి ఉంటుంది. బ్యాటింగ్ లో పేలవ ప్రదర్శనను పక్కన పెట్టినప్పటికీ.. ఈ ఆటగాడు తన కెప్టెన్సీలో పాక్ క్రికెట్ అభిమానులకు తీవ్ర నిరాశ కలిగించాడు. ఏ మైదానంలో ఎలాంటి ప్లేయింగ్ 11ను వాడుకోవడంలో కెప్టెన్ గా రిజ్వాన్ విఫలమయ్యాడు. రిజ్వాన్ బ్యాటింగ్ గురించి మాట్లాడుకుంటే.. మొదటి మ్యాచ్ లో న్యూజిలాండ్ పై 3 పరుగులకు, భారత్ పై 46 పరుగులు మాత్రమే చేశాడు. కివీస్ జట్టుపై రిజ్వాన్ స్ట్రైక్ రేట్ 22 కాగా.. భారత్ పై 59గా ఉంది. ఈ క్రమంలో రిజ్వాన్ కెప్టెన్సీతో పాటు స్థానం ప్రమాదంలో ఉన్నాయి. ఇటీవల కాలంలో పాకిస్థాన్ జట్టు పేలవ ప్రదర్శనకు ప్రధాన కారణం బాబర్ ఆజం. ఫార్మాట్ ఏదైనా బాబర్ యాజమాన్యం నమ్మకాన్ని బద్దలు కొట్టాడు. ఛాంపియన్స్ ట్రోఫీ గురించి మాట్లాడితే.. భారత్ పై బాబర్ ఆజం 30 పరుగులు కూడా చేయలేకపోయాడు. న్యూజిలాండ్ తో జరిగిన మ్యాచ్ లో చాలా నెమ్మదిగా ఇన్నింగ్స్ ఆడడంతో పాక్ జట్టు టోర్నీ నుంచి నిష్క్రమించింది. బాబర్ జట్టు కోసం కంటే తన కోసమే ఎక్కువగా ఆడతాడని పలువురు అభిప్రాయపడుతున్నారు.పాకిస్థాన్ జట్టులో ఇప్పుడిప్పుడే చోటు సంపాదించుకుంటున్న మరో ఆటగాడు నసీమ్ షా. ఛాంపియన్స్ ట్రోఫీ మొదటి మ్యాచ్ లో నసీమ్ షా ఒక వికెట్ పడగొట్టాడు. అయితే భారత్ తో జరిగిన మ్యాచ్ లో ఒక్క వికెట్ కూడా తీయలేదు. నసీమ్ బంతులు ఇప్పుడు స్వింగ్ అవ్వడం లేదు. బ్యాటర్లను ఇబ్బంది పెట్టే వేగం కూడా అతని దగ్గర లేదు. అందువల్ల నసీమ్ షా స్థానం కూడా ప్రమాదంలో ఉంది. తయ్యబ్ తాహిర్ కు పాకిస్థాన్ జట్టులో హార్డ్ హిట్టింగ్ బ్యాటర్ గా స్థానం లభించిందియ. కానీ తాహిర్ ను ఔట్ చేయడం ఏ జట్టుకైనా సులభమైన పని. తయ్యబ్ తాహిర్ న్యూజిలాండ్ పై కేవలం ఒక పరుగు మాత్రమే చేశాడు. భారత్ పై కేవలం 4 పరుగులు మాత్రమే చేయగలిగాడు. 8 వన్డేలు ఆడిన తర్వాత తాహిర్ 150 పరుగులు కూడా చేయలేకపోయాడు. అందుకే అతడిపై కచ్చితంగా వేటు పడే అవకాశం ఉంది.

## భవిష్యత్తులో మంచి ప్రదర్శనలు ఇవ్వాలనేదే నా ఉద్దేశ్యం

### భారత పేస్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా

భారత పేస్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా తన అద్భుతమైన ప్రదర్శనకు గాను ఐసీసీ గౌరవాలను అందుకున్నాడు. 2024లో అన్ని ఫార్మాట్లలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన బుమ్రా, "సర్ గార్ఫీల్డ్ సోబర్స్ ట్రోఫీ"తో పాటు ఐసీసీ పురుషుల క్రికెటర్ ఆఫ్ ది ఇయర్, ఐసీసీ టెస్ట్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డులను అందుకున్నాడు. అంతేకాక, అతను ఐసీసీ టెస్ట్, టీ20%×% టీమ్ ఆఫ్ ది ఇయర్‌లో చోటు సంపాదించాడు.పాకిస్థాన్‌తో భారత్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌కు ముందు, బుమ్రా దుబాయ్‌లో తన అవార్డులను స్వీకరించాడు. ఈ సందర్భంగా తన చిన్ననాటి హీరోలు గెలుచుకున్న ఈ అవార్డు తనకూ దక్కడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని చెప్పాడు. "చిన్నప్పుడు ఈ ట్రోఫీని చాలా మంది దిగ్గజ ఆటగాళ్లు గెలుచుకున్నారు. ఇప్పుడు నేనూ అదే గౌరవాన్ని పొందడం చాలా ప్రత్యేకమైన అనుభూతి" అని బుమ్రా వ్యాఖ్యానించాడు.2024లో బుమ్రా అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచాడు. టెస్టుల్లో 71 వికెట్లు తీసి అగ్రస్థానంలో నిలిచాడు. వెస్టిండీస్, %ఖూూ%లో జరిగిన పురుషుల %ు%20 ప్రపంచకప్‌లో కూడా అతని ప్రభావం స్పష్టంగా కనిపించింది. తన అసాధారణ బౌలింగ్‌తో భారత్‌ను 11 ఏళ్ల తర్వాత ఐసీసీ ట్రోఫీ గెలుచుకునేలా చేశాడు. టెస్టుల్లో 14.92 సగటుతో వికెట్లు తీసిన బుమ్రా, బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ, దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, బంగ్లాదేశ్ టూర్‌లలో తన దూకుడు చూపించాడు. %ు%20 ప్రపంచకప్‌లో 4.17 ఎకానమీతో 15 వికెట్లు తీసి భారత జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు."మేము గెలిచిన %ు%20 ప్రపంచకప్ ఎప్పటికీ ప్రత్యేకమే. 2024లో మా టీమ్‌కు అనేక అనుభవాలు ఎదురయ్యాయి. టెస్టులు ఎక్కువగా ఆడాం, కొత్త పరిస్థితులను ఎదుర్కొన్నాం. ఈ ప్రయాణం నాకు చాలా నేర్పింది. భవిష్యత్తులో కూడా మంచి ప్రదర్శనలు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఉన్నాను" అని బుమ్రా చెప్పాడు. ఈ ఏడాది ప్రారంభంలో వెన్నునొప్పి కారణంగా బుమ్రా కొన్ని మ్యాచ్‌లకు దూరమయ్యాడు. అయితే, మహ్మద్ షమీ గాయంతో దూరంగా ఉన్న సమయంలో బుమ్రా భారత్ బౌలింగ్ యూనిట్‌ను ముందుండి నడిపించాడు. షమీ తిరిగి జట్టులోకి వచ్చిన తర్వాత, అతని కమ్‌బ్యాక్‌పై బుమ్రా సంతోషం వ్యక్తం చేశాడు. "అతను చాలా కాలం గాయంతో బాధపడ్డాడు. కానీ ఇప్పుడు తిరిగి వచ్చి మళ్లీ తన బౌలింగ్ నైపుణ్యాన్ని చూపిస్తున్నాడు. అతను జట్టుకు మరింత సహాయపడతాడని ఆశిస్తున్నాను" అని బుమ్రా అభిప్రాయపడ్డాడు.భారత బౌలింగ్ యూనిట్ అద్భుతంగా రాణిస్తోండగా, బుమ్రా ఛాంపియన్స్ ట్రోఫీలో తన జట్టుకు మరింత విజయాలు అందించాలని కోరుకుంటున్నాడు. అతని ప్రదర్శన భారత్ విజయంలో కీలకంగా మారనుందని విశ్లేషకులు భావిస్తున్నారు.




# స్పోర్ట్స్



## కీలక మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌కు ఎదురుదెబ్బ

### గాయంతో మైదానాన్ని వేడిన మార్క్ వుడ్

ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా జరుగుతోన్న కీలక చావురోవో మ్యాచ్ లో ఇంగ్లాండ్ కు ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే ఆ జట్టు ఆటగాడు బ్రైడన్ కార్సె గాయంతో టోర్నీ నుంచి తప్పుకున్న సంగతి తెలిసిందే. తాజాగా మరో పేసర్ కూడా గాయంతో దూరం కానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అఫ్ఘానిస్థాన్ తో జరుగుతోన్న మ్యాచ్ లో ఇంగ్లాండ్ పేసర్ మార్క్ వుడ్ గాయం తగిలి మ్యాచ్ మధ్యలో రెండు సార్లు మైదానాన్ని వీడాడు. అఫ్ఘానిస్థాన్ ఇన్నింగ్ ప్రారంభించిన తర్వాత.. తన నాలుగో ఓవర్లో ఇంగ్లాండ్ పేసర్ మార్క్ వుడ్ మోకాలికి గాయమైంది. దీంతో అతడు కాసేపు మైదానంలో కూర్చుండి పోయాడు. అప్పుడు ఫిజియో వచ్చి తాత్కాలిక చికిత్స అందించగా కాస్త అసౌకర్యంగానే తిరిగి బౌలింగ్ చేశాడు వుడ్. అలా తన ఓవర్ ను పూర్తి చేసుకుని మైదానాన్ని వీడాడు.ఆ తర్వాత అఫ్ఘానిస్థాన్ స్కోర్ 167/4 (కాస్త అటు ఇటుగా) ఉన్న సమయంలో మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టాడు మార్క్ వుడ్. అప్పుడు తన ఎడమ కాలిలో అసౌకర్యంతోనే బౌలింగ్ చేస్తూ ఇబ్బంది పడుతూ కనిపించాడు. ఆ తర్వాత కాసేపటికి మరోసారి మైదానాన్ని వీడాడు. దీంతో అతడు తన 10 ఓవర్ల కోటా పూర్తి చేయడం అనుమానంగానే మారింది. అతడు ఇప్పటివరకు తన 8 ఓవర్ల కోటాలో ఒక్క వికెట్ కూడా తీయకుండా 50 పరుగులు సమర్పించుకున్నాడు. మార్క్ వుడ్ ఐపీఎల్ లో సీఎస్కే, లఖ్ నవూ సూపర్ జెయింట్స్ కు ప్రాతినిధ్యం వహించాడు. కానీ అతడు తరచుగా గాయాల బారిన పడటం వల్ల తక్కువ ఐపీఎల్ మ్యాచులే ఆడాడు. ఐదు మ్యాచుల్లో 16.27 యావరేజ్, 10.91 స్ట్రైక్ రేట్ తో 11 వికెట్లు మాత్రమే తీశాడు. దీంతో అతడిని ఈ సీజన్ ఐపీఎల్ వేలంలో కొనడానికి ఏ ఫ్రాంఛైజీ ఆసక్తి చూపలేదు. దీంతో అతడు అన్ సోల్డ్ గా మిగిలిపోయాడు. కాబట్టి అతడు ఎలాగో ఐపీఎల్ ఆడే అవకాశం లేదు.

## దాయాదుల పోరుతో పైసా వసూల్ అవుతుంది

### హైబ్రీడ్ మోడల్లో ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ

### మాజీ క్రికెటర్, కామేంటేటర్ ఆకాశ్ చోప్రా

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ హైబ్రీడ్ మోడల్లో జరుగుతుండటంతో భారత్ ఆడే మ్యాచ్ లు దుబాయ్ లో జరుగుతున్నాయి. అయితే ఈ విధానం వల్ల భారత్ కు అడ్వాంటేజీ ఉందన్న విదేశీ ప్లేయర్ల విమర్శలపై తాజాగా మాజీ క్రికెటర్ కమ్ కామేంటేటర్ ఆకాశ్ చోప్రా స్పందించాడు. దుబాయ్ లోని ఒక్క వెన్యూలోనే మొత్తం మ్యాచ్ లు ఆడటం వల్ల ఇండియాకు కచ్చితంగా అడ్వాంటేజీ అని, అయితే అందులో కూడా ఒక ప్రాబ్లం ఉందని పేర్కొన్నాడు. ఇక టోర్నీలో ఎనిమిది జట్లు పాల్గొంటుండగా, మిగతా ఏడు జట్లు పాక్ లోని రావాల్పిండి, కరాచీ, లాహోర్ లో మ్యాచ్ లు జరుగుతున్నాయి. దీనికి తోడు పాక్, న్యూజిలాండ్, బంగ్లా జట్లు దుబాయ్ లో మ్యాచ్ ఆడతనున్నాయి. ఇన్ని వేదికల్లో ఆడటం వల్ల ఆ జట్లకు కాస్త ఇబ్బందేనని తెలుస్తోంది. ఏదేమైనప్పటికీ, భద్రతా కారణాలతో పాక్ లో పర్యటించక పోవడం వల్ల ఇండియాకు అడ్వాంటేజీ వచ్చిందని తెలిపాడు. ఇండియా దుబాయలో ఆడుతున్నప్పటికీ, హోమ్ అడ్వాంటేజీ లేదు కదా అని ఆకాశ్ తెలిపాడు. అక్కడి పిచ్ రూపకల్పనలో భారత పాత్ర ఏమీ ఉండబోదని సూచించాడు. దుబాయ్ కూడా పాక్ ఆధీనంలో ఉంటుందని, అక్కడి పిచ్, స్టేడియం అన్ని విషయాలు పాక్ కంట్రోల్లోనే ఉంటాయని పేర్కొన్నాడు. ఇక పదే పదే భారత్, పాక్ మ్యాచ్ లను ఒకే గ్రూపులో ఐసీసీ టోర్నీల్లో ఆడించడం వెనకాల మర్మాన్ని తెలిపాడు. ఈ మ్యాచ్ ల వల్ల కనకవర్షం కురుస్తుందని, అందుకే కచ్చితంగా ఈ రెండుజట్ల మధ్య మ్యాచ్ ఉండేలా ఐసీసీ జాగ్రత్తలు తీసుకుంటుందని వ్యాఖ్యానించాడు. ఫుట్ బాల్ లో బ్రెజిల్ వర్సెస్ అర్జెంటీనా పోరుతో దాయాదుల పోరును పోల్చాడు. అంతర్జాతీయ ఫుట్ బాల్ సమాఖ్య (ఫిఫా) ఏర్పాటు చేసే మ్యాచ్ ల్లో కచ్చితంగా బ్రెజిల్, అర్జెంటీనా మ్యాచ్ లు ఉండేలా షెడ్యూల్ రూపొందిస్తుందని, దాని నుంచి స్ఫూర్తి పొంది ఐసీసీ ఇలా చేస్తుండవచ్చు అని ఆకాశ్ తెలిపాడు. టోర్నీ ఆరంభంలోనే దాయాదుల పోరును ఏర్పాటు చేయడం వల్ల కచ్చితంగా పైసా వసూల్ అవుతుందని తెలిపాడు. ఈ మ్యాచ్ కు ఎంత రేట్ పెట్టినా, టికెట్లు కొనుగోలు చేస్తారని, టీవీల్లోనూ విరగబడి చూస్తారని తెలిపాడు. తాజా మెగాటోర్నీలో కూడా బారత్, పాక్ పోరు విజయవంతమైంది. ఈ మ్యాచ్ ను స్టేడియంలో వేలాది మంది చూడగా, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది వీక్షించారు. అయితే టోర్నీలో భారత్ సెమీస్ కు వెళ్లగా, పాక్ ఇంటిముఖం పట్టింది. దీంతో మరోసారి దాయాదుల పోరును అభిమానులు మిస్సవబోతున్నారు. ఇక మెగాటోర్నీలో తదుపరి లీగ్ మ్యాచ్ ను మార్చి 2న న్యూజిలాండ్ తో ఆడనుంది. ఆ తర్వాత మార్చి 4 నుంచి నాకౌట్ మ్యాచ్ లు ప్రారంభం కానున్నాయి.

# గుజరాత్ పై ఢిల్లీ అలవోక విజయం

## టేబుల్ టాపర్ గా నిలిచిన ఢిల్లీ



డబ్ల్యూపీఎల్ లో ఢిల్లీ క్యాపిటల్స్ జోరు కొనసాగుతోంది. రెండుసార్లు రన్నరప్ ఢిల్లీ.. తాజాగా టేబుల్ టాపర్ గా నిలిచింది. మంగళవారం బెంగళూరులో జరిగిన మ్యాచ్ లో గుజరాత్ జెయింట్స్ పై ఆరు వికెట్లతో సునాయాస విజయం సాధించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 127 పరుగులు చేసింది. జట్టులో భారతి ఫుల్ మాలి (29 బంతుల్లో 40 నాటౌట్, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) ధనధాన్ ఇన్నింగ్స్ తో టాప్ స్కోరర్ గా నిలిచింది. బౌలర్లలో శిఖా పాండే, మారిజానే కాప్, అన్నాబెల్ సదర్లాండ్ లకు తలో రెండు వికెట్లు దక్కాయి.ఛేదనను 15.1ఓవర్లలో నాలుగు వికెట్లకు 131 పరుగులు చేసి విజయం సాధించింది. జెస్ జొనసెన్ ఆల్ రౌండ్ షో (32 బంతుల్లో 61 నాటౌట్, 9 ఫోర్లు, 2 సిక్సర్లు, 1-24)తో అదరగొట్టింది. దీంతో మరో 29 బంతులు ఉండగానే అలవోక విజయాన్ని ఢిల్లీ సొంతం చేసుకుంది. దీంతో మూడు విజయాలతో టేబుల్ టాపర్ గా నిలిచింది. జొనసెన్ కే ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. బుధవారం జరగబోయే మ్యాచ్ లో యూపీతో ముంబై తలపడనుంది. ముందుగా బ్యాటింగ్ ప్రారంభించిన గుజరాత్ .. తొందరగానే పీకల్లతో కష్టాల్లో కూరుకుపోయింది. హర్లీన్ డియోల్ (5), కెప్టెన్ యాష్లీ గార్డెనర్ (3), ఫక్షబ్ లిచ్ ఫిల్డ్ , కశ్వీ గౌతమ్ డకౌట్లుగా వెనుదరిగడంతో ఒక దశలో 60-6తో దయనీయమైన స్థితిఓలో నిలిచింది. మధ్యలో డియేంద్ర డాటిన్ (26) కాస్త పోరాడినా, ఎక్కువ సేపు క్రీజులో నిలవలేకపోయింది. ఈ దశలో భారతి, తనుజా కన్వర్ (16) జట్టును ఆదుకున్నారు. ఏడో వికెట్ కు 51 పరుగులు జోడించడంతో గుజరాత్ గౌరవ ప్రదమైన స్కోరును సాధించింది. అలాగే ఎక్స్ట్రాల రూపంలో మరో 21 పరుగులు కూడా రావడం గుజరాత్ కు ప్లస్ పాయింట్ గా మారింది. మిగతా బౌలర్లలో టిటాస్ సాధుకు ఒక వికెట్ దక్కింది. ఛేజింగ్ లో ఢిల్లీకి ఆరంభంలోనే ఎదురు దెబ్బ తగిలింది. కెప్టెన్ మెగ్ ల్యానింగ్ (3) విఫలమైంది. ఈ దశలో షెఫాలీ వర్మ (27 బంతుల్లో 44, 5 ఫోర్లు, 3 సిక్సర్లు) తో కలిసి జొనసెన్ జట్టును ముందుకు నడిపించింది. వీరిద్దరూ గుజరాత్ బౌలర్లను ఓ ఆటాడుకోవడంతో స్కోరు బోర్డు చెకచెకా కదిలింది. వేగంగా ఆడిన షెఫాలీ ఔటవడంతో రెండో వికెట్ కు నమోదైన 74 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. మధ్యలో మిడిలార్డర్ బ్యాటర్లు జెమీమా రోడ్రిగ్స్ (5), అన్నాబెల్ సదర్లాండ్ (1) త్వరగానే ఔటైనా మారిజాన్ (9 నాటౌట్) తో కలిసి జట్టును విజయ తీరాలకు చేర్చింది. ఈక్రమంలో కేవలం 26 బంతుల్లోనే జొనసెన్ ఫిఫ్టీ పూర్తి చేసింది. మిగతా బౌలర్లలో కశ్వీ గౌతంకి రెండు, గార్డెనర్, తనుజాకు ఒక వికెట్ దక్కింది.

విశ్వజి

# ప్రోటీన్ సప్లిమెంట్లను వాడుతున్నారా?
## హెచ్చరిస్తున్న మెడికల్ రీసెర్చ్






అదనపు చక్కెర సంకలితాలతో వచ్చే ప్రోటీన్ సప్లిమెంట్లు వినియోగించొద్దని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ అండ్ నేషన్ ఇన్‌స్టిట్యూట్‌ఆఫ్ న్యూట్రిషియన్(ఐసీఎంఆర్-ఎన్ఐఎన్) పిలుపునిచ్చింది. వీటివల్ల మూత్రపిండాలకు ఎముకలకు హాని కలుగుతుందని, ఆరోగ్యకరమైన వ్యక్తులకు వీటి అవసరం లేదని పేర్కొంది. ప్రోటీన్ల అవసరాన్ని భర్తీ చేసుకునేలా సమతుల్యమైన ఆహార సరిపోతుందని తెలిపింది. పైగా అందుకోసం కొత్త ఆహార మార్గదర్శకాలను కూడా విడుదల చేసింది. చాలామంది సహజసిద్ధంగా సమతుల్య ఆహారంలో వచ్చే పోషకాలను వదిలిపెట్టే కృత్రిమంగా ప్రోటీన్ పౌడర్లు, ప్రోటీన్ సప్లిమెంట్లను ఆశ్రయిస్తున్నారని డైటీషియన్లు చెబుతున్నారు. నిజానికి ఈ ప్రోటీన్ సప్లిమెంట్‌లన్నీ గుడ్లు, పాలు, పాల విరుగుడు లేదా సోయా, బఠానీలు లేదా బియ్యం వంటి మొక్కల మూలాలతోనే తయారు చేస్తారని అన్నారు. ఈ చక్కెర సంకలితాలతో కూడిన ఈ ప్రోటీన్ సట్లు మూత్రపిండాలు, ఎముకల ఆరోగ్యానికి తీవ్రమైన హానిని కలిగిస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. పప్పుధాన్యాలు, పప్పులు, గింజలు, గుడ్లు, పౌల్ట్రీ, చేపలు మొదలైనవి అన్ని వయసుల వారికి కావాల్సిన ప్రోటీన్లను అందిస్తాయని అన్నారు. అలాగే ఏ రకమైన ప్రోటీన్ పౌడర్లు లేదా సప్లిమెంట్లను ఇవ్వడానికి ముందు ఒక వ్యక్తికి ప్రోటీన్ ఎంత మేర అవసరం అనేది అంచనా వేసి సదరు క్లినిక్ లేదా న్యూటీషియన్ ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. మంచి నాణ్యమైన ప్రోటీన్ పొందడానికి 3:1 నిష్పత్తిలో పప్పులతో కూడిన తృణధాన్యాల కలయిక శరీరానికి అవసరమైన అమైనో ఆమ్లాలు అందజేస్తాయని అన్నారు. ఆహారం ద్వారా తీసుకునే ప్రోటీన్ కండరాల నష్టాన్ని నివారిస్తుందని అన్నారు. అలాగే వినియోగించిన ప్రోటీన్‌ను సమర్థవంతంగా వినియోగించుకునేలా తగిన శారీరక శ్రమ కూడా ఉండాలని డైటీషియన్లు సూచించారు. సమతుల్య ఆహారం శరీర పనితీరుకు అవసరమైన 20 ముఖ్యమైన అమైనో ఆమ్లాల అవసరాన్ని తీరుస్తుందని చెప్పారు. ఇక మన శరీరం సంశ్లేషణ చేయలేని ఈ అమైనో ఆమ్లాలలో కొన్నింటిని పొందడానికి, కార్బోహైడ్రేట్లు, కొవ్వులు ప్రోటీన్ వంటి విభిన్న ఆహార పదార్థాలను తీసుకోవడం చాలా ముఖ్యం అని ఐసీఎంఆర్-ఎన్ఐఎన్ పేర్కొంది. సాధారణ ఆరోగ్యవంతమైన వ్యక్తులకు ప్రోటీన్ సప్లిమెంట్లను సిఫార్సు చెయ్యకూడదని పేర్కొంది. తీవ్ర అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరిన రోగుల స్థితిని అనుసరించి వైద్య నిపుణులు ప్రోటీన్ సప్లిమెంట్లను సిఫార్సు చేయాలని న్యూట్రిషియన్లు చెబుతున్నారు.



# నాన్‌స్టిక్ పాత్రలు వినియోగిస్తున్నారా?
## ఐసీఎంఆర్ స్ట్రాంగ్ వార్నింగ్!

ఇటీవల చాలామంది నాన్‌స్టిక్ పాత్రలను ఎక్కువగా వినియోగిస్తున్నారు. వీటిల్లో అయితే డీప్ ఫ్రైలు చేస్తే ఆయిల్ ఎక్కుపట్టదు. అదీగాక గమ్మున అడుగంటదు, ఈజీగా వంట అయిపోతుందని మహిళలు ఈ పాత్రలకే ప్రాముఖ్యత ఇస్తుంటారు. ఐతే వీటిని అస్సలు ఉపయోగించొద్దని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్(ఐసీఎంఆర్) గట్టిగా హెచ్చరిస్తోంది. వీటి వినియోగం వల్ల ఆరోగ్యానికి చాలా ప్రమాదమని తెలిపింది. పైగా ఎలాంటి పాత్రలు వాడితే మంచిదో కూడా సూచనలు ఇచ్చిందో అవేంటో సవివరంగా తెలుసుకుందామా!.ఎందుకు మంచిది కాదంటే.. నాన్‌స్టిక్ వంటపాత్రలపై చిన్న గీత పడినా దాని మీద ఉన్న టెఫ్లాన్ పైపూత (కోటింగ్)లో నుంచి విష వాయువులు, హానికారక రసాయనాలు వెలువడి ఆహారంలో కలుస్తాయని ఐసీఎంఆర్ తెలిపింది. ఒక్క గీత నుంచి కనీసం 9,100 మైక్రోప్లాస్టిక్ రేణువులు విడుదలవుతాయని పేర్కొంది. గీతలు పడిన నాన్‌స్టిక్ వంటపాత్రలను 170 డిగ్రీల సెల్సియస్ కన్నా అధిక ఉష్ణోగ్రత వద్ద వంట చేసినప్పుడు ఈ ప్రమాదం ఉందని తెలిపింది. కడిగేటప్పుడు నాన్‌స్టిక్ పాత్రలపై బోలెడన్ని గీతలు పడుతుంటాయి. ఈ లెక్కన వీటి నుంచి కొన్ని లక్షల మైక్రోప్లాస్టిక్స్ విడుదలయ్యే ప్రమాదం ఉంది. అవి తెలియకుండానే మనం తినే ఆహారంలో కలిసిపోతాయని పేర్కొంది. అందువల్ల వీటిని వినియోగించటం ఆరోగ్యానికి చాలా ప్రమాదమని వెల్లడించింది. వచ్చే అనారోగ్య సమస్యలు.. హార్మోన్లలో అసమతుల్యత, క్యాన్సర్, సంతానోత్పత్తి సమస్యలు వంటివి తలెత్తవచ్చని ఐసీఎంఆర్ పేర్కొంది. నాన్ స్టిక్ వంటపాత్రల బదులు మట్టిపాత్రల్లో వండుకోవటం అత్యంత సురక్షితమని తెలిపింది. మరో ప్రత్యామ్నాయంగా గ్రానైట్ పాత్రలను కూడా సూచించింది. అయితే వాటిపై ఎటువంటి రసాయన పూతలు ఉండవద్దని పేర్కొంది. అలాగే ఫుడ్ గ్రేడ్ స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు కూడా మంచివేనని తెలిపింది. ఈ మేరక సీఎంఆర్ భారతీయులకు ఆహార మార్గదర్శకాలు అనే పేరుతో ఈ సూచనలను ఇటీవలే విడుదల చేసింది.

# యవ్వనాన్ని కాపాడే హెర్బల్ టీ.. రోజూ తాగితే!




ఉసిరి, భారతీయ గూస్‌బెర్రీ అని కూడా పిలుస్తారు, ఇది భారతదేశంలో, మధ్యప్రాచ్య దేశాలలో పెరిగే ఒక చిన్న గుండ్రటి పండు. ఇది శతాబ్దాలుగా సాంప్రదాయ ఆయుర్వేద వైద్యంలో ఉపయోగించబడుతోంది. ఉసిరిలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఉసిరి టీని ఉసిరి కాయలు, ఎండిన ఉసిరి పొడి లేదా ఉసిరి రసం నుండి తయారు చేయవచ్చు. ఇది వేడి లేదా చల్లగా త్రాగవచ్చు . దీనిలో తేనె లేదా నిమ్మరసం వంటి ఇతర పదార్థాలను కూడా జోడించవచ్చు. రోగనిరోధక శక్తిని పెంచుతుంది : ఉసిరి టీలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది రోగనిరోధక వ్యవస్థకు చాలా ముఖ్యమైన పోషకం. విటమిన్ సి తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచడానికి సహాయపడుతుంది. వ్యాధులతో పోరాడటానికి సహాయపడతాయి. ఇది యాంటీఆక్సిడెంట్‌గా కూడా పనిచేస్తుంది, ఇది కణాలను ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి రక్షించడంలో సహాయపడుతుంది. ఉసిరి టీని క్రమం తప్పకుండా తాగడం వల్ల జలుబు, ఫ్లూ , ఇతర సంక్రమణల నుండి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడుతుంది. ఉసిరి టీ జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడే ఫైబర్ యొక్క మంచి మూలం. ఫైబర్ మలాన్ని పెద్దదిగా చేయడానికి సహాయపడుతుంది. మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. ఉసిరి టీ జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని కూడా ప్రేరేపిస్తుంది, ఇది ఆహారాన్ని విచ్ఛిన్నం చేయడంలో , పోషకాలను గ్రహించడంలో సహాయపడుతుంది. ఇది కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. బరువు నిర్వహణకు సహాయపడుతుంది: ఉసిరి టీ బరువు నిర్వహణకు సహాయపడే తక్కువ కేలరీల పానీయం. ఇది ఫైబర్ యొక్క మంచి మూలం, ఇది మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచడంలో , తక్కువ తినడంలో సహాయపడుతుంది. ఉసిరి టీ జీవక్రియను పెంచడానికి , కొవ్వును కరిగించడానికి సహాయపడే సమ్మేళనాలను కూడా కలిగి ఉంది. ఉసిరి టీని మీ బరువు తగ్గించే ఆహారంలో చేర్చడం వల్ల మీరు ఆరోగ్యకరమైన బరువును సాధించడంలో సహాయపడుతుంది. చర్మం , జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: ఉసిరి టీలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి, ఇవి చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి కణాలను రక్షించడంలో సహాయపడతాయి. ఉసిరి టీ కొల్లాజెన్ ఉత్పత్తిని కూడా పెంచుతుంది, ఇది చర్మాన్ని యవ్వనంగా , స్థితిస్థాపకంగా ఉంచడంలో సహాయపడే ప్రోటీన్. ఉసిరి టీని క్రమం తప్పకుండా తాగడం వల్ల మీ చర్మం మెరుస్తూ , జుట్టు ఆరోగ్యంగా మరియు బలంగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది: ఉసిరి టీ రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడే సమ్మేళనాలను కలిగి ఉంది. ఈ సమ్మేళనాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో సహాయపడతాయి, ఇది శరీరం ఇన్సులిన్‌ను మరింత ప్రభావవంతంగా ఉపయోగించడంలో సహాయపడుతుంది. ఇన్సులిన్ అనేది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించే హార్మోన్. ఉసిరి టీని క్రమం తప్పకుండా తాగడం వల్ల మధుమేహం ఉన్నవారిలో రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. అయితే, మీరు మధుమేహం కోసం మందులు తీసుకుంటుంటే, ఉసిరి టీని త్రాగే ముందు మీ వైద్యుడితో మాట్లాడటం ముఖ్యం. ఉసిరి టీ అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే ఆరోగ్యకరమైన, రుచికరమైన పానీయం. దీన్ని మీ రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల మీ ఆరోగ్యం, శ్రేయస్సును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అయితే, ఏదైనా కొత్త హెర్బల్ టీని మీ ఆహారంలో చేర్చే ముందు, ముఖ్యంగా మీకు ఏవైనా ఆరోగ్య పరిస్థితులు ఉంటే, మీ వైద్యుడితో మాట్లాడటం ముఖ్యం.


మార్కెట్

# ఎట్టకేలకు లాభాల్లోకి సూచీలు
## సెన్సెక్స్ 148 పాయింట్లు వృద్ధి

ముంబై .: దేశీయ స్టాక్ మార్కెట్లు ఎట్టకేలకు లాభాల్లోకి మళ్లాయి. వరుసగా ఐదు రోజులుగా పతనమైన సూచీలకు ఫైనాన్షియల్, ఎఫ్ఎంసీజీ షేర్ల నుంచి లభించిన మద్దతుతో తిరిగి కోలుకున్నాయి. ఇంట్రాడేలో 300 పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 147.71 పాయింట్ల లాభంతో 74,602 వద్ద నిలిచింది. మరో సూచీ నిఫ్టీ మాత్రం వరుసగా ఆరోరోజూ నష్టపోయింది. 5.80 పాయింట్లు కోల్పోయి 22,547.55 వద్దకు జారుకున్నది. ఫార్మా, మెటల్, ఐటీ రంగ షేర్లు తీవ్ర ఒత్తిడికి గురికావడంతో సూచీ తగ్గుముఖం పట్టింది. మార్కెట్లో మహీంద్రా అండ్ మహీంద్రా 2.61 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. భారతీ ఎయిర్‌టెల్ 2.55 శాతం బలపడింది. దీంతోపాటు జొమాటో, నెస్లె, బజాజ్ ఫిన్‌సర్వ్, మారుతి, టైటాన్ షేర్లు లాభాల్లో ముగిశాయి. కానీ, సన్ ఫార్మా, పవర్ గ్రిడ్, టీసీఎస్, టెక్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, టాటా మోటర్స్ షేర్లు నష్టపోయాయి. గత ఐదు సెషన్లలో సెన్సెక్స్ 1,542.45 పాయింట్లు లేదా 2 శాతం మేర నష్టపోయిన విషయం తెలిసిందే.



# ప్రైవేటుకు ఎయిర్‌పోర్టులు?..
## వచ్చే ఏడాది మార్చినాటికి అమ్మేయనున్న కేంద్రం!



న్యూఢిల్లీ : విమానాశ్రయాల ప్రైవేటీకరణను మోదీ సర్కారు మళ్లీ మొదలుపెట్టింది. ప్రభుత్వ ఆస్తుల నగదీకరణ నుంచి పెద్ద ఎత్తున ఆదాయాన్ని పొందాలన్న లక్ష్యం పెట్టుకున్న కేంద్రం.. ఏకంగా వచ్చే ఏడాది మార్చికల్లా దేశంలోని 13 ఎయిర్‌పోర్టులను ప్రైవేట్‌పరం చేయాలని చూస్తున్నట్టు తెలుస్తున్నది. ఇప్పటికే పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఈ అంశాన్ని ఇంటర్-మినిస్టీరియల్ కన్సల్టేషన్‌లో ప్రస్తావనకు తీసుకొచ్చినట్టు కూడా చెప్తున్నారు. ఇదీ సంగతి.. జాతీయ నగదీకరణ ప్రణాళిక కింద 2022 నుంచి 2025 వరకు మొత్తం దేశవ్యాప్తంగా 25 ఎయిర్‌పోర్టులను ప్రైవేట్‌పరం చేయాలని కేంద్రం నిర్ణయించుకున్నది. వీటిలో భువనేశ్వర్, వారణాసి, అమృత్‌సర్, తిరుచ్చి, ఇండోర్, రాయ్‌పూర్, కాలీకట్, కోయంబత్తూర్, నాగ్‌పూర్, పాట్నా, మధురై, సూరత్, జోధ్‌పూర్, రాంచీ, చెన్నై, విజయవాడ, రాజమండ్రి, వడోదర, భోపాల్, తిరుపతి, హుబ్లీ, ఇంపాల్, అగర్తల, డెహ్రాడూన్, ఉదయ్‌పూర్ ఉన్నాయి. ఈ క్రమంలోనే ముందుగా ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బోర్డు (ఏఏఐ) 13 ఎయిర్‌పోర్టులను గుర్తించింది. దీంతో వీటి ప్రైవేటీకరణకు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ కేబినెట్ అనుమతికి సిద్ధమైంది. అయితే మధ్యప్రదేశ్ ప్రభుత్వం.. రాయ్‌పూర్, ఇండోర్ విమానాశ్రయాల ప్రైవేటీకరణకు అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో సదరు జాబితా 11 ఎయిర్‌పోర్టులకు తగ్గింది. ఈలోగా గత ఏడాది లోక్‌సభ ఎన్నికలు రావడంతో ప్రైవేటీకరణకు బ్రేక్ పడింది. కానీ మూడోసారీ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వమే కొలువుదీరడంతో ఇప్పుడిక మళ్లీ విమానాశ్రయాల ప్రైవేటీకరణపై సర్కారు పెద్దలు దృష్టి సారించారు. విమర్శలు వస్తున్నా.. ఎయిర్‌పోర్టుల ప్రైవేటీకరణపై రాష్ట్రాల నుంచి గట్టిగానే విమర్శలు వస్తున్నాయి. లాభాల్లో ఉన్న విమానాశ్రయాలు ఈ దెబ్బతో నష్టాల్లోకి జారుకుంటాయని, ప్రైవేట్ రంగంలో కొన్ని బడా కార్పొరేట్ సంస్థల గుత్తాధిపత్యంలోకి దేశీయ విమానయాన పరిశ్రమ వెళ్లిపోతుందన్న వాదనలూ వినిపిస్తున్నాయి. ప్యాసింజర్లపై అనవసరపు చార్జీలు వచ్చిపడతాయని, పారదర్శకత లోపిస్తుందని అంటున్నారు. ముఖ్యంగా అదానీ గ్రూప్ కోసమే ఈ ప్రైవేటీకరణ తంతు అన్న ఆరోపణలూ వస్తున్నాయి. ఇక ఇప్పటికే వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను ఈ నెల 1న పార్లమెంట్‌లో ప్రకటించిన బడ్జెట్‌లో.. రాబోయే ఐదేండ్లలో ప్రభుత్వ ఆస్తులను అమ్మి రూ.10 లక్షల కోట్లను ఖజానాకు తరలించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎయిర్‌పోర్టుల ప్రైవేటీకరణ తిరిగి పట్టాలెక్కుతున్నది. ఇదిలావుంటే ప్రైవేటీకరణ ప్రక్రియలో భాగంగా తొలిసారి 6 పెద్ద ఎయిర్ పోర్టులతో 7 చిన్న ఎయిర్‌పోర్టులను కలిపేయాలని భావిస్తున్నారు. వారణాసితో ఖుషీనగర్-గయా, అమృత్‌సర్‌తో కంగ్రా, భువనేశ్వర్‌తో తిరుపతి, రాయ్‌పూర్‌తో ఔరంగాబాద్, ఇండోర్‌తో జబల్‌పూర్, తిరుచిరాపల్లితో హుబ్లీ క్లబ్ చేయాలని చూస్తున్నారు.

# ఈ వృద్ధితో ఉద్యోగాలు పుట్టవ్
## దేశ జీడీపీ ఇంకా పెరిగితేనే కొత్త కొలువులు
## ఆర్బీఐ మాజీ గవర్నర్ రాజన్

న్యూఢిల్లీ : ఇటీవలికాలంలో బలహీనపడ్డ భారత ఆర్థిక వ్యవస్థ తిరిగి పుంజుకునే అవకాశాలు కనిపిస్తున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అన్నారు. ఇప్పటికే అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు ఆర్బీఐ, ఇంకోవైపు ఆయా రేటింగ్ ఏజెన్సీలు కూడా ఇదే అంచనాల్ని వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఈసారి జీడీపీ వృద్ధిరేటు అంచనాలను కూడా పెంచుతున్నాయి. అయితే ఈ అంచనాలు ఏమంత గొప్పగా లేవని రాజన్ పెదవి విరిచారు. ప్రస్తుతం చికాగో యూనివర్సిటీ బూత్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న రాజన్.. తాజాగా ఓ బ్లూంబర్గ్ టెలివిజన్ ప్రతినిధికి ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగానే మాట్లాడుతూ.. దేశ జీడీపీ గాడినపడుతున్నదని ఆనందించాల్సిన అవసరం లేదని, ఇప్పుడున్న వృద్ధి అంచనాలు.. కొత్తగా జాబ్ మార్కెట్‌లోకి రాబోయే వాళ్లకు సరిపడా ఉద్యోగాలను సృష్టించలేవని తేల్చిచెప్పారు.



# పారదర్శక పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

**ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్**

**అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా చర్యలు**

**112 పోలింగ్ స్టేషన్లలోనూ వెబ్‌క్యాస్టింగ్‌కు ఏర్పాట్లు**

**అన్ని పోలింగ్ స్టేషన్లకూ మైక్రో అబ్జర్వర్ల నియామకం**

**ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



విజయవాడ : కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంత, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలను తావులేకుండా, పారదర్శకంగా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గరంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ లక్ష్మీశ సందర్శించి, ప్రక్రియను పరిశీలించారు. చెక్ లిస్ట్ ప్రకారం సామగ్రి అందుతోందో.. లేదో చూశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 112 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర ప్రిసైడింగ్ అధికారులకు విజయవాడ, తిరువూరు, నందిగామలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇతర పోలింగ్ మెటీరియల్‌ను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పోలింగ్ మెటీరియల్‌కు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది లేదని.. 18 రూట్లలో సిబ్బందిని, మెటీరియల్‌ను తరలించేందుకు వాహనాలు, భద్రతా సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. 78,063 మంది ఓటర్లు ఉన్నారని.. ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేశామని.. పోలీసు శాఖ ఆధ్వర్యంలో 450 మంది పోలీసు సిబ్బందితో పాటు తక్షణ స్పందన బృందాలు అందుబాటులో ఉంటాయన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతోనూ ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి, సందేహాలను నివృత్తి చేసినట్లు తెలిపారు. అన్ని పోలింగ్ స్టేషన్లలో వెబ్‌క్యాస్టింగ్‌తో పాటు మైక్రో అబ్జర్వర్లు ఉంటారని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు. పోలింగ్ స్టేషన్లలోని పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ సజావుగా పోలింగ్ జరిగేలా చూడటం జరుగుతుందన్నారు. ఈవీఎం కాకుండా బ్యాలెట్ పేపర్‌తో ఎన్నిక జరగనున్నందున సిబ్బందికి రెండుదశల్లో పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ల నిర్వహణపై సమగ్ర శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. పోలింగ్ పూర్తయిన అనంతరం పటిష్ట భద్రతతో బ్యాలెట్ బాక్సులను స్టాం÷-రగ్ రూమ్‌లకు చేర్చడం జరుగుతుందని తెలిపారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, ఎన్నికల ప్రవర్తనా నియమావళి మేరకు జిల్లాలో ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు మీడియా కీలక భాగస్వామ్యం అందిస్తోందని.. ఇదేవిధంగా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ఓటర్లు, అధికారులు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# రెండోరోజూ ముగిసిన వంశీ విచారణ

**మైనింగ్ తవ్వకాలప తెలియదని సమాధానం**

**సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపులపై ఆరా**

విజయవాడ : మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ రెండో రోజు విచారణ ముగిసింది. పోలీసులువంశీని 20 ప్రశ్నలు పైగా సంధించారు. నిన్నటి లాగే పోలీసులు అడిగిన కొన్ని ప్రశ్నలకు నాకు తెలియదు, సంబంధం లేదు అంటూ వంశీ సమాధానం చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలో మైనింగ్ అక్రమా తవ్వకాలు జరిపారా అని వంశీని పోలీసులు ప్రశ్నించినట్టు సమాచారం. మైనింగ్‌కి తనకు ఎలాంటి సంబంధం లేదని.. కావాలనే తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని సమాధానం ఇచ్చినట్టు సమాచారం. మంగళవారం పోలీసులు అడిగిన ప్రశ్నలకు వంశీ సరైన సమాధానం చెప్పలేదు. దీంతో.. ఈ రోజు టెక్నికల్ ఎవిడెన్సులు చూపించి అధికారులుప్రశ్నలు అడిగి సమాధానం రాబట్టే ప్రయత్నం చేశారు. సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపులు వెనుక ఎవరెవరూ ఉన్నారు అనే కోణంలో పోలీసులు ప్రశ్నలు సంధించారు. సత్యవర్ధన్‌ను హైదరాబాద్ నుంచి విశాఖకు తీసుకుని వెళ్ళినప్పుడు ఎవరెవరు ఉన్నారని పోలీసులు ప్రశ్నించారు. అనంతరం.. వైద్య పరీక్షలు నిమిత్తం కృష్ణలంక పోలీసు స్టేషన్ నుంచి జీజీహెచ్‌కు తరలించారు. వల్లభనేని వంశీని కిడ్నాప్, బెదిరింపుల కేసులో అరెస్ట్ చేసిన విషయం విదితమే.. కాగా, వల్లభనేని వంశీ రిమాండ్‌ను మార్చి 11వ తేదీ వరకు పొడిగించింది కోర్టు.. వంశీ సహా నిందితుల రిమాండ్ పొడిగించారు. ఈ క్రమంలో.. వంశీతో పాటు మరో ఇద్దరిని పోలీసులు మూడు రోజులు కస్టడీలోకి తీసుకున్నారు. అతనిపై మరో రెండు కేసులు నమోదు చేశారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో రైతులకు ప్రభుత్వం అందించిన పరిహారం అందించకుండా 128 మంది రైతులను మోసం చేయడంపై కేసు నమోదు చేశారు. అలాగే తెలప్రోలుకు చెందిన శ్రీధర్ రెడ్డి వివాదం సెటిల్మెంట్‌లో పొలం రిజిస్ట్రేషన్ చేయిస్తానంటు భూమిని కబ్జా చేసినందుకు వంశీ ఆయన అనుచరులుపై మరో కేసు నమోదు అయింది. సీట్ ఏర్పాటు తరువాత నిన్న ఒక్క రోజే గన్నవరం నియోజకవర్గంలో వంశీ ఆయన అనుచరులుపై మొత్తం మూడు కేసులు నమోదు నమోదయ్యాయి. వంశీపై నమోదైన కేసుల అన్ని సీట్‌కు ఇవ్వాలని పోలీస్ ఉన్నతాధికారులు నిర్ణయించారు. మరోవైపు వంశీ మూడు రోజుల కస్టడీని రద్దు చేయాలని కోరుతూ కోర్టులో మంగళవారం మెమో దాఖలైంది. నిందితుల తరపు న్యాయవాది తానికొండ చిరంజీవి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ న్యాయస్థానంలో ఆ మెమో దాఖలు చేశారు. కోర్టు ఆదేశాల ప్రకారం నిందితులను విచారించే ప్రదేశం ముందుగా వారి తరపున న్యాయవాదులకు తెలియజేయాలని, విచారణ సమయంలో మూడు నుంచి నాలుగుసార్లు నిందితులతో న్యాయవాదులు మాట్లాడుకునే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ విషయాలను దర్యాప్తు అధికారులు తమకు తెలియజేయలేదని, అందువల్ల పోలీసు కస్టడీని రద్దు చేయాలని కోరారు. కాగా పోలీసుల విచారణ సమయంలో ఆహారం ముట్టుకోవడానికి వంశీ ఇష్టపడలేదని తెలిసింది. వంశీని విచారిస్తున్న ఏసీపీ దామోదర్ మధ్యాహ్న సమయంలో భోజనం చేయమని అడిగారు. తాను భోజనం చేయనని వంశీ సమాధానం ఇచ్చారు. తాగడానికి నీళ్లు మాత్రం ఇవ్వమని కోరారు. మిగిలిన ఇద్దరు నిందితులు భోజనాలు చేశారు.

# శ్రీకాళహస్తికి పోటెత్తిన భక్తులు

**స్వామికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి ఆనం**

**హాజరైన స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి**

తిరుపతి : శ్రీకాళహస్తి ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శివరాత్రి పర్వదినం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. క్యూలైన్లలో భారీగా భక్తులు బార్లు తీరారు. .బుధవారం తెల్లవారుజాము ఒంటిగంట నుంచే ఆలయ అధికారులు భక్తులకు దర్శనాన్ని కల్పిస్తున్నారు. మహా శివరాత్రి సందర్భంగా ఆలయంలో అన్ని రకాల ఆర్జిత సేవలను అధికారులు రద్దు చేశారు. మహా లఘు దర్శనానికి మాత్రమే పరిమితం చేశారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, శ్రీకాళహస్తి శాసన సభ్యుడు బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. శ్రీకాళహస్తి ఆలయానికి చేరుకున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి తొలుత దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఆలయ ఈవో బాపిరెడ్డి, దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి స్థానిక శాసన సభ్యుడు బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి స్వామివారికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించి.. స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. స్వామివారి దర్శనార్థం రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుందని తెలిపారు. భక్తుల మనోభావాలను కాపాడటానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. రాత్రి ఒంటిగంటకు మహా లింగోద్భవం జరుగుతుంది. సామాన్య దర్శనంతో పాటు రూ. 200, 500 రూపాయల ప్రత్యేక దర్శనాలను అధికారులు ఏర్పాటు చేశారు. స్వామివారి దర్శనం కోసం రెండు గంటల సమయం పడుతోంది. మహాశివరాత్రి నేపథ్యంలో 13 రోజులపాటు ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతున్న విషయం తెలిసిందే. బ్రహ్మోత్సవాల కారణంగా శ్రీకాళహస్తి విద్యుత్ కాంతులతో దేదీప్యమానంగా విరాజిల్లుతోంది. శ్రీకాళహస్తి ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎక్కడా విమర్శలకు తావు లేకుండా శ్రీకాళహస్తి ఆలయంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు. భగవంతుని దృష్టిలో అందరూ సమానులేనని, సామాన్య భక్తులను దృష్టిలో పెట్టుకొని కొత్త మార్పులు చేశామన్నారు. గతంలో మాదిరి రాజకీయ స్వార్థంతో కాకుండా భక్తులందరికీ ఒకే రకమైన దర్శన భాగ్యం కల్పిస్తున్నా మన్నారు. ఇకపై ప్రతి ఏటా ఇలాంటి పద్ధతినే శ్రీకాళహస్తి ఆలయంలో కొనసాగిస్తామని స్పష్టం చేశారు. గతంలో వైసీపీ ఎమ్మెల్యే లాగా ఆలయంలో తిష్ట వేసుకొని అయిన వారికి దగ్గరుండి దర్శనాన్ని కల్పించే పద్ధతికి తాను స్వస్తి పలకడమే మార్పుకు కారణమని చెప్పారు. ఈ ఏడాది ఆలయంలో కొనసాగుతున్న మహాశివరాత్రి దర్శనాలపై భక్తులందరూ చాలా సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. శివనామస్మరణతో మారుమోగిపోతోంది. భక్తులు బుధవారం తెల్లవారుజాము నుంచే బారులు తీరారు.

# నేడు మూడు ఎమ్మెల్సీలకు ఎన్నిక

**భారీగా ఏర్పట్లు చేసిన ఇసి అధికారులు**

అమరావతి : రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు గురువారం జరుగనున్న ఎన్నికకు ఏర్పట్లు పూర్తి చేశారు. అధికారులు బ్యాలెట్ పత్రలతో తమ ప్రాంతాలకు తరలి వెళ్లారు. ఇందుకోసం ఎన్నికల సంఘం భారీగా ఏర్పాట్లు చేసింది. ప్రధాన పక్షాల అభ్యర్థుల మధ్య పోటీ హోరాహోరీగా ఉంది. ఉమ్మడి గుంటూరు-కృష్ణా, తూర్పు-పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రులు, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ గురువారం జరగనుంది. గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రచారం జరగడంతో ప్రాధాన్యం నెలకొంది. మంగళవారం సాయంత్రంతో ప్రచారం ముగిసింది. ఈ ఎన్నికల్లో అధికార కూటమి తరపున రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు తెదేపా అభ్యర్థులు బరిలో ఉన్నారు. వారికి రెండుచోట్లా పీడీఎఫ్ నుంచి గట్టిపోటీ ఎదురవుతోంది. ఈ రెండు స్థానాల్ని దక్కించు కునేందుకు కూటమి పార్టీలు సర్వశక్తులూ ఒడ్డి ప్రచారం చేశాయి. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల్లో ముగ్గురు ప్రధాన అభ్యర్థుల మధ్య పోటీ నువ్వా నేనా అన్నట్టుగా ఉంది. అక్కడ ఏపీటీఎఫ్ అభ్యర్థికి అధికార కూటమిలోని తెదేపా, జనసేన పార్టీలు మద్దతు ప్రకటించాయి. కొందరు భాజపా నాయకులు మాత్రం పీఆర్‌టీయూ అభ్యర్థికి మద్దతిస్తున్నారు. వైకాపా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంది. ఉమ్మడి గుంటూరు-కృష్ణా పట్టభద్రుల నియోజకవర్గం, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి ప్రస్తుత ఎమ్మెల్సీలు కేఎస్ లక్ష్మణరావు, పాకలపాటి రఘువర్మ మరోసారి అదృష్టాన్ని పరీక్షించు కుంటున్నారు. ఉమ్మడి తూర్పు-పశ్చిమగోదావరి పట్టభద్రుల స్థానానికి అత్యధికంగా 35 మంది, కృష్ణా-గుంటూరు స్థానానికి 25 మంది, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ స్థానానికి పదిమంది పోటీలో ఉన్నారు. ఉత్తరాంధ్రలో నువ్వానేనా అన్నట్లుగా పోటీ ఉంది. ఇక్కడ ప్రస్తుత ముగ్గురి మధ్య పోటీ నువ్వా నేనా అన్నట్టుగా ఉంది. రఘువర్మ తరపున ఉత్తరాంధ్రలోని కొన్ని ఉపాధ్యాయ సంఘాలతో పాటు, తెదేపా, జనసేన పార్టీల మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్యనేతలు పనిచేస్తున్నారు. బరిలోంచి వైదొలగిన సుంకరి శ్రీనివాసరావు కూడా రఘువర్మకు మద్దతుగా నిలిచారు. పీఆర్‌టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడిని ఆరెస్సెస్‌తో సంబంధం ఉన్న ఒక ఉపాధ్యాయ సంఘం బలపర్చడంతో మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ సహా మరికొందరు భాజపా నేతలు ఆయనకు మద్దతిస్తున్నారు. విజయనగరం జిల్లాలో ఈ ఇద్దరు అభ్యర్థుల వర్గీయులు మొదటి ప్రాధాన్యత ఓటు ఒకరికి, రెండో ప్రాధన్యతా ఓటు మరొకరికి పరస్పరం వేసుకునేలా ఒప్పందం కుదుర్చుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. శ్రీకాకుళం జిల్లాలో యూటీఎఫ్ బలంగా ఉంది. గత ఎన్నికల్లో రఘువర్మకు యూటీఎఫ్ మద్దతివ్వగా, ఈసారి యూటీఎఫ్ నుంచే అభ్యర్థి బరిలోకి దిగడంతో ఆయన విజయావకాశాలపై కొంత ప్రభావం పడుతుందని భావిస్తున్నారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి, పీడీఎఫ్ అభ్యర్థుల మధ్య పోటీ రసవత్తరంగా మారింది. అధికార కూటమి తరపున బరిలో నిలిచిన తెదేపా నేత పేరాబత్తుల రాజశేఖరం విజయానికి ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన తెదేపా, జనసేన, భాజపా నాయకులు గట్టిగా పనిచేస్తున్నారు. పీడీఎఫ్ అభ్యర్థి డీవీ రాఘవుల్ని గెలిపించేందుకు సీపీఎంతో పాటు, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు కృషిచేస్తున్నాయి. గత ఎన్నికల్లోలా భారీ ప్రచారాలు, విందులు వినోదాల హడావుడి ఈసారి లేదు. చాపకింద నీరులా అభ్యర్థులు ప్రచారం కొనసాగించారు. ధనప్రభావం కొంచెం ఎక్కువే ఉంది. కృష్ణా-గుంటూరు స్థానంలో హోరాహోరీ పోటీ ఉంది. ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం ఎన్నిక ఆసక్తికరంగా మారింది. బరిలో 25మంది ఉన్నా ప్రధానంగా కూటమి అభ్యర్థి, తెదేపా సీనియర్ నేత, మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, పీడీఎఫ్ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మధ్యే ఉంది. ఎన్నికల ప్రకటన వెలువడక ముందే ఆలపాటి అభ్యర్థిత్వం ఖరారు కావడంతో ఆయన అన్నింటా ఒకడుగు ముందే ఉన్నారు. అన్ని శాసనసభ నియోజకవర్గాల్లో తెదేపా, జనసేన, భాజపా నాయకుల్ని ఒకతాటిపైకి తెచ్చి వారి అండతో ఓటర్ల మద్దతు కూడగట్టారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న కేఎస్ లక్ష్మణరావు పీడీఎఫ్ తరఫున ఐదోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఉపాధ్యాయ సంఘాలు, వామపక్షాలు, ప్రజాసంఘాలు, కార్మిక సంఘాల్లో పట్టు ఉండటం లక్ష్మణరావుకు కలిసొచ్చే అంశం. పోటీపరీక్షలకు శిక్షణ ఇచ్చిన అనుభవం ఉండటంతో పట్టభద్రులతో నేరుగా సంబంధాలు ఉన్నాయి. వామపక్ష అనుబంధసంఘాలు లక్ష్మణరావు తరపున ప్రచారం చేయడంతో ఎక్కువమందిని కలవగలిగారు. కూటమి అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తారన్న నమ్మకం. విస్తృతంగా ఓటర్ల నమోదు చేపట్టి, ఇంటింటి ప్రచారం చేయడం. ఎస్టీయూ, నోబుల్ టీచర్స్ అసోసియేషన్, టీఎన్‌యూఎస్, ఏపీటీఎఫ్, ఆవ÷-టా తదితర సంఘాల మద్దతు. మూడు దశాబ్దాలకుపైగా రాజకీయాల్లో ఉండడం, ఎమ్మెల్యే, మంత్రిగా పలువురితో పరిచయాలు కలసి వస్తున్నాయి.

# ఏపిలో శివాలయాలకు పోటెత్తిన భక్తజనం

**నదీ,సముద్ర స్నానాలతో తరించిన భక్తజనం**

**పంచారామ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు**

అమరావతి : శివరాత్రిని పురస్కరించుకుని ప్రధాన ఆలయాలకు భక్తులు పోటెత్తారు. పంచాయారమ క్షేత్రాలకు భక్తులు భారీగా తరలివచ్చారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. నదీస్నానాలు, సముద్ర స్నానాలు చేసి శైవాలయాల్లో పూజలు నిర్వహించారు. అమరావతి, ద్రాక్షారామం, పాలకొల్లు, విజయవాడ, శ్రీశైలం, మహానంది, కాళహస్తి తదితర పుణ్యక్షేత్రాలు శివనామస్మరణతో మార్మోగాయి. భక్తులు వేలాదిగా తరలివచ్చి ప్రత్యేక పూజలు, అభిషేకాల్లో పాల్గొన్నారు. శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి.విజయవాడ కృష్ణానదిలోని పున్నమిఘాట్, కృష్ణవేణి, పవిత్ర సంగమంలో భక్తులు పుణ్యస్నానాలతో మొక్కులను చెల్లించుకుంటున్నారు. విజయవాడ కనకదుర్గమ్మ ఆలయనాకి భక్తులు పోటెత్తారు. శివుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసారు. తెల్లవారుజామునుంచే శివుడికి భక్తులు శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి..స్వామివారిని దర్శించుకున్నారు. జగ్గయ్యపేట మండలం ముత్యాలకు భక్తులు పోటెత్తారు. వేకువజాము నుంచి కృష్ణానదిలో భక్తులు స్నానాలు ఆచరించి స్వామిని దర్శించుకున్నారు. తోట్లవల్లూరు మండలం ఐలూరు రామేశ్వరస్వామి ఆలయానికి భక్తులు తరలివచ్చారు. ప్రకాశం జిల్లా వ్యాప్తంగా శైవలయాల్లో భక్తుల రద్దీ అధికంగా ఉంది. త్రిపురాంతకం, భైరవకొన, జమ్ములపాలెం, సోపిరాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివరాత్రిని పుస్కరించుకుని పట్టిసీమ కేత్రానికి భక్తులు తరలివచ్చారు. అటు పాలకొల్లు క్షీరా రామలింగేశ్వరస్వామి ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. మరోవైపు పట్టిసీమ పట్టిసాచలక్షేత్రంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. గోదావరిలో పుణ్యస్నానాలు చేసి స్వామిని దర్శించుకున్నారు. వీరభద్రేశ్వర స్వామికి వంశపారంపర్య ధర్మకర్తలు తొలిపూజ నిర్వహించారు. సామర్లకోట కుమారరామ భీమేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ద్వారకాతిరుమల శేషాచల కొండపై శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. శివనామస్మరణతో శివాలయం మారుమోగుతోంది. స్వామివారికి భక్తులు అభిషేకాలు నిర్వహించారు. తిరుపతి కపిలతీర్థంలో శివరాత్రి సందర్భంగా భక్తులు పోటెత్తారు. కపిలతీర్థం జలపాతం దగ్గర భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. ఆపై మహిళలు పిండి దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. రాజమండ్రి పుష్కర ఘాట్, కోటిలింగాల ఘాట్‌లో భక్తులు పోటెత్తారు. ఏలేశ్వరంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఏలేరు నది తీరంలో భక్తుల పుణ్యస్నానాలు ఆచరించారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని పంచారామ క్షేత్రం సోమారామంకు భక్తులు పోటెత్తారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# ఉమ్మడి జిల్లాలో పోటెత్తిన భక్తులు

**వేయిస్తంభాల గుడిలో ప్రత్యేక పూజలు**

వరంగల్ : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లాలోని ఆలయాలకు శివరాత్రి శోభ సంతరించుకుంది. శైవక్షేత్రాల్లో భక్తుల రద్దీ అధికంగా ఉంది. శివరాత్రి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేస్తున్నారు. కొన్ని ఆలయాల్లో ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రదర్శనలకు ఏర్పాట్లు చేశారు. దర్శనాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా సౌకర్యాలు చేశారు. హనుమకొండలోని వేయిస్తంభాలగుడి, కాజీపేట మడికొండలోని మెట్టుగుట్ట, వరంగల్లోని భద్రకాళి ఆలయం, కాశీబుగ్గలోని కాశీ విశ్వేశ్వరాలయం భక్తులతో రద్దీగా మారింది. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామప్పలోని రామలింగేశ్వర క్షేత్రం, మహబూబాబాద్ జిల్లా కురవి వీరభద్రుడి సన్నిధి, భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని త్రివేణి సంగమ తీరం, కాళేశ్వర ముక్తీశ్వర సన్నిధానంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శైవక్షేత్రాలు శివనామస్మరణతో మారుమోగుతున్నాయి.

# మహాశివరాత్రి రోజు విషాదం

**గోదావరిలో స్నానానికి దిగి ఐదుగురుల గల్లంతు**

కాకినాడ : మహాశివరాత్రి రోజు తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి మండలం తాడిపూడిలో విషాదం చోటుచేసుకుంది. గోదావరిలో స్నానానికి దిగి ఐదుగురు యువకులు మృతిచెందారు. మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజామున 11 మంది యువకులు గోదావరిలో స్నానం చేసేందుకు వెళ్లారు. నదిలో లోతుగా ఉన్న ప్రదేశాన్ని గుర్తించకపోవడంతో వారిలో ఐదుగురు యువకులు నీటిలో మునిగిపోయారు. ఈ క్రమంలో ఒకరినొకరు రక్షించుకునే ప్రయత్నంలో ఆ ఐదుగురూ గల్లంతై ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. మృతులు టి.పవన్ (17), పి. దుర్గాప్రసాద్ (19), పి.సాయి కృష్ణ (19), ఎ. పవన్ (19), జి.ఆకాశ్ (19)గా గుర్తించారు. వీరంతా కొవ్వూరు, తాళ్లపూడి, రాజమహేంద్రవరంలో ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు. యువకులంతా ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో విషాదఛాయలు అలముకున్నాయి. కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, డీఎస్పీ దేవకుమార్ గాలింపు చర్యలను పర్యవేక్షించారు.

# ప్రకాశంలో ఆలయాలకు పోటెత్తిన భక్తులు

ఒంగోలు : మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లాలో తెల్లవారుజాము నుండే శైవాలయాలకు భక్తుల రద్దీ అధికంగా ఉంది. శివనామస్మరణలతో ఆలయాలు మార్మోగుతున్నాయి. ఒంగోలు సంతపేట సాయిబాబా ఆలయంలో ఏర్పాటు చేసిన శివలింగాన్ని దర్శనం చేసుకునేందుకు భక్తులు బారులు తీరారు. త్రిపురాంతకం, భైరవకోన, మణికేశ్వరం, సోపిరాల, మిట్టపాలెం నారాయణస్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

# ప్రజలకు చంద్రబాబు శుభాకాంక్షలు

అమరావతి : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు. నిరాడంబరుడు, భోళాశంకరుడు, గరళకంఠుడు అని ఆ శివుడికి పేర్లు. ఇవన్నీ కూడా మన భారతీయుల గొప్ప లక్షణాలకు, ఉత్తమ సంస్కృతికి నిదర్శనాలు. భక్తిశ్రద్ధలతో శివరాత్రిని జరుపుకుంటున్న భక్తులందరికీ ఆ ఈశ్వర కటాక్షం కలగాలని కోరుకుంటున్నాను' అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

# శ్రీకాళహస్తికి పోటెత్తిన భక్త జనం

**వేకువజాము నుంచే స్వామి దర్శనం**

**వైవిధ్యమైన పూలతో మంటపాల అలంకరణ**

శ్రీకాళహస్తి : దక్షిణ కైలాసంగా.. వాయులింగ క్షేత్రంగా పూజలు అందుకుంటున్న శ్రీకాళహస్తిలోని శ్రీజ్ఞాన ప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి వేడుకలు అంగరంగ వైభంగా సాగాయి. తెల్లవారుజామున 2.30గంటల నుంచే భక్తులు కాళ హస్తీశ్వరుని దర్శనం కోసం బారులు తీరారు. మహా శివరాత్రిని పురస్కరించుకొని స్వామి వారికి ఏకాదశ అభిషేకాలు నిర్వహించారు. అభిషేక ప్రియుడైన మహా దేవుణ్ని దర్శించుకుని భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ మండపాలను వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. ఇందుకోసం ప్రత్యేకంగా పండ్లు..పూలను తీసుకొచ్చి అలంకరింపజేశారు. విద్యుద్దీప కాంతులతో ఆలయ పరిసరాలన్నీ మిరుమిట్లు గొల్పుతున్నాయి. శివరాత్రి పర్వదినాన స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు ..రథోత్సవం, కల్యాణోత్సవాల నిర్వహణకు సర్వం సిద్ధం చేశారు.

# బంగారం కోసం వృద్ధురాలు హత్య

**ఇంట్లోని బావిలోనే శవం పడవేసిన దుర్మార్గులు**

వికారాబాద్ : డబ్బు, బంగారం కోసం దుండగులు ఎంతటి దానికైనా తెగిస్తున్నారు. వృద్ధులు, పెద్దలు, చిన్న పిల్లలు అని తేడా లేకుండా చంపేస్తున్నారు. విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి అమాయకుల ప్రాణాలను బలి తీసుకుంటున్నారు. తాజాగా.. బంగారం కోసం ఓ వృద్ధురాలిని హత్య చేసిన ఘటన వికారాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. వికారాబాద్ జిల్లా కోట్పల్లి మండలం కోట్ మర్పల్లి గ్రామంలో మూడు రోజుల క్రితం ఓ వృద్ధురాలిని అదే గ్రామానికి చెందిన కొందరు దుండగులు హత మార్చారు. అర్ధరాత్రి సమయంలో వినోద అనే వృద్ధురాలిని చంపేసి.. ఆమె ఇంట్లోనే ఉన్న బావిలో పడేశారు. అదే గ్రామానికి చెందిన రాజు, నర్సింలు, షఫీయుద్దీన్ ఈ ముగ్గురు కలిసి అర్ధరాత్రి ఇంట్లో చొరబడి బీరువాలో ఉన్న బంగారం.. 21,000 నగదు ఎత్తుకెళ్లే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో వృద్ధురాలు నిద్రలో నుంచి లేచి ఆ ముగ్గురిని చూసి అరిచింది. తాము చోరీ చేసిన విషయాలు బయటకు చెప్తుందని భావించి ముగ్గురు కలిసి వృద్ధురాలిని చంపేసి ఇంట్లోనే ఉన్న బావిలో గుర్తు పట్టకుండా పడేశారు. అంతేకాకుండా.. వారి ఆనవాళ్లు తెలియకూడదని ఇంట్లో ఉన్న బీరువాను తగలబెట్టేశారు. అదే గ్రామానికి చెందిన స్థానికులు.. ఈ ముగ్గురు వినోద ఇంటి చుట్టూ అర్ధరాత్రి తిరగడం చూసి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో.. పోలీసులు చాలా చకచక్యంగా ముగ్గురును అరెస్ట్ చేసి విచారించగా వృద్ధురాలి వినోదను తామే డబ్బు, బంగారం కోసం హత్య చేసినట్టు ఒప్పుకున్నారు. మృతురాలి కుమార్తె విమలమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు ముగ్గురిపై కేసు నమోదు చేసి ఈరోజు మీడియా ముందు ప్రవేశపెట్టారు.



## ఆయన పక్కన లేకపోతే కష్టంగా ఉంది : రకుల్

అతి తక్కువ సమయంలో టాలీవుడ్ అగ్ర కథానాయికగా ఎదిగారు రకుల్ ప్రీత్ సింగ్, స్టార్ హీరోలు అందరితోనూ ఆమె యాక్ట్ చేసింది. జాకీ భగ్నానీతో పెళ్లి తర్వాత పూర్తిగా ముంబై మకాం మార్చేసింది. గతేడాది ఫిబ్రవరి 21న జాకీతో ఆమె పెళ్లి జరిగింది. ప్రేమ వివాహంతో ఒకటైన ఈ జంట ఇటీవలే తమ మొదటి వివాహ వార్షికోత్సవాన్ని పూర్తి చేసుకున్నారు. అయితే షూటింగ్ సమయంలో తన భర్తను చాలా మిస్ అవుతున్నట్లు ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పోస్ట్ చేశారు. సినిమా షూటింగ్ సమయంలో మా ఆయనను బాగా మిస్ అవుతున్నట్టు అనిపిస్తుంటుంది. అయన పక్కన లేకపోతే చాలా కష్టంగా ఉంది. ఆ సమయంలో అతనికి దూరంగా ఉన్నాను అనే ఫీల్‌ను పోగొట్టుకోవడానికి ఆయన స్వెట్ షర్ట్‌ను ధరిస్తున్నాను" అంటూ చెప్పుకొచ్చింది. ఓ సెల్ఫీ ఫొటోను పంచుకుంది రకుల్. అందులో ఆమె 'జేబీ' అనే పేరుతో భర్త పేరును సూచించే హుడి ధరించి ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది. ఇటీవల మేరే హస్బెండ్ కే బీవీ' సినిమాతో బాలీవుడ్ ప్రేక్షకుల ముందుకొచ్చింది రకుల్. తదుపరి ఆమె చేతిలో ఇండియన్ 3, దేదే ప్యార్ దే 2 చిత్రాలున్నాయి. తెలుగులో అయితే ఆమె సైన్ చేసిన సినిమా ఒకటీ లేదు.



## ప్రభాస్ ప్రశాంత్ వర్మ కాంబోలో పాన్ ఇండియా సినిమా

హనుమాన్ సినిమాతో సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు ప్రశాంత్ వర్మ ప్రస్తుతం 'జై హనుమాన్' సినిమాను తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. ఇదే కాకుండా నందమూరి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞతో ఒక సినిమా.. అలాగే ఇండియన్ ఫస్ట్ సూపర్ వుమెన్ ప్రాజెక్ట్ మహాకాళి అనే ప్రాజెక్ట్‌లను చేయబోతున్నాడు ప్రశాంత్ వర్మ. అయితే ఈ మూడు సినిమాలు కాకుండా తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి తాజాగా మరో సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా ప్రశాంత్ వర్మ ఒక సినిమా చేయబోతున్నట్లు తెలుస్తుంది. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా ఈ సినిమా రానుండగా.. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి స్క్రిప్ట్ సనులు జరుగుతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ ప్రాజెక్ట్ కోసం త్వరలోనే ప్రభాస్ లుక్ టెస్ట్‌లో పాల్గొనను న్నారని సమా చారం. ఇక ఈ సినిమాను కన్నడ టాప్ బ్యానర్ హొంబలే ఫిలిమ్స్ నిర్మించ బోతున్నట్లు టాక్. మైథలా జికల్ మూవీగా రాబో తున్న ఈ ప్రాజెక్ట్ గురించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## విడాకులపై స్పందించిన పినిశెట్టి


తమిళ నటుడు ఆది పినిశెట్టి విడాకులు తీసుకోబోతున్నట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. పెళ్ళైన మూడేండ్లకే తన భార్య నటి నిక్కీ గల్రానీతో విడిపోతున్నట్లు వార్తలు వైరల్ అయ్యాయి. తాజాగా ఈ వార్తలపై స్పందించాడు ఆది పినిశెట్టి. నటుడు ఆది పినిశెట్టి గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఒక విచిత్రం, గుండెల్లో గోదారి సినిమాతో టాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చుకున్నాడు. సరైనోడు, నిన్ను కోరి, రంగస్థలం సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యాడు. ప్రస్తుతం శబ్దం. సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. వైశాలీ సినిమా దర్శకుడు అరివళగన్ ఈ సినిమా దర్శకత్వం వహిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రం ఫిబ్రవరి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు. అయితే రీసెంట్‌గా అతడిపై విడాకుల వార్తలపై ఆది స్పందించాడు. నిక్కీ గల్రానీతో నేను విడాకులు తీసుకుంటున్నట్లు వచ్చిన వార్తలు చూసి చాలా బాధపడ్డాను. పెళ్లి కాకముందు నిక్కీ నాకు మంచి స్నేహితురాలు. నా ఫ్యామిలీతో కూడా బాగా కలిసిపోయింది. ఇంట్లో వాళ్లకి కూడా నిక్కీ బాగా నచ్చడంతో తనతో ఉంటే సంతోషంగా ఉంటాను అనిపించింది. దీంతో ఇంట్లో చెప్పి పెద్దల అంగీకారంతో మేము పెళ్లి చేసుకున్నాం. ప్రస్తుతం సంతోషంగా జీవిస్తున్నాం. అయితే మేమిద్దరం విడిపోతున్నామని పలు యూట్యూబ్ ఛానల్స్‌లో కథనాలు వచ్చాయి. అవి చూసి చాలా కోపం వచ్చింది. ఇలాంటి యూట్యూబ్ ఛానల్స్ వ్యూస్, క్లిక్స్ కోసం ఎంతకైనా తెగిస్తారని పట్టించుకోవడం మానేశాను అంటూ ఆది వెల్లడించాడు.





## ఉపాసన తల్లిదండ్రుల పెళ్లి వార్షికోత్సవంలో ఉపాసన, రామ్‌చరణ్ సందడి

టాలీవుడ్ స్టార్ నటుడు రామ్‌చరణ్ సతీమణి, మెగా కోడలు ఉపాసన గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ.. ఫ్యామిలీకి సంబంధించిన విశేషాలను ఎప్పటికప్పుడు పంచుకుంటూ ఉంటుంది. తాజాగా తన తల్లిదండ్రుల వివాహ వార్షికోత్సవ సెలబ్రేషన్స్‌కు సంబంధించిన క్యూట్ వీడియో ఇన్‌స్టా వేదికగా ఉప్సీ షేర్ చేసింది. ఉపాసన తల్లిదండ్రులు శోభన, అనిల్ కామినేని వివాహ వార్షికోత్సవ వేడుకలను కుటుంబ సభ్యులు గ్రాండ్‌గా సెలబ్రేట్ చేశారు. దుబాయ్ బీచ్‌లో కుటుంబం అంతా కలిసి సందడి చేశారు. ఈ వేడుకల్లో ఉపాసన, రామ్ చరణ్‌తోపాటు వారి ముద్దుల కుమార్తె క్లీంకార ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇందుకు సంబంధించిన క్యూట్ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఈ వీడియో చూసిన నెటిజన్లు ఉప్సీ తల్లిదండ్రులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇక క్లీంకార పుట్టి ఈ జూన్ 20వ తేదీకి రెండేళ్లు పూర్తి కానున్న విషయం తెలిసిందే.




## యాక్టింగే తన ఫస్ట్ లవ్ : సమంత

తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో స్టార్ నటి సమంత ఒకరు. అయితే, సామ్ గత కొంతకాలంగా గడ్డుపరిస్థితుల్ని ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే. నాగ చైతన్యతో విడాకుల అనంతరం కొద్దిరోజులకే మయోసైటిస్ బారిన పడింది. దాన్నుంచి కోలుకునేందుకు సినిమాలకు లాంగ్ బ్రేక్ ఇచ్చింది. ఇంతలోనే తన తండ్రి జోసెఫ్ ప్రభు హఠాత్తుగా మరణించడం.. తన మాజీ భర్త రెండో పెళ్లి చేసుకోవడం సామ్‌ను తీవ్రంగా బాధించాయి. వీటన్నింటి నుంచి తేరుకుని ఇప్పుడిప్పుడే.. మళ్లీ తిరిగి తన వర్క్‌లైఫ్‌లో బిజీగా మారింది. వరుణ్ ధావన్‌తో కలిసి 'సిటాడెల్ : హనీ బన్నీ' వెబ్‌సిరీస్‌లో మెరిసిన సమంత.. ప్రస్తుతం రాజ్ అండ్ డీకే తెరకెక్కిస్తున్న వెబ్ సిరీస్ 'రక్త్ బ్రహ్మాండ్' షూట్‌లో జాయిన్ అయింది. ఈ నేపథ్యంలో కొంతకాలం విరామం తర్వాత మళ్లీ సినిమాల్లోకి రావడం పట్ల సమంత స్పందించారు. ఇకపై విరామం తీసుకోనని ప్రకటించారు. యాక్టింగ్ తన ఫస్ట్ లవ్ అని పేర్కొన్నారు. 'సినిమాలు నా మొదటి ప్రేమ. నేను ఇకపై నటనకు విరామం తీసుకోను. ఇప్పటికే చాలా గ్యాప్ ఇచ్చాను. తిరిగి మీ సామ్ మీ ముందుకు వరుస చిత్రాలతో వస్తుంది' అని ప్రకటించింది. ప్రస్తుతం 'రక్త్ బ్రహ్మాండ్' పూర్తి చేసే పనిలో ఉన్నట్లు తెలిపింది. ఆ తర్వాత మరో చిత్రం కూడా రెండు నెలల్లో సెట్స్ మీదకు వెళుతుందని పేర్కొంది. కాగా, విజయ్ దేవరకొండతో చివరగా ఖుషి సినిమాలో నటించింది సమంత. ఈ సినిమా తర్వాత తెలుగులో మళ్లీ కొత్త ప్రాజెక్టు ప్రకటించలేదు. ప్రస్తుతం తన కొత్త వెబ్ సిరీస్ వెబ్ సిరీస్ షూట్‌లో జాయిన్ అయింది.

## త్వరలో తెలుగులో ఛావా

బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ నటించిన రీసెంట్ సూపర్ హిట్ చిత్రం ఛావా. ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించగా.. మడాక్ ఫిల్మ్స్ పతాకం పై దినేశ్ విజన్ ఈ సినిమాను నిర్మించాడు. మహారాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ పెద్ద కుమారుడు శంభాజీ మహరాజ్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా వచ్చింది. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డు కలెక్షన్లు నమోదు చేస్తుంది. ఇప్పటికే రూ.370 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రూ.400 కోట్ల మార్క్‌కి దూసుకెళుతుంది. అయితే ఈ సినిమా ఒక హిందీలోనే విడుదల కావడంతో వేరే భాషలో చూద్దామనుకున్న ప్రేక్షకులకు నిరాశ ఎదురైన విషయం తెలిసిందే. మరోవైపు ఈ సినిమాను తెలుగు వెర్షన్‌లో విడుదల చేయాలని కూడా పెద్ద ఎత్తున్న డిమాండ్ వచ్చింది. దీంతో చిత్రయూనిట్ దిగివచ్చి తెలుగులో విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ప్రముఖ టాలీవుడ్ బ్యానర్ గీతా ఆర్ట్స్ ఈ సినిమాను మార్చి 07న తెలుగులో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా తెలుగు వెర్షన్‌కి డబ్బింగ్ పనులు జరుగుతుండగా.. త్వరలోనే మూవీ నుంచి అధికారిక ప్రకటన వెల్లడించనున్నట్లు సమాచారం. ఈ సినిమాలో విక్కీ కౌశల్ పాత్రకి తెలుగు అగ్ర హీరోతో డబ్బింగ్ చెప్పిస్తున్నట్లు సమాచారం.




Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com